RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :288 శుక్రవారం, ఫిబ్రవరి 13, 2026, పేజీలు -20 వెల :5/-

## ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద కొండ ముచ్చు ఫోటో



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** సిరిసిల్ల సినారే కళా మందిరంలో మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు అధికారుల ఏర్పాట్లు. కోతుల బెడద ఎక్కువగా ఉండటంతో వాటిని భయపెట్టేందుకు కొండ ముచ్చు ఫోటో ను ఏర్పాటు చేసిన అధికారులు.

## మామునూరు ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభించండి

### తెలంగాణ ఎయిర్‌పోర్టులకు అనుమతులు ఇవ్వండి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్టు పనులు త్వరగా ప్రారంభించాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. రాష్ట్రంలో నాలుగు కొత్త ఎయిర్‌పోర్టుల అభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, సహాయం కోరారు. భేటీలో మామూనూరు , కొత్తగూడెం, అంతర్గాం, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులకు సంబంధించిన పలు అంశాలు చర్చకు వచ్చాయి. మామూనూరు విమానాశ్రయానికి భూ సేకరణ పూర్తి కావడంతో, అవసరమైన నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి వినతి చేశారు. అలాగే, కొత్తగూడెం ఎయిర్‌పోర్ట్ కోసం పాల్వంచలో స్థలం గుర్తించినందున, 2లో

## నాలుగేళ్ల మోడీ విదేశీ ఖర్చు రూ.462.58కోట్లు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** గత నాలుగేళ్లుగా అంటే 2021-2025ల మధ్య కాలంలో ప్రధాని మోడీ విదేశీ ప్రయాణాల కోసం అక్షరాలా రూ. 462.58కోట్లు ఖర్చు చేసింది. 2021-2025 మధ్య ప్రధాని మొత్తం 43 దేశాలను పలుమార్లు సందర్శించారు. వీటిలో అత్యధికంగా ఖర్చు చేసింది అమెరికా పర్యటనలకే. మొత్తం వ్యయంలో 16శాతం (74.4కోట్లు) నాలుగుసార్లు అమెరికా సందర్శనలకు ఖర్చు చేశారు. వ్యయం పరంగా జపాన్, ఫ్రాన్స్‌లు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. జపాన్, ఫ్రాన్స్‌ల కోసం మొత్తం వ్యయంలో సుమారు 9శాతం ఖర్చు చేశారు. 2025లో ఫ్రాన్స్ సందర్శన అత్యంత ఖరీదైన పర్యటనగా నిలవనుంది. ప్రధాని మోడీ ఒక్కరే వెళ్లిన ఈ పర్యటన కోసం సుమారు 25.5కోట్లు ఖర్చు చేసినట్లు సమాచారం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ సమ్మిట్‌లో పాల్గనడంతో పాటు మార్సెయిల్‌లో భారత రాయబార కార్యాలయాన్ని ప్రారంభించారు. 2023 జూన్‌లో అమెరికా - మిగతా2లో

## పంచాయితీలకు మరో రూ.387 కోట్లు విడుదల

### ఫలించిన మంత్రి సీతక్క వినతి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం కింద రూ.387 కోట్లని కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. మొదటి విడతగా ఇప్పటికే రూ. 259.36 కోట్లు విడుదలైన విషయం తెలిసిందే. తాజా విడతతో కలిపి మొత్తం నిధులు రూ. 646. 36 కోట్లు - మిగతా2లో

## పరిశ్రమలలో అగ్ని ప్రమాదాల పై అప్రమత్తం

### ముందు జాగ్రత్త చర్యల పై అధికారులతో సిఎస్ సమీక్ష



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** భారీ పరిశ్రమలలో అగ్ని ప్రమాదాల నివారణకు, కార్మికుల భద్రతకు ప్రభుత్వ యంత్రాంగం పటిష్ట చర్యలు తీసు కోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణరావు ఉన్నతాధి కారులను ఆదేశించారు. అగ్ని ప్రమాదాల నివారణ కు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలు, చర్యల పై స్పష్టమైన ఒక మాన్యువల్‌ను సిద్ధం - మిగతా2లో

## రాహుల్ గాంధీ సభ్యత్వం రద్దు చేయాలి

### లోక్‌సభలో బిజెపి ఎంపి నిషికాంత్ దూబె తీర్మానం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని బిజెపి ఎంపి నిషికాంత్ దూబె గురువారం లోక్‌సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.ఆయన వ్యాఖ్యలతో దేశాన్ని తప్పుదోవ పట్టించారని ఆరోపిస్తూ నిషికాంత్ ఈ తీర్మానాన్ని - మిగతా2లో

## ఎన్ని కార్పోరేషన్‌లు అయినా ఎగిరేది గులాబీ జెండాయే

### శేరిలింగంపల్లి నేతలతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్




**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** హైదరాబాద్ కార్పొరేషన్‌ను ఎన్ని కార్పొరేషన్లు చేసినా ఎగిరేది మాత్రం ఖచ్చితంగా గులాబీ జెండానేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన యువ నాయకుడు విజయ్ కుమార్ రెడ్డి తన అనుచరులతో కలిసి గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలోకేటీఆర్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. ఎమ్మెల్యేలు పోయినా.. పార్టీ - మిగతా2లో

## సింగరేణిలో కార్మిక సమ్మె ప్రభావం

### సమ్మెతో పూర్తిగా నిలిచిన పనులు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి** దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సింగరేణి రామగుండం ఏరియాలోనిఆర్జీ-3, అర్జీ-2 ,ఏపీఏ ప్రాంతాల్లో పర్మనెంట్, కాంట్రాక్ట్ - మిగతా2లో

## పోలీసుల పై దురుసు ప్రవర్తన

### కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి పై కేసు నమోదు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ నేత జగ్గారెడ్డిపై సంగారెడ్డి పోలీసులు కేసు నమోదు చేశారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల విధులకు ఆటంకం కలిగించారంటూ ఆయనపై కేసు నమోదు చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు - మిగతా2లో

## కార్మిక చట్టాలకు నిరసనగా బంద్

### తెలంగాణలో పలుచోట్ల ఆందోళన




**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా చేపట్టిన సమ్మె ప్రశాంతం గా కొనసాగింది. తెలంగాణ రాష్ట్రంలో సమ్మెతో ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యా సంస్థల్లో సేవలు నిలిచిపోయాయి. సార్వత్రిక సమ్మెకు - మిగతా2లో

## కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో రేవంత్ భేటీ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మూసీ పునరుద్ధరణలో భాగంగా హైదరాబాద్ లో నిర్మించబోతున్న గాంధీ సరోవర్ ప్రాజెక్ట్‌కు హాజరు కావాలని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను సిఎం రేవంత్ రెడ్డి కోరారు. అలాగే ఈ ప్రాజెక్టుకు అవసరమైన రక్షణ భూములను - మిగతా2లో

## బీఆర్ఎస్‌కు అధికారం ఇచ్చినా చేదు జ్ఞాపకాలే మిగిలాయి: కవిత



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ఉద్యమం సాగినప్పుడు ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలకు న్యాయం జరుగుతుందని భావించామని కానీ రాష్ట్రం వచ్చాక తీరని అన్యాయం జరిగిందని కేసీఆర్ కుమార్తె, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. బాగ్ లింగంపల్లిలో తెలంగాణ - మిగతా12లో

## రైతుల ప్రయోజనాల పై మోడీ అబద్దాలు

- వాణిజ్య ఒప్పందం పై పెద్ద ఎత్తున నిరసనలు
- భారతీయ కిసాన్ యూనియన్ నేత రాకేశ్ తికాయత్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి** భారత్-అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అన్ని గ్రామాలలో పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతామని భారతీయ కిసాన్ యూనియన్ బికెయు ప్రకటించింది. ప్రధాని నరేంద్ర మోడీ, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దిష్టిబొమ్మలను తగలబెడతామని తెలిపింది. బికెయు నేత రాకేశ్ తికాయత్ న్యూఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ -2లో

## మామునూరు ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభించండి

-మొదటిపేజీ తరువాయి

అలాగే, కొత్తగూడెం ఎయిర్‌పోర్ట్ కోసం పాల్వంచలో స్థలం గుర్తించినందున, ఆబ్‌స్టక్షన్ లిమిట్ సర్వే, ఫీజిబిలిటీ స్టడీలు త్వరగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అంతర్గాం ఎయిర్‌పోర్ట్ కోసం ప్రత్యామ్నాయ స్థలం గుర్తించినట్లు తెలిపిన సీఎం.. వెంటనే అనుమతులు మంజూరు చేయాలని కేంద్రమంత్రిని కోరారు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ విషయంలో అదనంగా 249.82 ఎకరాల భూమి కేంద్ర ప్రభుత్వానికి సిద్ధంగా ఉందని సీఎం తెలియజేశారు. ఈ ఎయిర్‌పోర్ట్ నిర్మాణాన్ని ఒక సంవత్సరంలో పూర్తి చేసి, ఎయిర్‌బస్ సర్వీసులు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సిఎం వెంట ఎంపిలు కడియం కావ్య, మల్లు రవి తదితరులు ఉన్నారు.

## నాలుగేళ్ల మోడీ విదేశీ ఖర్చు రూ. 462.58కోట్లు

-మొదటిపేజీ తరువాయి

2023 జూన్‌లో అమెరికా పర్యటనకు రూ.22.8కోట్లు వ్యయం కాగా, 2021 సెప్టెంబర్‌లో అమెరికా సందర్శనకు రూ.19.6 కోట్లు ఖర్చు చేశారు. ఈసందర్శనల ఉద్దేశ్యం క్వాడ్ సదస్సు, ఐక్యరాజ్యసమితిలో ప్రసంగించడం. అమెరికా, యుఎఇ, జపాన్‌లలో ఒక్కో దేశాన్ని నాలుగు సార్లు సందర్శించారు. ఫ్రాన్స్‌ను మూడు సార్లు, బ్రిటన్, రష్యా, బ్రెజిల్, దక్షిణాఫ్రికాల్లో ఒక్కోదేశాన్ని రెండు సార్లు సందర్శించారు. దౌత్య సంబంధాల బలోపేతం కోసం ఈ పర్యటనలు చేసినట్లు ప్రధాని మోడీ పేర్కొన్నప్పటికీ.. దేశంలో ఓ వైపు ఇప్పటికీ ఆహారం, వసతి కోసం ఇబ్బందిపడుతుండటం గమనార్హం. ఈ సందర్శనల కోసం వినియోగించే ప్రభుత్వ వ్యయాన్ని ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికోసం ఖర్చు చేయాలని పలువురు మేధావులు, నిపుణులు పేర్కొంటున్నారు.విదేశీ ప్రయాణాల కోసం అత్యధదిక వ్యయంపై ప్రతిపక్షాలు గతంలో ప్రశ్నలు లేవనెత్తిన సంగతి తెలిసిందే.

## పంచాయితీలకు మరో రూ.387 కోట్లు విడుదల

-మొదటిపేజీ తరువాయి

తాజా విడతతో కలిపి మొత్తం నిధులు రూ. 646.36 కోట్లు విడుదల య్యాయి. తెలంగాణకు 15వ ఆర్థిక సంఘం కింద సుమారు రూ. 3,000 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తి చేసి, కేంద్రం కోరిన సమాచారాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ సమర్పించింది. ఇందుకు అనుగుణంగా విడతలవారీగా కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఇంకా సుమారు రూ. 2,400 కోట్లు విడుదల కావాల్సి ఉంది. గ్రామాల అభివృద్ధి కోసం పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని కేంద్రానికి తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు.

## సింగరేణిలో కార్మిక సమ్మె ప్రభావం

-మొదటిపేజీ తరువాయి

కాంట్రాక్ట్ కార్మికులు స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొన్నారు. కార్మికుల ఐక్య సమ్మెతో పనులు నిలిచిపోయాయి. కేంద్ర ప్రభుత్వం 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ కార్మిక వర్గం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో బీఎంఎస్ మినహా అన్ని కార్మిక సంఘాలు పాల్గొన్నాయి. భూగర్భ, ఓపెన్ కాస్ట్ గనులలో కార్మికులు స్వచ్ఛందంగా విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు.గోదావరిఖని 2వ బొగ్గు గని ఎదుట జేఏసీ ఆధ్వర్యంలో నాయకులు నిరసన చేపట్టారు. నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కార్మికుల హక్కులను హరించి వేస్తుందని నాయకులు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని లేదంటే భవిష్యత్తులో కార్మికులకు మనుగడ ఉండదన్నారు. అలాగే గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న సింగరేణి బ్లాక్ లను సింగరేణి సంస్థకు కేటాయించాలని డిమాండ్ చేశారు.

## కార్మిక చట్టాలకునిరసనగా బంద్

-మొదటిపేజీ తరువాయి

సార్వత్రిక సమ్మెకు సహకరించాలని డ్రైవర్లు ఎక్కడికక్కడే బస్సులు, కార్లు, ఆటోలను అడ్డుకున్నారు. రోడ్డుపైనే వాహనాలను నిలువరించి ప్రయాణికుల ను దించేస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కొన్ని చోట్ల కాలి నడకనతో తమ గమ్యస్థానాలకు చేరుకున్నారు. అన్ని వర్గాల ప్రజలు తమ సమ్మెకు సహకరించాలని డ్రైవర్లు ప్రజలను వేడుకుంటున్నారు. సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులు స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొన్నారు. కార్మికుల ఐక్య చర్యతో పనులు నిలిచిపోయాయి. కాగా, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12న భారత్ బంద్‌కు కేంద్ర కార్మిక, రైతు సంఘాల ఐక్య వేదిక పిలుపునిచ్చింది. సమ్మె కారణంగా బ్యాంకింగ్, బీమా, రవాణా రంగాలకు అంతరాయం ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక, జాతి వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను ప్రతిఘటిస్తూ దేశవ్యాప్త సమ్మెను నిర్వహిస్తున్నట్లు జనవరి 9న కొన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా ప్రకటించిన విషయం తెలిసిందే.

## కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో రేవంత్ భేటీ

-మొదటిపేజీ తరువాయి

ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. గురువారం ఉదయం దేశ రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఫిబ్రవరి చివరి వారంలో నిర్వహించే గాంధీ సరోవర్ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరు కావాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. ఈసా.. మూసీ నదుల సంగమ స్థలంలో కార్యక్రమం చేపడుతున్నట్లు రక్షణ మంత్రికి సీఎం వివరించారు. 1948 ఫిబ్రవరిలో మహాత్ముని చితభస్మాన్ని ఈసా.. మూసీ సంగమ స్థలిలో నిమజ్జనం చేశారని కేంద్ర మంత్రికి తెలిపారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో భాగంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు చేపడుతున్నట్లు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు వివరించారు. బాపూఘాట్‌ను ప్రపంచ స్థాయి విద్యా, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, పర్యావరణ చిహ్నంగా నిలపనున్నట్లు కేంద్ర మంత్రికి వివరించారు.అంతకు ముందు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో భేటీ అయ్యారు. రాష్ట్ర రాజకీయాలు, పరిపాలన అంశాలపై పార్టీ పెద్దలతో చర్చించారు. దావోస్ పర్యటన, హార్వర్డ్ శిక్షణ, మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన విషయాలను వివరించారు. పార్లమెంటుకు వెళ్లి ఎంపీలను కలిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు.

# పరిశ్రమలలో అగ్ని ప్రమాదాల పై అప్రమత్తం

-మొదటిపేజీ తరువాయి

గురువారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సిగాచి ఇండస్ట్రీస్‌లో జరిగిన దుర్ఘటన పై ఇప్పటి వరకు తీసుకున్న చర్యలను సంబంధిత అధికారులతో సి.ఎస్ సమీక్షించారు. ఈ ప్రమాదంలో మరణించిన కార్మికుల, బాధిత కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లింపులు, కోర్టు కేసుల పురోగతి పై సంబంధిత విభాగాల ఉన్నతాధి కారులతో సి.ఎస్ సమీక్ష చేశారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా భారీ, మధ్యతర, చిన్నతరహా పరిశ్రమలలో రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలలో వివిధ విభాగాలు సమన్వయంతో తనిఖీలు నిర్వహించు కోవడానికి జాయింట్ ఇన్స్పెక్షన్ టీమ్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమలలో అగ్ని ప్రమాదాల నివారణకు రెగ్యులర్ మానిటరింగ్ ఉండే విధంగా అధికారులతో తనిఖీ నిర్వహించాలని అన్నారు. జిల్లా స్థాయిలో రెవెన్యూ, పోలీస్, పరిశ్రమలు, కార్మిక, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, కాలుష్య నియంత్రణ మండలి శాఖల అధికారులతో కూడిన తనిఖీ బృందాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి ఆ వివరాలను ఆన్ లైన్ లో పొందుపరిస్తే అన్ని విభాగాల అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని సి.ఎస్ అన్నారు. పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలు, భద్రతా ఆడిట్, అలాగే కార్మికుల భద్రతకు సంబంధించి శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలని సి.ఎస్ సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, సంజయ్ కుమార్, దాన కిషోర్, సర్వీస్స్ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్, సంగారెడ్డి కలెక్టర్ ప్రవీణ్య, ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఈఅఆం) కమిషనర్ శశాంక, కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ రవి, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ సభ్యత్వం రద్దు చేయాలి

-మొదటిపేజీ తరువాయి

రాహుల్ పార్లమెంటరీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, భవిష్యత్తులో ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాలం నిషేధం విధించాలని దూబే కోరారు. ఈ సందర్భంగా ఆయన పార్లమెంటు వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. 'నేను రాహుల్ సోరస్ సంస్థతో చేతులు కలిపి దేశాన్ని ఎలా తప్పుదారి పట్టిస్తున్నారో వివరిస్తూ ఈరోజు లోక్‌సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టాను. నేను ప్రతిపాదించిన తీర్మానంలో రాహుల్ గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఆయనను జీవితకాలం ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించాలని అభ్యర్థించాను' అని అన్నారు. కాగా, నిన్న రాహుల్ గాంధీ లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మోడీ ప్రభుత్వం అమెరికాకు లొంగిపోయిందని, భరతమాతను అమ్మేశారని వ్యాఖ్యానించారు. మరుసటి రోజే ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయాలని బిజెపి ఎంపి తీర్మానం ప్రవేశపెట్టారు. అయితే ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై సభా హక్కుల తీర్మానానికి కేంద్రం విముఖత వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ బీజేపీ ఏంపీ నిషికాంత్ దూబే గురువారం లోక్‌సభలో 'సబ్‌స్టాంటివ్ మోషన్' దాఖలు చేశారు. రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడమే కాకుండా, జీవితాంతం ఆయన ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధించాలని ఆయన డిమాండ్ చేశారు. బీజేపీ ఎంపీ ప్రవేశపెట్టిన ఆ తీర్మానంపై కేంద్రం విముఖంగా ఉన్నట్టు సమాచారం. అయితే రాహుల్‌గాంధీ బుధవారం చేసిన ప్రసంగం నుంచి కొన్ని వ్యాఖ్యలు తొలగించాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. 'జార్జ్ సోరోస్ వంటి శక్తుల సహాయంతో రాహుల్ గాంధీ దేశాన్ని ఎలా తప్పుదారి పట్టిస్తున్నారో వివరిస్తూ నేను ఈరోజు లోక్‌సభలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టాను. ఈ విషయాన్ని చర్చించాలని, ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఆయన జీవితాంతం ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించాలని డిమాండ్ చేస్తున్నా' అంటూ దూబే అన్నారు. అమెరికా–భారత్ ట్రేడ్ డీల్ గురించి రాహుల్ గాంధీ బుధవారం లోక్‌సభలో తీవ్ర ఆరోపణలు చేశార. ఈ ఒప్పందం ద్వారా భారత ప్రయోజనాలను పూర్తిగా అమెరికాకు తాకట్టు పెట్టారని ఆయన ఆరోపించారు. ఈ ట్రేడ్ డీల్‌ను రాహుల్ గాంధీ 'పూర్తి లొంగుబాటు'గా అభివర్ణించారు. భారతదేశ ఇంధన భద్రతను అమెరికాకు అప్పగించారని, రైతుల ప్రయోజనాల విషయంలో రాజీ పడ్డారని ఆరోపించారు.

# ఎన్ని కార్పోరేషన్‌లు అయినా ఎగిరేది గులాబీ జెండాయే

-మొదటిపేజీ తరువాయి

ఎమ్మెల్యేలు పోయినా పార్టీ వెన్నెముక కార్యకర్తలేనన్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పార్టీని వీడినా, కార్యకర్తలు మాత్రం చెక్కుచెదరకుండా కేసీఆర్ నాయకత్వంలోనే ఉన్నారని ప్రశంసించారు. మొత్తం హైదరాబాద్‌లోనే శేరిలింగంపల్లి నియోజక వర్గం పార్టీకి నంబర్ వన్ కోటగా నిలిచింది. స్వార్థ ప్రయోజనాల కోసం కొందరు వెళ్లినా, బంగారం వంటి కొత్త నాయకులు వందల సంఖ్యలో పార్టీలో చేరుతున్నారు. శేరిలింగంపల్లిలోని 24 డివిజన్లలో క్లీన్ స్వీప్ చేసే సత్తా మనకుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో అరిచేతుల వైకుంఠం చూపి అధికారం దక్కించుకుందని కేటీఆర్ విమర్శించారు. మరోవైపు బీజేపీ 12 ఏళ్లుగా తెలంగాణకు 12 పైసల పని కూడా చేయలేదని, అది 'పూజకు పనికిరాని పువ్వు' అని ఎద్దేవా చేశారు. 'వెట్టి పనికైనా, మట్టి పనికైనా మనోడే ఉండాలి' అన్న నానుడిని గుర్తు చేస్తూ, తెలంగాణకు కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని కేటీఆర్ పేర్కొన్నారు. నగరంలో శాంతిభద్రతలు అదుపు తప్పాయని కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్ ప్రతిష్ట దెబ్బతింటోందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పట్టపగలే సుల్తాన్ బజార్ ఎస్‌బీఐ బ్రాంచ్‌లో దోపిడీలు, చందానగర్‌లో జ్యువెలరీ షాపులపై దాడులు, హత్యలు జరుగుతున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో వ్యాపారాలు, వాణిజ్య సంస్థలు కుదేలయ్యాయని, కొత్త కొలువులు రాకపోగా ఉన్నవి పోయే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. త్వరలో రాబోయే కార్పొరేషన్ ఎన్నికల కోసం డివిజన్ల వారీగా సమావేశాలు నిర్వహించి పార్టీని మరింత పటిష్టం చేస్తామన్నారు కేటీఆర్. ఎమ్మెల్యే లేదని భయపడకండి, మీకు అండగా నేను, తలసాని శ్రీనివాస్ యాదవ్, అరికెపూడి, కృష్ణారావు ఉంటాం. ఏ అవసరమొచ్చినా మేము అందుబాటులో ఉంటామని కేటీఆర్ హామీ ఇచ్చారు. తప్పుడు ఓటు వేస్తే ఐదేళ్ల పాటు శిక్ష అనుభవించాల్సి వస్తుందని, ఓటు వేసే ముందు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని.. ముఖ్యంగా మహిళా లోకానికి కేటీఆర్ విన్నవించారు. చదువుకున్న యువత రాజకీయాల్లోకి రావడం శుభపరిణామమని, విజయ్ కుమార్ రెడ్డి వంటి యువకులు పార్టీకి ఆస్తి అని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీష్ రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు , నేతలు పాల్గొన్నారు.

# పోలీసుల పై దురుసు ప్రవర్తన

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ చర్య తీసుకున్నారు. జగ్గారెడ్డిపై సంగారెడ్డి పోలీస్‌స్టేషన్‌లో బీఎన్ఎస్ 223, 351, 352, 132, 329 సెక్షన్ల కింద కేసు నమోదు అయ్యింది. బుధవారం సంగారెడ్డి పోలింగ్ బూత్ వద్ద జరిగిన సంఘటనపై ప్రెస్‌నోట్‌లో వివరణ ఇచ్చారు జగ్గారెడ్డి. నిన్న సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో పోలింగ్ బూత్ వద్ద కాంగ్రెస్ నాయకుడిని సీఐ గల్లా పట్టుకొని ఈడ్చుకొచ్చి కొట్టారని తెలిపారు. తన పార్టీ నాయకుడిని రక్షించుకోవడానికి బూత్‌కు వెళ్లి సీఐని తిట్టాల్సి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ప్రత్యర్థి పార్టీ అభ్యర్థికి మద్దతుగా సీఐ... తమ పార్టీ నాయకుడిని అవమానించారని తెలిపారు. కావాలని లా అండ్ ఆర్డర్ దెబ్బతినేట్లు చేసిన సీఐని తిట్టడం జరిగిందని జగ్గారెడ్డి వివరించారు. ఈ విషయంపై పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయవచ్చని.. కానీ పది మంది మధ్యలో తమ పార్టీ నాయకుడికి సీఐ చేసిన అవమానం పోగొట్టడానికి బూత్ దగ్గరకు వెళ్లాల్సి వచ్చిందని జగ్గారెడ్డి తెలిపారు. ఎన్నికల నిబంధనలను సీఐ లేదా తాను ఉల్లంఘించినా.. అధికారులు తగిన చర్యలు తీసుకుంటారని చెప్పారు. అందరూ దానిని స్వాగతించాలని అన్నారు. న్యాయస్థానంలో ఎవరి తప్పు, ఎవరి ఒప్పు తేలుతుందని పేర్కొన్నారు. ఈ సంఘటనను నిన్న సాయంత్రం 5 గంటలకే వదిలేశానని చెప్పారు. సంగారెడ్డిలో జరిగిన సంఘటనను కేటీఆర్, హరీశ్ రావు, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో తిప్పారని మండిపడ్డారు. అధికారులపై జగ్గారెడ్డి దాడి చేస్తున్నారంటూ పదేపదే ప్రచారం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ఆరోపించారు. 'గతంలో కేటీఆర్ ఒక పోలీసు అధికారిని బూతు పదజాలంతో తిట్టారు. తెలంగాణ పోలీసులను తన్ని, తిట్టి, 'ఆంధ్రోళ్లకు పుట్టారా' అంటూ హరీశ్ రావు నీచంగా మాట్లాడారు' అని గుర్తు చేశారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ముందుగా కేటీఆర్, హరీశ్ రావు తిట్టిన విషయాలకు సమాధానం చెప్పి, ఆ తర్వాత తన గురించి మాట్లాడితే బాగుంటుందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హితవుపలికారు

# రైతుల ప్రయోజనాల పై మోడీ అబద్దాలు

-మొదటిపేజీ తరువాయి

1992లో భారత్ తన ఆర్థిక వ్యవస్థ తలుపులు తెరిచి విదేశాలను అనుమతించిందని, ప్రస్తుత పరిస్థితి కూడా అలాగే ఉన్నదని ఆయన చెప్పారు. 'భారత్–అమెరికా ఒప్పందం జరిగిన తీరు చూస్తుంటే అది మన దేశానికి ప్రమాదకారిగా కన్పిస్తోంది. కాబట్టి దానిపై మనం గళం విప్పాల్సిందే' అని అన్నారు. ఇది ఏకపక్ష ఒప్పందమని, ఒత్తిడితో కుదుర్చుకున్నదని తికాయత్ చెప్పారు. ఈ ఒప్పందం భారత రైతులకు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు. అమెరికా మన దేశంలోకి సబ్సిడీతో కూడిన వస్తువులను కుమ్మరిస్తుందని, ఫలితంగా మన రైతులు తమ ఉత్పత్తులను విక్రయించలేరని తెలిపారు. రైతుల ప్రయోజనాలను కాపాడతామంటూ ప్రభుత్వం ఇచ్చిన హామీని విలేకరులు ప్రస్తావించగా 'అది అబద్ధం చెబుతోంది. వారు ఏమైనా చెప్పు కోనివ్వండి. నిరసనలు తప్పవు' అని స్పష్టం చేశారు. ప్రధాని మోడీ, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దిష్టిబొమ్మలను గ్రామాలలో రైతులు దగ్ధం చేస్తారని, ఈ నెల 12న జరిగే సార్వత్రిక సమ్మెకు మద్దతు తెలుపుతారని అన్నారు. 'మా ట్రాక్టర్లకు ఢిల్లీ ఎంతో దూరంలో లేదు. అవి సిద్ధంగానే ఉన్నాయి' అని వ్యాఖ్యానించారు. వాణిజ్య ఒప్పందం భారత్‌కు న్యాయసమ్మతం కాదని ఆర్జేడీ ఎంపి సుధాకర్ సింగ్ చెప్పారు. ఇది ఉభయులకూ ప్రయోజనకరమైన ఒప్పందం కాదని, భారత్ 18 శాతం సుంకం కడుతుంటే అమెరికా మాత్రం సున్నా టారిఫ్‌కే పరిమితమవుతోందన్నారు. ప్రతిపాదిత విత్తన బిల్లును కూడా ఆయన వ్యతిరేకించారు. రైతులు అధిక ధరకు విత్తనాలు కొనుగోలు చేయాల్సి వస్తుందని తెలిపారు. అమ్ఆద్మీ పార్టీ ఎంపి సంజరు సింగ్, ఆల్ ఇండియా కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్ కూడా విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

# ఓట్ల లెక్కింపు, స్ట్రాంగ్ రూమ్ వద్ద మూడు అంచల భద్రత

- వేస్లీ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్ పరిశీలన
- అదనపు ఎస్పీ శ్రీ ఎస్. మహేందర్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 12 ఫిబ్రవరి



మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని వేస్లీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ మరియు కౌంటింగ్ సెంటర్‌ను మెదక్ జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ఎస్. మహేందర్ గారు పరిశీలించారు.శుక్రవారం నిర్వహించనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని చేపట్టిన భద్రతా ఏర్పాట్లను ఆయన ప్రత్యక్షంగా సమీక్షించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద ఏర్పాటు చేసిన మూడు స్థాయిల భద్రత, సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ, ప్రవేశనిష్క్రమణ ద్వారాల వద్ద కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు తదితర అంశాలను పరిశీలించారు. అనుమతి లేని వ్యక్తులు స్ట్రాంగ్ రూమ్ వద్దకు చేరకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.అభ్యర్థులు, వారి ఏజెంట్లు మరియు ఇతరులు పోలీసులు సూచించిన ప్రదేశాల్లోనే వాహనాలను పార్కింగ్ చేయాలని సూచించారు. కౌంటింగ్ సెంటర్‌లోకి మొబైల్ ఫోన్లు తీసుకువెళ్లడం పూర్తిగా నిషేధమని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. మెదక్ జిల్లాలో పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 అమల్లో ఉన్నందున అనుమతి లేకుండా సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని తెలిపారు.కౌంటింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ టేబుళ్లు, అభ్యర్థుల ఏజెంట్లకు కేటాయించిన స్థానాలు, మౌలిక సదుపాయాల పై అధికారులతో చర్చించారు. లెక్కింపు ప్రక్రియ పారదర్శకంగా, ఎన్నికల నియమావళి ప్రకారం సజావుగా సాగేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట భద్రత కొనసాగుతుందని, ప్రజలు మరియు అభ్యర్థులు పోలీసులకు సహకరించాలని అదనపు ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ గారి వెంట మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, మెదక్ టౌన్ సీఐ మహేష్, ఆర్ఎస్ఐ మహిపాల్, ఎస్ఐ శిరీష తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహప్రవేశాలు

భిక్కనూరు ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



భిక్కనూరు మండలంలో ఇస్సన్నపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం అత్యంత వైభవంగా లబ్ధిదారులు సామూహిక గృహప్రవేశం చేశారు, ఈ క్రమంలో లబ్ధిదారులు మాట్లాడుతూ మా పేదెంటి మధ్యతరగతి కుటుంబాలకు శిరకాల స్వప్నం గృహనివాసం కోసం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని తీసుకొచ్చి మా సొంత ఖాళీ స్థలంలో గృహ నిర్మాణం చేసుకోవడం చాలా ఆనందంగా ఉంది అని తెలిపారు,ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి హాజరై లబ్ధిదారులకు నూతన వస్త్రాలు సమర్పించారు,చైర్మన్ మాట్లాడుతూ పేదల సంక్షేమ కోసం ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణం అర్హులైన ప్రతి ఒక్కరికి సొంతింటి కల నెరవేరుస్తామని పేర్కొన్నారు,అదేవిధంగా ప్రతి గృహానికి 200 యూనిట్లతో ఉచిత కరెంటు ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుపరి భీమ్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్ ,మాజీ ఎంపీపీ గాల్ రెడ్డి ,గ్రామ సర్పంచ్ మేకల రాములు, ఉపసర్పంచ్ రాజమణి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాదగౌడ్, నాయకులు గుడిసె నారాయణ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి

- కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె
- పట్టణంలో కార్మిక వర్గం భారీ ప్రదర్శన

నర్సంపేట ఫిబ్రవరి 12 తెలంగాణ పత్రిక




కార్మిక సంఘాలు దేశవ్యాప్త సమ్మె చేయాలని ఇచ్చిన పిలుపులో భాగంగా నర్సంపేట పట్టణంలో బి ఆర్ టి యు, ఏఐఎఫ్ టియు (న్యూ), ఏఐటీయూసీ, ఐఫ్ టియు, సిఐటియు, టియుసి సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ రోడ్డు కూడలి నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించి అనంతరం యాకూబ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఐ ఎఫ్ టి యు న్యూ రాష్ట్ర అధ్యక్షుడు మోడెం మల్లేష్, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి గుంపెల్లి మునీశ్వరు, హమాలీ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మి నారాయణ లు మాట్లాడుతూ ఎన్నో పోరాటాల త్యాగాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాల సవరణ పేరుతో కార్పొరేటు బహుళ జాతి యాజమాన్యాలకు ఉపయోగపడే విధంగా 4లేబర్ కోడులను తీసుకువచ్చారని కనీస వేతనం అమలు చేయాలని, కార్మికుల హక్కుల రక్షణ కోసం ఉన్న చట్టాలను సవరణలు చేయడం సరికాదని రైతాంగం హక్కులకు భంగం కలిగించే విధంగా ఉన్న నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాడి సాధించుకున్న విధంగా కార్మికుల కూడా ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్ ఆశాల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కలువల లలిత కార్యదర్శి సంధ్య సిఐటియు పట్టణ కార్యదర్శి కందికొండ రాజు టి యు సి నాయకులు రాజు ఏ ఐ టి యు సి నాయకులు నాగులు ఏ ఐ ఎఫ్ టి యు నాయకులు మంద మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్లు రద్దయ్యే వరకు కార్మికుల పోరాటం ఆగదు

- ఓరుగంటి యాదయ్య.

రాజేంద్రనగర్ ప్రతినిధి ఫిబ్రవరి 12 తెలంగాణ పత్రిక.




మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లు కార్మికుల శ్రమ దోపిడీ సాధనాలేనని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి యాదయ్య తీవ్రంగా విమర్శించారు. శంషాబాద్ మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, జిల్లా అధ్యక్షులు అన్నెపు ప్రభు ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి ఓరుగంటి యాదయ్య హాజరయ్యారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో అమల్లో ఉన్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చడం కార్మిక ద్రోహ చర్య అని అన్నారు. కార్మికుల శ్రమశక్తిని యజమానులు ఇష్టానుసారంగా దోపిడీ చేయడానికి బీజేపీ ప్రభుత్వం ఈ లేబర్ కోడ్లను తీసుకొచ్చిందని విమర్శించారు. పని గంటలను రోజుకు 8 గంటల నుండి 12 గంటలకు పెంచడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. ఉద్యోగ భద్రత లేకుండా రూపొందించిన లేబర్ కోడ్లు కార్మికుల జీవన భద్రతను దెబ్బతీసే విధంగా ఉన్నాయని అన్నారు.కాబట్టి వెంటనే లేబర్ కోడ్లను రద్దు చేసి పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్లు రద్దయ్యే వరకు కార్మికుల పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి, భవన నిర్మాణ కార్మికసంగం రాష్ట్ర నాయకులు శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి, సిపిఎం మండల కార్యదర్శి మల్లేష్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి గిరక రాజు, సీఐటీయూ మండల కార్యదర్శి కొత్తపల్లి మల్లేష్ దర్శన్ భవన నిర్మాణం కార్మిక సంగం మండల కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయం ముందు సిఐటియు కార్మికుల నిరసన

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 12



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ఎంపీడీవో కార్యాలయం ముందు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సిఐటియు కార్మికుల ఆధ్వర్యంలో గురువారం రోజున నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 8 గంటల పని విధానాన్ని తొలగించి 10 గంటలు 12 గంటలు చేయాలని చెప్తున్నారు దీన్ని వెంటనే రద్దు చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని ప్రభుత్వమే నేరుగా 26వేల రూపాయలు అకౌంట్ లో ఇవ్వాలని మరణిస్తే కార్మికుడికి దాన సంస్కార్ల కోసం 20000 ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం ఐదు లక్షలు చెల్లించాలని నాలుగు కోడ్ లను రద్దు చేయాలని ప్రధాన డిమాండ్లపై ఈరోజు నిరసన చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కోశాధికారి బరిగల బిక్షపతి టేకుమల్ల రవి ఎల్లవ్వ లక్ష్మి రాజవ్వ జహంగీర్ నరసింహులు ఎల్లయ్య బిక్షపతి తోపాటు ఇతరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన యువకులు



నిర్మల్ జిల్లా మామడ ఫిబ్రవరి 12(తెలంగాణ పత్రిక):

కుటుంబ యజమానిని కోల్పోయిన బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేసి తమ ఉదారత చాటుకున్నారు ఆ గ్రామ యువకులు. వివరాల్లోకి వెళితే... మామడ మండలంలోని తాంద్ర గ్రామంలో ఇటీవల ముచ్చిండ్ల భీమన్న(35) అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. మృతునికి భార్యగంగా మణి, ఒక కుమార్తె శృతిక కలరు. ఆ కుటుంబ బీద పరిస్థితి దృష్ట్యా గ్రామ యువ నాయకుడు చేపూరి అజయ్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం గ్రామ యువకుల నుంచి తలా కొంత డబ్బులను చెందా రూపకంగా సేకరించి మొత్తం రూ.17000 నగదును మృతుని కుమార్తెకు అందజేయటం జరిగింది. కష్టకాలంలో తమ కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకువచ్చి ఆర్థిక సహాయం చేసిన గ్రామ యువకులకు బాదిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అంజన్న క్షేత్రానికి బయలుదేరిన హనుమాన్ స్వాములు



భిక్కనూరు ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు పట్టణ కేంద్రానికి చెందిన పలువురు హనుమాన్ దీక్ష స్వీకరించిన స్వాములు దీక్ష విరమణ కోసం గురువారం శ్రీసిద్ధరామేశ్వర దేవాలయం నుండి కొండగట్టు అంజన్న క్షేత్రానికి ప్రత్యేక వాహనంలో తరలి వెళ్లారు,ఈ క్రమంలో గురుస్వామి బోయిని నాగభూషణం మాట్లాడుతూ ప్రతి ఏటా హనుమాన్ మాల వేయడంతో మానసిక ప్రశాంతత ఆరోగ్యంతో కూడిన వాతావరణం 41 రోజులపాటు కటోరమైన కఠిన దీక్షతో చేపట్టిన స్వాములు దీక్షకాలం పూర్తి కావడంతో మాల విరమణ కోసం కొండగట్టులో వెలసిన ఆంజనేయస్వామి క్షేత్రానికి ఈసంవత్సరం 12 మంది స్వాములతో బయలు దేరడం జరిగిందని తెలిపారు,ఈ క్రమంలో హనుమాన్ స్వాములు బత్తుల గంగారం,గజ్జె వేణు, గంగల శంకర్,బండి సతీష్, గడ్డమిడి భాను, బోయిని హర్షవర్ధన్,బోయిని కౌశిక్, గడ్డమిది నవీన్,బోయిని నాగరాజు,గుడ్ల నరేష్ తోకలిసి వెళ్లారు.

## కాంప్లెక్స్ స్థాయి తెలుగు టాలెంట్ టెస్ట్ నిర్వహణ.

- పోటీ పరీక్షల ద్వారా ప్రతిభా సామర్థ్యాలు మెరుగుదల
- ఎండి .సలీం షరీఫ్ మండల విద్యాధికారి కోదాడ



కోదాడ : ఫిబ్రవరి 12(తెలంగాణ పత్రిక)

పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోదాడ గురువారం కాంప్లెక్స్ స్థాయి తెలుగు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. కోదాడ మండల విద్యాధికారి ఎండి.సలీం షరీఫ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడు తూ. పోటీ పరీక్షల ద్వారా విద్యార్థులలో భాషాపరమైన, విషయ సంబంధ మైన ప్రతిభా సామర్థ్యాలు మెరుగుపడతాయని తెలిపారు. తెలుగు టాలెంట్ టెస్టులో విజేత లైన విద్యార్థులకు మెమొంటోలు అందజేసి, నిర్వాహకులను అభినందించినారు. ప్రధమ స్థానం బి.హరి జడ్పిహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల కోదాడ, ద్వితీయ స్థానంలో ఎం.సర్వజ్ఞ, కె.ఉష జడ్పిహెచ్ఎస్ నల్ల బండ గూడెం, తృతీయ స్థానంలో కె.పూజ శ్రీ జడ్పిహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాల కోదాడ విద్యార్థులు విజేతలగా నిలిచినారు.ఈ కార్యక్రమంలో తెలుగు టాలెంట్ టెస్ట్ నిర్వహణ కన్వీనర్ కాంపాటి ఉపేందర్, కాంప్లెక్స్ స్థాయి తెలుగు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుల దాడిలో గాయపడిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త

**– పరామర్శించిన బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు**



మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 12,(తెలంగాణ పత్రిక)

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోన ప్రసాద్ పై పోలింగ్ రోజు 36 వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ అగల్ ద్యూటీ రాజు, అతని అనుచరులు దాడి చేయడం ను బిఆర్ఎస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. దాడిలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న కోన ప్రసాద్ ని గురువారం బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, రాష్ట్ర నాయకులు విజిత్ కుమార్ మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులపై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అధికార బలంతో ప్రతిపక్ష నాయకుల పై దాడులు చేసి బెదిరింపులు గురి చేస్తే భవిష్యత్తులో చట్టరీత్యా చర్యలు తప్పవని సూచించరు. దాడి విషయమై ఉన్నతాధికారులను కలిసి దాడి చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకునే వరకు పోరాడుతామన్నారు.కాగా దాడిలో గాయపడిన బిఆర్ఎస్ నాయకులు కోన ప్రసాద్ కుటుంబానికి ధైర్యం చెప్పారు.

## ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

**– ప్రారంభించిన సర్పంచ్ జంగిలి రాజు**

నర్సంపేట/దుగ్గొండి/ ఫిబ్రవరి 12 తెలంగాణ పత్రిక



దుగ్గొండి మండలం లోని గుడెలుగులపల్లి గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం, నిర్వహించడం జరిగింది ఈ శిబిరంనకు ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ జంగిలి రాజు ప్రారంబించారు ఈ శిబిరానికి స్థానిక పశువైద్యాధికారి డాక్టర్.వి.సోమశేఖర్ పీవీసి దుగ్గొండి హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పుట్టిన ప్రతి దూడకు గంటలోపు జున్ను పాలు తాగించవలెను దానివలన రోగ నిరోధక శక్తి పెరుగు తుందన్నారు. అనంతరం డాక్టర్ బి.బాలాజీ పీ వీ సి తిమ్మంపేట, దూడ పుట్టిన 24 గంటల లోపల టీటీ ఇంజక్షన్ వేయించుకోవడం వలన ధనుర్వాతం రాకుండా నివారించవచ్చు, ప్రతి రైతు కనీసం 10 గుంటల భూమిలో పచ్చగడ్డి వేసుకోవాలని సూచించారు. ఎన్ ఆర్ ఈజీఎస్ పథకం లో రైతులు పశువుల పాకలు నిర్మాణం చేసువాలని సూచించారు. ఈ శిబిరంనకు ఉపసర్పంచ్ తొర్రూరు కరుణాకర్ ,వివె కవిత,గోపాలమిత్ర సూపర్వైజర్ . యం డి జహంగీర్ గోపాలమిత్రులు. ఇజ్జగిరి కుమారస్వామి, రాజ్ కుమార్,సిహెచ్. ప్రసాద్ వాం శివ, టి.బిక్షపతి సుధాకర్ రెడ్డి గ్రామ రైతు సోదరులు హాజరైనారు ఈ శిబిరంలో 68పశువులు రాగా 29ఎదకు రాని 27దూడలకు నట్టల నివారణ మందులు 5 గర్భకోశ వ్యాధులు 11 చూడి నిర్ధారణ మరియు 3 కృత్రిమ గర్భధారణ 9పశువులకు సాధారణ చికిత్సలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది.

## అన్నపురెడ్డిపల్లి జాతర మహోత్సవానికి ఎస్పీ రోహిత్ రాజుకు ఆహ్వానం

అశ్వరావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 12, తెలంగాణ పత్రిక.



అన్నపురెడ్డిపల్లి శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో ఈనెల 14 నుంచి 16 వరకు నిర్వహించనున్న జాతర మహోత్సవాలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు అధికారి ఎస్పీ రోహిత్ రాజు ని ఆలయ ప్రతినిధులు మర్యాద పూర్వకంగా ఆహ్వానించారు. ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు, పాలకమండలి సభ్యులు, ఆలయ కార్యనిర్వాహక అధికారి రమణ కలిసి ఎస్పీ కార్యాలయంలో భేటీ అయ్యి జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు. జాతర మహోత్సవాల విశేషాలను వివరించి, కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా గుజ్జ పూర్ణచంద్రరావు, బోయినపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. జాతర సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉండనున్నందున తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆలయ ప్రతినిధులు విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. జాతర మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయని ఆలయ వర్గాలు తెలిపాయి.

# కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

**– తుర్కయంజాల్ చౌరస్తాలో మోగించిన సమ్మె సైరన్**

ఆదిభట్ల సర్కిల్ ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక ):




కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త 4 లేబర్ కోడ్‌లు కార్మికుల శ్రమశక్తిని నిలువునా దోపిడీ చేసే సాధనాలుగా మారాయని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య,ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి యాదయ్య ధ్వజమెత్తారు.దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం తుర్కయంజాల్ చౌరస్తాలో ఏఐటీయూసీ,సీఐటీయూ,ఐఎఫ్టీయూ సంయుక్త ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ,రోడ్ షో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏఐటియుసి,సిఐటియు నాయకులు పి శివ కుమార్,సత్యనారాయణ లు అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథులుగా హాజరైన నాయకులు కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై నిప్పులు చెరిగారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ,సిఐటియు రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 4 లేబర్ కోడ్‌లు కార్మికులకు రాజ్యాంగబద్ధంగా సంక్రమించిన ఉద్యోగ భద్రతను,సంఘం పెట్టుకునే హక్కును పూర్తిగా కాలరాస్తున్నాయని విమర్శించారు.పని గంటల పెంపు దశాబ్దాల పోరాట ఫలితంగా వచ్చిన 8 గంటల పని విధానానికి స్వస్తి పలికి,యజమానుల లాభాల కోసం పని భారాన్ని విపరీతంగా పెంచేలా ఈ చట్టాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కార్పొరేట్ల సంక్షేమమే లక్ష్యం,కేంద్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని గాలికొదిలేసి,కేవలం పారిశ్రామికవేత్తలు,యజమానుల ప్రయోజనాలకే పెద్దపీట వేస్తోందని దుయ్యబట్టారు.ఆర్థిక వ్యవస్థపై దెబ్బ,కార్మికుల కొనుగోలు శక్తిని తగ్గించడం వల్ల దేశాభివృద్ధి కుంటుపడుతుందని,ఇది సామాన్యుల జీవితాలను మరింత దుర్భరం చేస్తుందని హెచ్చరించారు.తక్షణమే ఈ లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని,లేనిపక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.కిషన్,ఎఐటియుసి,సీఐటీయూ నాయకులు శివ ప్రసాద్,మాల్యాద్రి,శంకరయ్య,రోజా,భాస్కర్ సైదమ్మ నాగేశ్వర్, సుందరమ్మ,పిల్లి కృష్ణ,రాఘవేందర్,శివ,పగిల్ల మధు,ఐతరాజ్ కృష్ణ,సత్యం నరసింహ,మధ్యల యాదయ్య,వెంకటకృష్ణ,రైతు సంఘం నాయకులు భాస్కర్ రెడ్డి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మేతరి దాసు,అండాలు,రవి,మహేష్ ఆటో యూనియన్ నాయకులు వెంకటయ్య,సతీష్,శేఖర్ గౌడ్,ఇతర కార్మిక సంఘాల ప్రతినిధులు, మున్సిపాలిటీ కార్మికులు,ఆటో డ్రైవర్లు,వివిధ కంపెనీల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా పటిష్ట బందోబస్తు

**– జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 12



మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా 450 మంది పోలీస్ లతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని జిల్లా ఎస్పీ అన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రం అయిన ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ కాలేజీ వద్ద ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఐఏఎస్ గారితో కలిసి పరిశీలించారు.ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మూడంచెల భద్రత నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 163 బిఎన్ఎస్ (144 సెక్షన్ అమలు) అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ యొక్క 163 బిఎన్ఎస్ సెక్షన్ రేపు ఉదయం 6గంటల నుండి శనివారం ఉదయం 6గంటల వరకు అమలులో ఉంటుందని తెలిపారు. ఈ సెక్షన్ అమలులో ఉన్నప్పుడు ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం, సభలు, సమావేశాలు,విజయోత్సవ ర్యాలీలు పూర్తిగా నిషేధమని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఓట్ల లెక్కింపు కేంద్రమైన ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ కాలేజీ పరిసర ప్రాంతాలను డాగ్స్ స్క్వాడ్, బాంబు డిస్పోజల్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపునకు హాజరు అయే అభ్యర్థులు, ఏజెంట్లు, నిషేధిత వస్తువులైనా అగ్గిపెట్టెలు, లైటర్,ఇంక్ బాటిల్స్, పేలుడు కారణం అగు ఎలాంటి వస్తువులను లెక్కింపు కేంద్రాల్లోకి తీసుకురాకూడదని తెలిపారు. తనిఖీలు చేసే సిబ్బందికి సహకరించాలని కోరారు.ఎలక్షన్ కమిషన్ ద్వారా జారీ చేయబడిన గుర్తింపు కార్డులు ఉన్న వారిని మాత్రమే లెక్కింపు కేంద్రంలోకి అనుమతి ఉంటుంది అన్నారు.

## జిల్లాలోని మూడు మున్సిపాలిటీల పరిధిలో పకడ్బందీగా 163 బిఎన్ఎస్ఎస్ అమలు

**– ఎలాంటి సభలు,సమావేశాలు,విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు**

**– ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు**

**– ఎస్పీ రోహిత్ రాజు**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 12




శుక్రవారం నాడు మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా లెక్కింపు కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఎన్నికల నియమావళి ప్రకారం సభలు,సమావేశాలు, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని తెలిపారు. డీజేల వినియోగం, బాణాసంచా కాల్చడం వంటివి కూడా నిషేధమని తెలియజేశారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట భద్రత ఉంటుందని అన్నారు.ఓట్ల లెక్కింపు కేంద్రాల పరిసర ప్రాంతాలను డాగ్ స్క్వాడ్,బాంబుస్క్వాడ్స్ తో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలోని మూడు మున్సిపాలిటీల పరిధిలో పకడ్బందీగా 163 బి ఎన్ ఎస్ ఎస్అమలులో ఉంటుందని అన్నారు.అభ్యర్థులు,ఏజెంట్లు లెక్కింపునకు హాజరయ్యే అధికారులు నిషేధిత వస్తువుల అయిన అగ్గిపెట్టెలు, లైటర్,ఇంక్ బాటిల్స్, పేలుడుకు కారణమయ్యే ఎలాంటి వస్తువులను లెక్కింపు కేంద్రాల్లోకి తీసు కురాకూడదని తెలిపారు. తనిఖీలు చేసే పోలీసు సిబ్బందికి సహకరించాలని కోరారు.ఎన్నికల అధికారులు జారీ చేయబడిన గుర్తింపు కార్డులు ఉన్న వారికి మాత్రమే లెక్కింపు కేంద్రంలోకి అనుమతి ఉంటుందన్నారు.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

# బాధలో భరోసా విషాదంలో ధైర్యం

**– గీసుగొండ గ్రామంలో అల్లం బాలకిషోర్ రెడ్డి మానవీయ నాయకత్వం**

పరకాల/గీసుకొండ/ ఫిబ్రవరి 12 తెలంగాణ పత్రిక



గీసుగొండ గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న విషాద ఘటన గ్రామ ప్రజలను తీవ్రంగా కలిచివేశాయి. గీసుగొండ గ్రామానికి చెందిన శ్రీ రామోజు సుజాత సరోజన మృతిచెందిన విషయం తెలిసిన వెంటనే బాధపడుతున్న పరిస్థితిని తెలుసుకున్న వెంటనే స్పందించిన నాయకత్వం అల్లం బాలకిషోర్ రెడ్డి ప్రజల బాధలను తన బాధలుగా భావిస్తూ, కష్టాల్లో ఉన్న కుటుంబాలకు అండగా నిలిచిన అల్లం బాలకిషోర్ రెడ్డి మానవీయ స్పందన గ్రామ ప్రజల హృదయాలను హత్తుకుంది. ఈ సందర్భంగా జిల్లా నాయకులు శ్రీ వీరగోని రాజకుమార్ , అల్లం మర్రెడ్డి మృతుల కుటుంబాలను పరామర్శించి కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అల్లం బాలకిషోర్ రెడ్డి తరఫున అందజేశారు. భవిష్యత్తులో కూడా ఈ కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మనుగొండ వార్డు మెంబర్లు తుప్పరి ఉదయ్, గీసుగొండ సొసైటీ చైర్మన్ రడం శ్రీధర్ , మాజీ సర్పంచులు డౌడు బాబు, కోలా కుమార్ స్వామి, ఉపసర్పంచ్ కోట ప్రమోద్, మాజీ ఉపసర్పంచ్ పొగాకు బిక్షపతి, ధోనికెలా రాములు,పొగాకు కిట్టయ్య, విరగోని నగేష్, ఎండి. షరీఫ్, డౌడు రాజేష్, డౌడు నర్సయ్య, బోడాకుంట్ల రాజు కుమార్, కోట ఐలయ్య, పింగళి సదానందం, పి. సాంబరాజ్, పాకనాటి మధు,డౌడు రాంబాబు, వెంగల రాజు, యాదగిరి అశోక్, కర్ణాకంటి కోటి,రమేష్, ఎండి ఖలీల్, ఇనుముల ప్రభాకర్, వరుణ్ మరియు తదితరులు పాల్గొని, విషాదంలో ఉన్న కుటుంబాలకు ధైర్యం చెప్పారు. ఈ దుఃఖకర సమయంలో రాజకీయాలకు అతీతంగా చూపిన ఈ మానవీయ సహాయం ప్రజల్లో అల్లం బాలకిషోర్ రెడ్డి పట్ల మరింత విశ్వాసం, అభిమానాన్ని పెంచింది. కష్టంలో అండగా నిలిచే నాయకత్వమే నిజమైన ప్రజానాయకత్వం అనే మాటకు ఈ సంఘటన ప్రత్యక్ష నిదర్శనంగా నిలిచింది.అల్లం బాల కిషోర్ రెడ్డి యువ సైన్యం

# యువశక్తి బీఆర్ఎస్‌కు వెన్నెముక అని మరోసారి స్పష్టం చేసిన కేటీఆర్

- జన్మదిన సందర్భంగా కేటీఆర్ ఆశీస్సులు అందుకున్న గుర్ల తిరుమలేష్
- భవిష్యత్తులో పార్టీకి కీలక నాయకుడిగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేసిన పార్టీ అగ్రనేతలు
- యువతకు అవకాశాల వేదికగా బీఆర్ఎస్
- రాబోయే రోజులు యువ నాయకులదే అన్న కేటీఆర్!
- యువతకు అవకాశాల పై కేటీఆర్ హామీ



రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఫిబ్రవరి 12,(తెలంగాణ పత్రిక)

శేరిలింగంపల్లి నియోజకవర్గం నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు తన జన్మదినాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు గుర్ల తిరుమలేష్ నందినగర్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి రామన్న, ఆశీస్సులు స్వీకరించడం ప్రత్యేకంగా నిలిచింది. పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఆత్మీయ వాతావరణంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి యువత పాత్ర అత్యంత కీలకమని స్పష్టం చేశారు. సమాజంలో మార్పు తీసుకురావాలంటే యువశక్తి ముందుకు రావాలని, సేవాభావంతో పని చేసే యువకులకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. గుర్ల తిరుమలేష్ వంటి చురుకైన యువ నాయకులు భవిష్యత్తులో పార్టీకి బలమైన ఆధారం అవుతారని ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కృషి, నిబద్ధత, ప్రజల పట్ల సేవా దృక్పథం కలిగిన యువతకు మంచి అవకాశాలు తప్పకుండా లభిస్తాయని కేటీఆర్ హామీ ఇచ్చారు. ఈ భేటీ సందర్భంగా పార్టీ అభివృద్ధి, యువత భాగస్వామ్యం, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాల పై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. పార్టీ కార్యక్రమాల్లో మరింత చురుకైన పాత్ర పోషించాలని కేటీఆర్ యువతను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, వాలా హరీష్ రావు, మల్లారెడ్డి, సంగారెడ్డి శ్రీనివాస్ గౌడ్, యాదగిరి సాగర్, సోమేశ్వర్ రెడ్డి, ప్రసాద్ బాబు, మల్లేష్, శ్రీనివాస్ తదితర ప్రముఖ నాయకులు పాల్గొన్నారు. వారు గుర్ల తిరుమలేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. యువతకు ప్రోత్సాహం, పార్టీకి కొత్త శక్తి నింపేలా జరిగిన ఈ సమావేశం స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# శాంతియుతంగా ఆందోళన చేస్తున్న ప్రజాసంఘాల పై పోలీసుల దౌర్జన్యం సరైనది కాదు





- పోలీసుల దౌర్జన్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం
- మోదీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చట్టాలైన లేబర్ కోడ్ లను
- విత్తన చట్టం విద్యుత్ బిల్లు వీబీ రాంజీ పథకాన్ని వెనక్కి తీసుకోవాలని
- రైతు సంఘాల ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు

నర్సంపేట/దుగ్గొండి/ఫిబ్రవరి 12 తెలంగాణ పత్రిక

మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజా వ్యతిరేక చట్టాలైన లేబర్ కోడ్స్, విత్తన చట్టం, విద్యుత్ బిల్లు, జిరామ్ జి పథకాన్ని వెనక్కి తీసుకోవాలి. కేంద్రంలో మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వము ప్రజా వ్యతిరేకమైన చట్టాలను తీసుకొచ్చి ప్రజల మీద దాడి చేస్తున్నదని రైతు కార్మిక వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు విమర్శించారు. కేంద్ర కార్మిక సంఘాలు రైతు సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా గిర్నిబావిలో జరిగిన రాస్తారోకోలో నాయకులు ఈసం పెల్లి బాబు కుటుంబ బాబురావు జక్కుల తిరుపతి బోళ్ల కొమురయ్య తిమ్మంపేట సర్పంచి మోడం శ్రీలత విమర్శించారు. శాంతి యుతంగా రాస్తారోకో చేస్తున్న ప్రజలపై పోలీసుల దురుసుతనాన్ని ఈ సందర్భంగా వారు ఖండించారు గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తున్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకాన్ని రద్దుచేసి దాని స్థానంలో జిరామ్ జి పథకాన్ని తీసుకురావడం గ్రామీణ పేదలపై మోడీ చేస్తున్న దాడిగా పై నాయకులు పేర్కొన్నారు. ఈ పథకాన్ని అమలు చేయడం వలన గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించడము దుర్బలంగా మారుతుంది. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో కునారేళుతున్న రాష్ట్ర ప్రభుత్వాలపై జిరాంజి పథకంలో 40 శాతం భరించాలని పెట్టడం చాలా దుర్మార్గం పరోక్షంగా గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని తొలగించడమే అదేవిధంగా విద్యుత్ బిల్లు తీసుకురావడం పేదలకు రైతులకు వ్యతిరేకమైంది విద్యుత్ సంస్థలు రాష్ట్ర పరిధిలో ఉండాలి కానీ కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని రాష్ట్ర ప్రభుత్వాలతో సంబంధం లేకుండా విద్యుత్ బిల్లును తీసుకొచ్చింది దీంతో రాష్ట్ర ప్రభుత్వాల మీద వారి హక్కుల మీద దాడి చేయడమే కాకుండా పేదల పై రైతాంగంపై ఈ బిల్లు అమల్లోకి వస్తే అధిక బారాలు పడతాయి. కార్మికులు అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడలుగా తీసుకురావడం పారిశ్రామిక వేత్తలకు కార్మికులను కట్టు బానిసలుగా చేయడమే, అందుకోసమే ప్రభుత్వం వెంటనే ఈ ప్రజావ్యతిరేకమైన చట్టాలను వెనక్కి తీసుకోవాలని లేనిచో ఉద్యమాల ను తీవ్రతరం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణారెడ్డి, బోళ్ళకొంయ్య, గుర్రం అజయ్, భూమా అశోకు పుచ్చకాయల నరసింహారెడ్డి, చల్ల నరసింహారెడ్డి సిరిబొమ్మల భాస్కరు కొంగర నరసింహ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సీఎం కప్పు పోటీలకు ఆదర్శవాణి విద్యార్థులు ఎంపిక



నర్సంపేట/దుగ్గొండి/ ఫిబ్రవరి 12 తెలంగాణ పత్రిక

ఈనెల 9 10వ తేదీలలో నిర్వహించిన సీఎం కప్పు సెకండ్ ఎడిషన్ పోటీలలో వివిధ క్రీడలలో ఆదర్శవాణి హై స్కూల్ దుగ్గొండి బ్రాంచ్ కి చెందిన విద్యార్థిని విద్యార్థులు కో-కో, కబడ్డీ ,అథ్లెటిక్స్ ,జూడో, రెజ్లింగ్ క్రీడలలో 20 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయికి ఎంపికైనరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆదర్శవాణి విద్యాసంస్థల చైర్మన్ నాగనబోయిన రవి డైరెక్టర్ కవిత బిక్షపతి పాల్గొన్నారు విద్యార్థిని విద్యార్థులు 20 మందికి పైగా రాష్ట్రస్థాయికి ఎంపిక అవడం సంతోషంగా ఉంది అని తెలియజేశారు పదవ తారీకున వరంగల్ ఓ సిటి గ్రౌండ్ లో నిర్వహించిన కో కో పోటీలలో జిల్లాలో ద్వితీయ స్థానం మండలానికి రావడం గౌరవంగా ఉంది అని తెలియజేశారు సీఎం కప్పు సెకండ్ ఎడిషన్ లో భాగంగా వివిధ క్రీడలలో విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికైనందుకు క్రీడాకారులని పూలమాలతో అభినందించారు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లె నుండి పట్నం వరకు అనే నినాదంతో గ్రామాల నుండి క్రీడాకారులను వెలికి తీసే దిశగా సీఎం కప్పు సెకండ్ ఎడిషన్ క్రీడాకారులకు మరింత బలాన్ని చేకూర్చే విధంగా ఉంటుంది అని తెలియజేశారు అలాగే విద్యార్థిని విద్యార్థులు ఈ క్రీడా పోటీలను వినియోగించుకోవాలని కోరారు రాష్ట్ర స్థాయికి ఎంపికైన వారిని మన జిల్లాకి మంచి పేరు తీసుకురావాలని కోరారు విద్యార్థిని విద్యార్థులు ఆటలు ఆడడం వలన మానసిక ఉల్లాసం శారీర దృఢత్వాన్ని కలిగి ఉంటారని తెలియజేశారు ఆటలు ఆడడం వలన గెలుపు ఓటములను సులువుగా తీసుకుని అవకాశం ఉంటుందని తెలియజేశారు జీవితంలో ముందుకు వెళ్లడానికి ఒక దృడ సంకల్పంగా ముందుకు వెళ్తారని తెలియజేశారు అలాగే క్రీడలతోపాటు చదువులో ముందుండాలని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆదర్శవాణి విద్యా సంస్థల చైర్మన్ నాగన బోయిన రవి డైరెక్టర్ కవిత బిక్షపతి ప్రిన్సిపాల్ స్రవంతి వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# వేములవాడకు మహిళా భక్తుల పాదయాత్ర



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామం నుండి గురువారం మహిళా భక్తులు వేములవాడకు పాదయాత్ర చేపట్టారు మహాశివరాత్రి సందర్భంగా 20 మంది మహిళా భక్తులు నారాయణపూర్ లోని శివాలయం నుండి 30 కిలోమీటర్లు కాలినడకన నడిచి శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకోవాలని తపనతో ఈ పాదయాత్రను చేపట్టడం జరిగిందన్నారు గ్రామస్తులకు ఆ స్వామివారి ఆశీస్సులు అందే విధంగా వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేస్తామని అన్నారు గ్రామ సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య ఉపసర్పంచ్ మోతే మధుసూదన్ రెడ్డి ఈ యాత్రను ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు.

## సీసీ కెమెరాలతోనే ప్రభుత్వ పాఠశాలకు రక్షణ

- అమ్మాపురం సర్పంచ్ ముద్దం సునీత వీరారెడ్డి
- పాఠశాలకు 4 సీసీ కెమెరాలు వితరణ



పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

సీసీ కెమెరాలతోనే ప్రభుత్వ పాఠశాలకు రక్షణ ఉంటుందని అమ్మాపురం సర్పంచ్ ముద్దం సునీత వీరారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన కిన్నెర ఇస్లాంపూర్ యాకయ్య కొమురమ్మ దంపతులు తన సొంత ఖర్చుతో కొనుగోలు చేసిన 4 సీసీ కెమెరాలను గ్రామ సర్పంచ్ ముద్దం సునీత వీరారెడ్డి చేతుల మీదుగా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాత్రి సమయాల్లో పాఠశాలలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, విలువైన వస్తువులు దొంగల భారీ నుండి కాపాడడానికి సీసీ కెమెరాలు దోహదపడతాయని, సీసీ కెమెరాలు పాఠశాలకు అందించేందుకు యాకయ్య దంపతులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. దాత యాకయ్య మాట్లాడుతూ ఊరు బడిని బాగు చేయాలనే ఉద్దేశంతో గతంలో పాఠశాలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని, దానిలో భాగంగానే పాఠశాలకు సీసీ కెమెరాలు అందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిరిపాటి విశాల్, పాఠశాల హెచ్ఎం తుమ్మ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సారయ్య, నాగమల్లయ్య, రాములు, విజయ్, నాగరాజు, లక్ష్మయ్య, రాజా బేగం, తస్లీమ్, సరిత, సరళ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ అమ్మవారికి అరకిలో వెండి పూలదండ సమర్పణ

- లక్షన్నర విలువైన వెండి దండను కానుకగా అందజేసిన భక్త దంపతులు



అశ్వారావుపేట ఆర్ సి , ఫిబ్రవరి 12, తెలంగాణ పత్రిక.

అశ్వారావుపేట మండలం వినాయకపురం గ్రామ సమీపంలో కొలువై ఉన్న శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారికి భక్తులు విశేష కానుక సమర్పించారు. ఏలూరు జిల్లా కుక్కునూరు గ్రామానికి చెందిన పుప్పాల సురేష్ వరలక్ష్మి దంపతులు గురువారం ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాము మొక్కుకున్న వ్రతాన్ని నెరవేర్చుకుంటూ సుమారు రూ. 1.50 లక్షల విలువైన అర కిలో వెండి పూలదండను అమ్మవారికి సమర్పించారు. ఆలయ కమిటీ చైర్మన్ నారాల శ్రీనివాసరావు, వైస్ సర్పంచ్ నారం జగదీష్, బెతి రాజశేఖర్ తదితరుల సమక్షంలో ఈ వెండి దండను ఆలయానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాద్ శర్మ, కుమార్ అర్చకులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి దంపతులకు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. గ్రామ దేవతకు విలువైన వెండి ఆభరణాన్ని సమర్పించిన సురేష్ దంపతులను గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు. అమ్మవారి కృపతో తమ కోరికలు నెరవేరాయని సురేష్ దంపతులు తెలిపారు. భక్తుల విశ్వాసం, సేవాభావం ఆలయ అభివృద్ధికి తోడ్పడుతున్నాయని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## కౌంటింగ్ అధికారులు, సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

- ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12, తెలంగాణ పత్రిక

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కౌంటింగ్ అధికారులు, సిబ్బంది ర్యాండమైజెషన్ ప్రక్రియ గురువారం పూర్తి చేశారు. జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రక్రియను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పూర్తి చేశారు. కార్యక్రమంలో డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, ఈడీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త గుంపు ప్రజల కరెంటు కష్టాలను తీర్చిన అధికారులు.

- టౌన్ ఫీల్డర్ కు మార్చిన విద్యుత్ శాఖ అధికారులు.



పినపాక నియోజకవర్గ ప్రతినిధి, తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 12.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, జానంపేట గ్రామ పంచాయతీ పరిధిలో గల కొత్తగుంపు గ్రామంలో నివాసం ఉంటున్న ప్రజలు విద్యుత్ అంతరాయంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గతంలో ఎన్నోసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన తగిన పరిష్కారం కాలేదు. ప్రస్తుత శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లిన వెంటనే కొత్తగుంపు గ్రామస్తుల కోరికను నెరవేర్చారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ పోనెం ఉమామహేశ్వరి, ఉప సర్పంచ్ దాట్ల రాజేష్, ఏ ఎల్ ఎం మురళి శ్రీకారం చుట్టారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ప్రజల కల నెరవేరినందుకు స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, స్థానిక సర్పంచ్ ఉప సర్పంచ్లకు, ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పేరం వెంకటేశ్వరరావు, ఆవుల సునీల్, జరుపుల రాము, విజయ క్రాంతి రిపోర్టర్ అత్తి లక్ష్మీనారాయణ, జానంపేట వార్డు సభ్యులు పాటిబండ్ల సత్యనారాయణ, పోలిశెట్టి హరీష్, పొనుగోటి చందర్ రావు, గ్రామస్తులు కందుల జయరాజు, అన్నం అనిల్, బాలకృష్ణ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి..

- కార్మిక సంఘాల జెఏసి డిమాండ్



తెలంగాణ పత్రిక : ఫిబ్రవరి 12.బోధన్ మండలం:

దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా బోధన్ పట్టణంలో గురువారం రోజు వివిధ రంగాల కార్మికుల తో అంబేద్కర్ చౌరస్తా నుండి సబ్ కలెక్టర్ కార్యలయం వరకు ర్యాలీ నిర్వహించి సబ్ కలెక్టర్ వికాస్ మహతో కు కార్మిక సమస్య లతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం కార్మికుల నుద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు జంబిశెట్టి శంకర్ గౌడ్, ఐఫ్ టియు జిల్లా అధ్యక్షులు పుట్ట వరదయ్య లు మాట్లాడుతు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26,000/ రూపాయలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు నష్టం చేసే లెబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాలను కోరారు. కాంటాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరణ చేయాడాన్ని మానుకోవాలన్నారు. మహత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చడాన్ని పథకానికి నిధుల్లో కోత విధించడం దుర్మార్గం అన్నారు. విద్యుత్ సవరణ బిల్లు ను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. మూడు వ్యవసాయం నల్ల చట్టాలను రద్దు చేయాలన్నారు. అమెరికా,యూరప్ దేశాలతో కుదుర్చుకున్న స్వేచ్ఛ వ్యవసాయ ఒప్పందం. భారత రైతాంగానికి తీరని నష్టం చేస్తుందని ఒప్పందాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య ఉధ్యమాలు నిర్వహించాలని కార్మికుల కు పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సి ఐటియు జిల్లా సీనియర్ నాయకులు కుమారస్వామి, ఐఎఫ్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి. సాయిలు, బిఎల్ టియు జిల్లా నాయకులు దాల్ మల్క పోశేట్టి, లక్ష్మణ్ గౌడ్, నారాయణ గౌడ్,వినోద్ వివిధ రంగాల కార్మికులు పాల్గోన్నారు.

# కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

ముధోల్: 12ఫిబ్రవరి (తెలంగాణ పత్రిక)



కేంద్రం ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని ముధోల్ సివిల్ సప్లై గోదాం హమాలీలు అన్నారు. గురువారం ఏఐటియూసీ ఆధ్వర్యం లో మండల కేంద్రమైన సివిల్ సప్లై గోదాం వద్ద హమాలీ లు నిరసన సమ్మెను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ 2018లో 4 లేబర్ కోడ్లను తీసుకువచ్చి ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి జి రామ్ జి పేరుతో పతకాన్ని తీసుకోవచ్చి కార్మికుల పొట్ట కొట్టే ప్రయత్నం చేస్తుందని అన్నారు. అలాగే నూతన విద్యుత్ సవరణ, విత్తన బిల్లులను తీసుకు రావడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కేవలం ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్లను ప్రోత్సహించేందుకే ఇటువంటి చట్టాలను తీసుకువస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే చట్టాలను రద్దుచేసి కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయాలని లేనియెడల ఆందోళనలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హమాలీలు బదర్, గౌతమ్, మసూద్, హైమద్, ఖదీర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో మహా శివరాత్రి జాతర విజయవంతం చేయాలి

- పకడ్బందీగా తుది ఏర్పాట్లు పూర్తి చేయాలి
- ఇంచార్జి కలెక్టర్, మహా శివరాత్రి జాతర కమిటీ చైర్ పర్సన్ గరిమ అగ్రవాల్
- వివిధ శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12, తెలంగాణ పత్రిక



మహా శివరాత్రి జాతరను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించి.. విజయవంతం చేయాలని ఇంచార్జి కలెక్టర్, మహా శివరాత్రి జాతర కమిటీ చైర్ పర్సన్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ నెల 14,15,16 తేదీల్లో మహా శివరాత్రి జాతర సందర్భంగా అన్ని శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్, మహా శివరాత్రి జాతర కమిటీ చైర్ పర్సన్ గరిమ అగ్రవాల్ గురువారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. భీమేశ్వర ఆలయంలో మహా శివరాత్రి జాతర సందర్భంగా భక్తులు స్వామి వారి దర్శనాన్ని సౌకర్యంగా చేసుకునేలా తుది దశ ఏర్పాట్లు ముమ్మరంగా చేయాలని ఆదేశించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా బస్ లు సిద్ధం చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. జడ్పీ డిప్యూటీ సీఈఓ, వేములవాడ మున్సిపల్ కమిషనర్, జిల్లా పంచాయతీ అధికారి సంయుక్తంగా ఆలయ పరిసరాలు, పార్కింగ్ స్థలాలు, క్యూ లైన్లు ఇతర చోట్ల మూడు షిఫ్టుల్లో సిబ్బంది ఉండేలా చూడాలని ఆదేశించారు. జాతరకు ముందు నుంచి తరువాత మూడు రోజుల వరకు పారిశుధ్య సేవలు అందించాలని సూచించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆద్వర్యంలో బస్సు స్టాండ్, పార్కింగ్ స్థలాలు, ఇతర చోట్ల పూర్తి వివరాలతో హెల్ప్ డెస్క్ లు సిబ్బంది అందుబాటులో పెట్టాలని, ప్రతి చోట అన్ని వివరాలతో కూడిన సైన్ బోర్డులు పెట్టించాలని తెలిపారు. ఆలయంలోని క్యూల వద్ద, పార్కింగ్ స్థలాల వద్ద, బస్సు స్టాండ్లలో తాగు నీటి సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. సెస్ అధికారులు భీమేశ్వర ఆలయం, బద్ది పోచమ్మ ఆలయం, ఇతర చోట్ల 24 గంటల పాటు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు కూడా చేసుకోవాలని, అధికారులు, సిబ్బంది ఉండాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖా ఆద్వర్యంలో భీమన్న ఆలయం, ప్రసాదం కౌంటర్, పార్కింగ్ స్థలాలు ఇతర చోట్ల వైద్యులు, సిబ్బంది, అంబులెన్స్ లతో సిద్దంగా ఉండాలని వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా, అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అగ్ని మాపక శాఖా అధికారులు ప్రధాన ఆలయాల్లో ఫైర్ సేఫ్టీ పరికరాలు చెక్ చేయాలని, వారి సిబ్బంది గుడి ఆవరణలో జాతర సమయంలో సిద్దంగా ఉండాలని సూచించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు భక్తులకు అందించే ప్రసాదం, ఇతర ఆహార పదార్థాలను పరిశీలించాలని ఆదేశించారు. క్యూ లైన్లు, వీఐపీలు, కళ్యాణ కట్ట, ఇతర చోట్ల రద్దీ నియంత్రణ, దర్శనం పూర్తి చేసేందుకు జిల్లా స్థాయి అధికారులను నియమించామని, వారు ఆయా ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. కోడెల నిర్వహణ, సంరక్షణ జిల్లా పశు సంవర్ధక శాఖ, ఆలయ అధికారులు సమన్వయంతో చూసుకోవాలని ఆదేశించారు. జాతర ఆవరణలో ప్లాస్టిక్ వస్తువులు వినియోగించకుండా చూడాలని సూచించారు. వృద్ధులు,దివ్యాంగులకు సహాయం కోసం వీల్ చైర్లు వాలంటీరను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జాతర విధులకు హాజరయ్యే అధికారులు, సిబ్బందికి కావాల్సిన గదులు, ఆహారం, ఇతర సదుపాయాలు వేములవాడ ఆర్డీఓ, ఆలయ అధికారులు చూసుకోవాలని సూచించారు. అన్ని శాఖల జిల్లా అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎక్కడా దర్శనం, వసతులలో ఇబ్బందులు రాకుండా చూడాలని స్పష్టం చేసారు. మీడియా సెంటర్ ఏర్పాటు చేయాలని, వీఐపీ, వీవీఐపీల దర్శనానికి అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. టెలీ కాన్ఫరెన్స్ లో ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, ఆలయ ఈఓ రమాదేవి తదితరులు ఉన్నారు.

# మహాశివరాత్రి వేల ఎంతో వైభవంగా ముస్తాబౌతున్న శివాలయాలు

నర్సంపేట ఫిబ్రవరి తెలంగాణ పత్రిక



మహాశివరాత్రి మహోత్సవానికి నర్సంపేట నియోజకవర్గం లో లోని వివిధ మండలాలలో శివాలయాలు భక్తి పర్వంతో ముస్తాబవుతున్నాయి. కాకతీయుల కాలం నాటి చారిత్రక కట్టడాలైన పలు గ్రామాల శివాలయాలు శివనామస్మరణతో మారుమోగుతున్నాయి. ముఖ్యంగా పనికర గ్రామంలోని పురాతన శివాలయం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఆలయ ప్రాంగణం శుభ్రపరిచిన భక్తులు పూలతో, తోరణాలతో, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరిస్తున్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఉదయం నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకుని అభిషేకాలు, రుద్రాభిషేకాలు నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు. తమకు తోచిన తీర్థ ప్రసాదాలు సమర్పిస్తూ, ఓం నమఃశివాయ నినాదాలతో గ్రామం ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోనుంది. సాయంత్రం వేలాది దీపాలతో ఆలయం ప్రకాశవంతమై, భక్తుల హృదయాలలో భక్తి జ్యోతి వెలిగించనుంది. పూర్వకాలం నుండి కొనసాగుతున్న ఈ శివరాత్రి తంతును గ్రామస్తులు యథావిధిగా కొనసాగిస్తూ, తరతరాలకు ఆధ్యాత్మిక వారసత్వాన్ని అందిస్తున్నారు. మహాశివ రాత్రి సందర్భంగా నెక్కొండ మండలంలోని శివాలయాలు భక్తజన సందోహంతో కిటకిటలాడనున్నాయి. హర హర మహాదేవ శంభో! శంకర అంటూ ప్రతి భక్తుడు గ్రామంలో శివనామస్మరణ చేస్తుంటారు.

# కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను అమెరికాతో చేసుకున్న రైతాంగ వ్యతిరేక ఒప్పందాలను రద్దు చేయాలి

- ఏఐకేఎఫ్ అఖిలభారత కిసాన్ ఫెడరేషన్ రైతు సమాఖ్య రాష్ట్ర కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య డిమాండ్

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 తెలంగాణ పత్రిక



ములుగు జిల్లా కేంద్రంలో సారవత్రిక జాతీయ సమ్మెను లో కార్మిక సంఘాలు రైతు సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేయడం జరిగింది సభనుఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు మీటింగ్ ఏర్పాటు చేసినకార్మిక సంఘాలు సభను ఉద్దేశించి జి చంద్రయ్య మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మిక రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ నాలుగు లేబర్ కోట్లు తీసుకొచ్చి హక్కులు లేకుండా కార్మిక శ్రమను దోచుకునే విధంగా నాలుగు లేబర్ కోడులు ఉన్నాయని వాటి వల్ల కార్మిక వర్గం శ్రమ దోపిడీ పెట్టుబడిదారి వర్గం కార్పొరేట్లు దోచుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లు ఉన్నాయి సమ్మె చేసే హక్కు రాజ్యాంగం కల్పించిన హక్కులని 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి శ్రమ దోపిడీకి ఫాసిస్టు కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి వ్యతిరేకంగా పనిచేస్తుందని కార్మిక వర్గ ప్రయోజనాలను దెబ్బతీసి దోపిడీ పెట్టుబడిదారీ కార్పొరేట్లు కార్మికుల రక్తాన్ని పీడించే విధంగా నూతన చట్టాలు ఉన్నాయి 8 గంటల పని విధానం రద్దయి 12 గంటల పని విధానం అమల్లోకి వస్తుందని ఈ నాలుగు కోడ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేసినారు, కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యతిరేక అమెరికాతో వాణిజ్య ఒప్పందం వెంటనే రద్దు చేయాలని ఆ ఒప్పందం మూలంగా భారతదేశ వ్యవసాయ రంగం దివాలాదీసి రైతాంగం అప్పుల పాలై భూముల అమ్ముకునే విధంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తో దేశీయ వ్యవసాయ ఉత్పత్తులు ఎమ్మెల్సీ ధర అందక ప్రపంచ పోటీని తట్టుకోలేక రైతులు నష్టపోతారని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు విదేశీ వ్యవసాయ ఉత్పత్తులు ట్యాక్స్ లేకుండా 45 లక్షల కోట్లు రూపాయల విలువ కలిగిన వ్యవసాయ ఉత్పత్తులను భారతదేశ కార్పొరేట్ సంస్థలైన వాల్ మార్ట్ డి మార్ట్ రిలయన్స్ సంస్థలు ట్యాక్స్ లేకుండా దిగుమతి చేసుకొని లాభాలు గడించే విధంగా కేంద్రం కుట్రపూరితంగా ఒప్పందం చేసుకున్నదని అన్నారు అమెరికా ప్రభుత్వం అక్కడి రైతులకు సబ్సిడీలు ఇచ్చి వ్యవసాయం చేస్తుంది. మన దేశ రైతులకు సబ్సిడీ తగ్గిస్తూ ఎమ్మెస్పీ ధర అందకుండా దళారులకు అనుకూలంగా రైతులను దోచుకునే విధంగా పనిచేస్తుందని అన్నార. బడ్జెట్లో వ్యవసాయ రంగానికి కోత విధించి ఎరువులు విత్తనాలు ధరలు బెంచి రైతులపై బారాలు మోపుతూ భారతదేశ వ్యవసాయ ఉత్పత్తులు ఎగుమతి 18 శాతం సుంకం గట్టి అమెరికాకు ఎగుమతి చేయాలని చేసుకున్న ఒప్పందం దుర్మార్గం అయిందని ఆందోళన వ్యక్తం చేసినారు, బిజెపి మోడీ ప్రభుత్వం మేక వన్నె పులి లాంటిదని 70 కోట్ల రైతులను 20 కోట్ల కార్మిక వర్గాన్ని వాళ్ళ హక్కులను తాకట్టు పెడుతూ సామ్రాజ్యవాదులకు లొంగిపోయి ఈ నిర్ణయాలు తీసుకుంటున్నారని పార్లమెంటులో నటిస్తున్నారని ప్రతిపక్ష సభ్యుల అనుమతి లేకుండా దొంగ చాటుగా నిర్ణయాలు తీసుకుంటూ దేశ ప్రజలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని వెంటనే రైతులకు కార్మికులకు, ప్రధాని మోడీవ్యవసాయ శాఖ మంత్రి పిఎస్ గోయల్ క్షమాపణ చెప్పి నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు సిఐటియు ఎఐసిటియు అఖిలభారత రైతు సంఘాలు నాయకులు పాల్గొన్నారు. జంపాల రవీందర్ రాజేందర్ బొమ్మిడి సాంబయ్య అంజాద్ పాషా పల్లవైన స్వామి వేముల శ్రీనాథ్ ముక్కాల మల్లయ్య కార్మికులు రైతులు పాల్గొన్నారు 150 మంది.

## సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కలిసిన మైనార్టీ సోదరులు



తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 12 ఫిబ్రవరి 2026

మండల కేంద్రంలో గల ముస్లిం మైనారిటీ సోదరులు వనపర్తి నియోజక వర్గం ఎమ్మెల్యే తూడి మెగారెడ్డినీ కలిసి వారికుండే ముఖ్య సమస్యలను తెలియజేయడం జరిగిందని మజీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ వాయిద్దీన్ తెలిపారు. గురువారం నాడు శ్రీరంగాపూర్ పట్టణ ముస్లిం సోదరులు వనపర్తి లో ఎమ్మెల్యేను కలిసి మాట్లాడినట్టు వారు తెలిపారు. ముఖ్యంగా మాసం శాఖద్రి దర్గా దగ్గర ఉన్న స్మశానవాటికకు చుట్టూ కాంపౌండ్ వాల్ , షెడ్డు, మజీద్ కమ్యూనిటీ హాల్, దర్గా దగ్గర హైమాస్ట్ లైట్, అడగడం జరిగిందని అన్నారు.ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే మంజూరు చేయిస్తాను అని ఎమ్మెల్యే అన్నారని ముస్లిం సోదరులు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డి చర్ల శ్రీహరి రాజు, సయ్యద్ వాహిద్దిన్ మజీద్ కమిటీ అధ్యక్షులు, క్యాషియర్ ఆసిఫ్, నవ్విద్ వార్డ్ మెంబర్, అబ్దుల్ సమీర్, ఎండి ఖాదర్, బషీర్, ఖాదర్, షఫీ, ఆఫ్రోస్, సలావుద్దీన్, అవేజ్, ఖయ్యూం, మస్తాన్ బహుజన రమేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం అక్రమాలు



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట. ఫిబ్రవరి.12 (తెలంగాణ పత్రిక)

చిన్నశంకరంపేట మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 15 విడత సామాజిక తనిఖీ సమావేశాన్ని మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం ఎంపీడీవో దామోదర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అడిషనల్ పిడి హాజరై సామాజిక తనిఖీ లో భాగంగా ఆయా గ్రామాల్లో చేపట్టిన గ్రామ సభల ఆడిటును గురువారం నిర్వహించగా, అడిషనల్ పిడి రంగాచార్యులు మాట్లాడుతూ... ఫీల్ అసిస్టెంట్లను నియంత్రించడంలో అధికారులు విఫలమయ్యారని ఆయన మండిపడ్డారు. ఆయా గ్రామాలలో గ్రామాలలోని లేనివారు ఉపాధి పనుల్లో పనులు చేస్తున్నట్లు, అలాగే రికార్డులు సరిగా రాయకపోవడం, ఎంబి రికార్డులు సరిగా లేకపోవడం వంటి తప్పులు దొర్లాయని దీంతో ఎస్ కొండా పూర్ ఫీల్డ్ అసిస్టెంట్‌కు షోకాజ్ నోటీస్ అందించినట్లు తెలిపారు. ఈ సామాజిక తనిఖీలా భాగంగారికవరీ రూ 28 860, రూ 5000. రికవరీ చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఉపాధి కూలీలకు సరి అయిన పనులు కల్పించి, అవుక తౌకలకు తావు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని లేనియెడల కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పీడీ రంగాచార్యులు విజిలెన్స్ అధికారి శ్రీహరి హెచ్ఆర్ మేనేజర్ రాజేందర్ రెడ్డి ఎంపీడీవో దామోదర్ ఎస్టియం మేనేజర్ అంజా గౌడ్ ఎస్ఆర్పి నాగరాజు ఏపీవో రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు మదర్ హుస్సేన్ గారి పేరిట 5000 రూపాయలు నగదు అందించారు అలాగే.

## నాగంపేటలో భక్త మార్కండేయ శిరిడి సాయి ఆలయంలో 23వ వార్షికోత్సవం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 12



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామంలో శ్రీ భక్త మార్కండేయ షిరిడి సాయినాథ్ మందిర 23వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో యజ్ఞం స్వామివారికి అలంకరణ నిర్వహించారు ఈ వార్షికోత్సవానికి వచ్చిన కొండూరు గాంధీకి ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు అనంతరం గాంధీ స్వామివారిని దర్శించుకున్నారు గాంధీకి ఆలయ కమిటీ నిర్వాహకులు శాలువాతో సన్మానించారు ఈ వార్షికోత్సవానికి పెద్ద ఎత్తున మహిళలు మంగళ హారతిలో తరలివచ్చారు అనంతరం అన్నప్రసాద కార్యక్రమంలో గ్రామస్తుల తోపాటు వివిధ గ్రామాల ప్రజలు హాజరయ్యారు ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్దుల రాజిరెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ రమేష్ ఆలయ పూజారి శర్మ మాజీ ఎంపిటిసి నాగభూషణం నాయకులు నర్రా అంజిరెడ్డి రాజు గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీరంగూడలో మహాశివరాత్రికి సర్వం సిద్ధం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధికారులతో కలిసి ఏర్పాట్ల పరిశీలన

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 12 తెలంగాణ పత్రిక



రాష్ట్రంలోనే ప్రసిద్ధ శైవక్షేత్రంగా పేరుగాంచిన బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధమైందని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిస్థాయిలో చేపట్టామని ఆయన పేర్కొన్నారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఐదు రోజులపాటు నిర్వహించనున్న ఉత్సవాల ఏర్పాట్లపై ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే మరోసారి సమీక్ష సమావేశం నిర్వహించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలును స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్థానిక భక్తులతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి సుమారు నాలుగు లక్షల మందికి పైగా భక్తులు స్వామివారిని దర్శించుకునే అవకాశముందని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఉత్సవాల ఐదు రోజులపాటు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసేలా ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. దర్శనానికి వచ్చే భక్తులు అధికార యంత్రాంగానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అమీన్పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, తహసీల్దార్ వెంకటేష్, అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, సీఐ నరేష్, ఆలయ ఈవో శశిధర్, ఆలయ కమిటీ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ర్యాలీలు, సభలు, సమావేశాలకు అనుమతి లేదు

- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా
- కౌంటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్ల పరిశీలన

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12,(తెలంగాణ పత్రిక)



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్‌లో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్,పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని మున్సిపాలిటీలు మరియు మంచిర్యాల జోన్‌లోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్, క్యాతన్‌పల్లి, బెల్లంపల్లి,చెన్నూర్, లక్షెట్టిపేట మున్సిపాలిటీలలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పారదర్శకంగా ఫలితాలు ప్రకటించేందుకు కఠినమైన మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఈ సందర్భంగా గోదావరిఖని డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లు,కౌంటింగ్ కేంద్రాలను పోలీస్ కమిషనర్ సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు.ఓట్ల లెక్కింపు భద్రతలో భాగంగా కౌంటింగ్ కేంద్రాల లోపలి భాగం, బయటి ప్రాంగణం మరియు వెలుపలి ప్రధాన రహదారుల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రం చుట్టూ 100 మీటర్ల పరిధిలో మరియు వెలుపలి రహదారుల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి, అనధికార వాహనాలు మరియు వ్యక్తులకు అనుమతి లేకుండా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం 144 సెక్షన్ అమలులో ఉన్నందున ప్రజలు గుంపులుగా చేరకుండా ఉండాలని సూచించారు.ప్రజలు మరియు రాజకీయ ప్రతినిధులు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. రిటర్నింగ్ అధికారి జారీ చేసిన ఫోటో గుర్తింపు కార్డును భద్రతా సిబ్బందికి చూపించిన వారికే కౌంటింగ్ కేంద్రంలోకి ప్రవేశం ఉంటుందని తెలిపారు. మొబైల్ ఫోన్లు,ఎలక్ట్రానిక్ పరికరాలు,లైటర్లు వంటి నిషేధిత వస్తువులను కౌంటింగ్ హాల్లలోకి తీసుకెళ్లేందుకు అనుమతి లేదన్నారు. ర్యాలీలు,సభలు, సమావేశాలకు అనుమతి లేదని, బాణాసంచా మరియు డీజేలను పూర్తిగా నిషేధించినట్లు స్పష్టం చేశారు.అధికారులు, పోలీసులు,ఏజెంట్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ ప్రక్రియ జరిగేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఏర్పాటు చేసిన భద్రతా

బందొబస్తూ వివరాలు:-

2 డీసీపీ లు, ఒక అడిషనల్ డీసీపీ,7 గురు ఏసీపీలు,33 మంది సిఐ లు,96 మంది ఎస్సై లు,149 మంది ఏఎస్ఐలు / హెడ్ కానిస్టేబుళ్లు, 518 మంది కానిస్టేబుళ్లు,113 మంది,హోంగార్డులు, 158 స్పెషల్ పార్టీ, ఆర్మ్ సిబ్బంది, సుమారు 1075 మంది పోలీస్ మరియు భద్రతా సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు.

# కార్మిక రంగానికి ఉరితాళ్లుగా నూతన చట్టాలు..

- ఉద్యోగ భద్రత లేని నూతన కార్మిక చట్టాలను ఉపసంహరించుకోవాల్సిందే..
- పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేయడం దారుణం
- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పటాన్చెరులో దేశవ్యాప్త సమ్మె ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 12 తెలంగాణ పత్రిక



కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం త్వరలో అమలు చేయబోతున్న నాలుగు లేబర్ కోడ్ లు కార్మిక రంగానికి ఉరితాళ్లుగా మారబోతున్నాయని.. వీటిని వెంటనే ఉపసంహరించుకోకపోతే కార్మిక వర్గాల నుండి నిరంతర నిరసన ఎదుర్కోవాల్సి వస్తుందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టబోతున్న నూతన నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం బి ఆర్ టి యు ఆధ్వర్యంలో పటాన్చెరు పట్టణంలోని ఐలా కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీని ఎమ్మెల్యే జీఎంఆర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా నిలుస్తున్న కార్మిక లోకాన్ని అణిచివేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. కార్మికుల ప్రాథమిక హక్కులను కాలరాస్తూ.. పరిశ్రమలలో యూనియన్లు లేకుండా చేసి.. పెట్టుబడిదారి వర్గాలకు అనుకూలంగా నూతన లేబర్ కోడ్లు రూపొందించిందని దుయ్యబట్టారు. వీటిని అమలు చేసేందుకు 2025 డిసెంబర్ శీతాకాల సమావేశాల్లోనే కేంద్ర ప్రభుత్వం నోటి ఫై చేసిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోక పోతే. దేశవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు కార్మికుల సిద్ధమవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు శివశంకర్ రావు, కార్మిక నాయకులు నర్రా బిక్షపతి, మాజీ కార్పొరేటర్ అంజయ్య, పృథ్వీరాజ్, చంద్రశేఖర్, ఆయా పరిశ్రమల కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి : జిపి వర్కర్స్ యూనియన్

నడిగూడెం ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక)




మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు షేక్ సుభాని కోరారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం మండల కేంద్రంలో సిఐటియు అనుబంధ సంఘమైన గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు నడిగూడెం బస్టాండ్ సెంటర్ నుండి ఎంపీడీవో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీఓ విజయ కుమారికి వినతి పత్రం అందజేశారు.గ్రామ పంచాయతీ కార్మికుల ర్యాలీకి సిపిఎం పార్టీ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జిపి వర్కర్స్ యూనియన్ మండలాధ్యక్షుడు సుభాని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, ఈ కోడ్ వల్ల కార్మికులపై పనిభారం అధికమైతుందని అదేవిధంగా కార్మికులకి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, కార్మికులు ప్రమాదంలో చనిపోతే వారికి ఎటువంటి ప్రమాద బీమా సౌకర్యం కూడా లేదని, కార్మికుడు ప్రమాదవశాత్తు చనిపోతే దహన సంస్కారాలకి 20 వేల రూపాయలు తక్షణ సహాయం కింద ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బెల్లంకొండ సత్య నారాయణ, సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న గ్రామ పంచాయతీ వర్కర్లు నందిపాటి వెంకన్న, చిమటనాగరాజు,రాజుల రామయ్య, చాపల వెంకన్న, ప్రమోదు, మధుసూదన్, శీను ఎర్రన్న,వీరస్వామి, సక్కుబాయమ్మ, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కోటగిరిలో సార్వత్రిక సమ్మె విజయవంతంగా ముగిసింది

కోటగిరి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 12.

కేంద్ర ప్రభుత్వం రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీగా వచ్చి చౌరస్తాలో కార్మిక సంఘ నాయకులు కార్మిక లేబర్ కోడులను చేయాలని విద్యుత్ సవరణ బిల్లు చట్టాన్ని రద్దు చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు ఏఐటీయూసీ.. సీఐటీయూ జిల్లా నాయకులు విట్టల్ గౌడ్.. ఏ శాల గంగాధర్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు ప్రజలందరికీ వ్యతిరేకమైన విధానాలు పార్లమెంటులో చట్టాలు తెచ్చి పెట్టుబడుదారులకు అనుకూలమైన విధానాలు చట్టాలు చేస్తూ ప్రజా వ్యతిరేక విధానం ప్రభుత్వముగా వ్యవహరిస్తున్నది ప్రజల నుంచి దోచుకుని పెట్టబడుదారులకు కట్టబెడుతూ సొమ్మును వారి నుండి బిజెపి పార్టీకి పండ్లు తీసుకొని ఎన్నికలలో ప్రజలకు నోట్లు పంచుతూ అధికారంలోకి వచ్చి ఎల్లకాలం తమ అధికారంలో ఉంటామని భ్రమలతో ప్రజలకు కార్మికులకు రైతులకు ఏమి చెల్లది అని ఆలోచన విధానాలతో ప్రజలకు భ్రమలు కల్పిస్తూ పరిపాలన కొనసాగుతుంది సరైన పద్ధతి కాదని వారన్నారు కార్మికులకు మరణ శాసనంగా నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని విద్యుత్ సవరణ బిల్లు 2025 చట్టాన్ని రద్దు చేయాలి వివిజిరామ్ జి ఉపాదాయాన్ని చట్టం సవరణ బిల్లు ఎల్ఐసి లో 100% విదేశీ పెట్టుబడుల అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని అన్నారు కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలు వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేసినారు వీరితో పాటు వికలాంగులకు రాష్ట్ర



4000 నుండి 6000కు పెంచాలని కేంద్ర ప్రభుత్వం నెలకు ప్రస్తుత 300 పెన్షన్ ఇస్తుంది దాని నుండి పదివేల రూపాయలు పెన్షన్ చేయాలని కార్మికులకు నెలకు 26, వేతనాన్ని ఉద్యోగ భద్రత ప్రమాద బీమా సౌకర్యం పిఎఫ్ ఐఎస్ఐ సౌకర్యం కల్పించాలని అన్నారు అనంతరం తహసిల్దార్ కార్యాలయం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు గైని రాములు. గ్రామపంచాయతీ కార్మిక సంఘం కోటిగిరి మండల అధ్యక్షులు పోశెట్టి. లక్ష్మి. పోచవ్వ రాజమణి. నారాయణ ఆనంద్ సిఐటియు కార్మిక సంఘం ఏఐటియు.సి.. నాయకులు. నల్ల గంగాధర్. రాజు. రాములు. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదు మున్సిపాలిటీలలో గులాబీ జెండా ఎగరేస్తున్నాం

- ప్రతి ఓటు కీలకమే..
- కౌంటింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండండి..
- కౌంటింగ్ ఏజెంట్లు, అభ్యర్థులతో ఎమ్మెల్యే జీఎంఆర్ సమీక్ష సమావేశం..

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 12 తెలంగాణ పత్రిక

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి మార్గదర్శకత్వంలో మాజీ మంత్రివర్యులు కేటీఆర్, హరీష్ రావుల నాయకత్వంలో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో గులాబీ జెండా ఎగురవేసి కెసిఆర్ గారికి గిఫ్టుగా అందిస్తామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గం పరిధిలోని ఇంద్రేశం, ఇస్నాపూర్, గడ్డపోతారం, జిన్నారం, గుమ్మడిదల మున్సిపాలిటీలలో బిఆర్ఎస్ నుండి బరిలో దిగిన కౌన్సిలర్ అభ్యర్థులు, సీనియర్ నాయకులు, కౌంటింగ్ ఏజెంట్లతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపు జరగనున్న మున్సిపల్ ఓట్ల లెక్కింపు లో కౌన్సిలర్ అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు నిర్దేశించిన సమయంలో గా హాల్ లోకి వెళ్లాలని సూచించారు. కౌంటింగ్ జరిగే సమయంలో ప్రతి ఓటును నిశితంగా పరిశీలించాలని.. ఏదైనా సందేహం అనిపిస్తే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లాలని తెలిపారు. గెలుపు ధ్రువీకరణ పత్రం అందించే వరకు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అధిష్టానం సూచనలకు అనుగుణంగా గెలిచిన అభ్యర్థులందరూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యాంపులకు చేరుకోవాలని కోరారు. ప్రతిపక్ష పార్టీల ప్రలోభాలకు ఎట్టి పరిస్థితిలో లోను కాకూడదని.. అధిష్టాన నిర్ణయాన్ని ఉల్లంఘిస్తే పదవి కోల్పోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రతి మున్సిపల్ పరిధిలోని సీనియర్



నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు అభ్యర్థులతో సమన్వయం చేసుకోవాలని కోరారు. బూటకపు హామీలు. మోసపూరిత ప్రకటనలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గడచిన రెండున్నర సంవత్సరాలుగా ప్రజలకు చేసింది ఏమీ లేదని దుయ్యబట్టారు. 6 గ్యారంటీలను అమలు చేయకపోవడంతో పాటు ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ అభివృద్ధి సంక్షేమాలను తుంగలో తొక్కిందని ఆరోపించారు.ప్రజలు తిరిగి కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని ఇందుకు అనుగుణంగానే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, డిసిసిబి మాజీ వైస్ చైర్మన్ మాణిక్యం, మాజీ ప్రజా ప్రతినిధులు శంకర్ యాదవ్, సపాన దేవ్, సుధాకర్ రెడ్డి, బాల్ రెడ్డి. గోవర్ధన్ రెడ్డి. కుమార్ గౌడ్. వెంకటేష్, అంజయ్య యాదవ్, దేవానందం, తుమ్మల పాండురంగ రెడ్డి, యాదగిరి యాదవ్, శ్రీశైలం యాదవ్, సుధాకర్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, విజయ్ కుమార్, దశరథ్ రెడ్డి, నరసింహ గౌడ్, పృథ్వీరాజ్, లియకత్, హమీద్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గూడూరు మండల కేంద్రంలో విజయవంతమైన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 12. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, గురువారం రోజున దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో భాగంగా, గూడూరుమండల కేంద్రంలో వామపక్ష కమ్యూనిస్టు పార్టీలు సిఐటియు అంగన్వాడి ఆశా వర్కర్స్, వివో లు. జిపి వర్కర్స్, తదితర సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అంగడి సెంటర్ లో సిఐటియు మండల కన్వీనర్ నాన్నబాల పురుషోత్తం అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి, బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ కార్మిక రైతు వ్యతిరేక విధానాలపై నాయకులు విమర్శనాస్త్రాలు సంధించారు. అనంతరం అంగడి సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ, ప్రదర్శన చేసి మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బండారి ఐలయ్య, ఎం సిపిఐ (యూ) జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ లు మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలు కార్మికులు ఎన్నో సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న, 44 లేబర్ కోడ్లను చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కార్మిక చట్టాలను, హక్కులను తుంగలో తొక్కిందని, విద్యుత్ సవరణ చట్టం, రైతుల విత్తన సవరణ చట్టం తదితర కొత్త చట్టాలను ప్రవేశపెట్టి, కార్మికుల హక్కులను నిర్వీర్యం చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు. మహత్మగాంధీ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి, విబిజి రాంజీపేరుతో ఉపాధి చట్టాన్ని తీసివేసే ప్రయత్నం చేస్తున్నారని, దీనివలన దేశవ్యాప్తంగా ఉపాధి లేక అల్లాడుతున్న పేద ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగే ప్రమాదం ఉందని ఆవేదన




వ్యక్తం చేశారు. కార్మికులు, కర్షకులు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు సంఘటితమై తమ హక్కులను కాపాడుకొనుటకు ప్రజా ఉద్యమాలు నిర్మించి, పాలకవర్గాల మెడలవంచే విధంగా ప్రజా పోరాటాలు గావించాలని కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ, ఎం సి పి ఐ (యు), సిపిఎం పార్టీ, అంగన్వాడి వర్కర్స్, ఆశ వర్కర్ సంఘము, వివో లు, గ్రామపంచాయతీల సిబ్బంది, సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీల బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో రైట్ అప్, 1 పెమ్మసాని ని కలిసిన ప్రముఖులు

- కేంద్ర కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖరను కలిసిన ప్రముఖులు

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 12 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

కేంద్ర కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ను గురువారం ఢిల్లీలో ఆల్ ఇండియా పోస్టల్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ హెల్పర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ ఆల్ ఇండియా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆల్ ఇండియా పోస్టల్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ హెల్పర్ అసోసియేషన్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు జిడిఎస్ కార్యదర్శి గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత పి ఎల్ ఐ ఆల్ ఇండియా టిఓపి రెండో అవార్డు గ్రహీత రాష్ట్ర ప్రభుత్వ దళిత రత్న అవార్డు గ్రహీత డాక్టర్ జూ గుంట్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రముఖులు కేంద్రమంత్రికి వారి సమస్యలను పరిష్కరించాలని పలు విషయాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. కేంద్ర మంత్రిని కలిసినటువంటి పోస్టల్ డిపార్ట్మెంట్ నాయకులు



చాలా సంతృప్తి వ్యక్తపరిచారు. వారి సమస్యలను వారి డిమాండ్లను కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లగానే సానుకూలంగా స్పందించి మీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని వారు హామీ ఇచ్చినట్లు వారు తెలియజేశారు. వారిని కలిసిన వారిలో తెలంగాణ సర్కిల్ తపాలా సిబ్బంది ఉన్నారు.

# టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్‌కు 25 సంవత్సరాలు విద్యానగర్‌లో ఘనంగా వేడుకలు






కొత్తగూడెం ఆర్ సి 12 పిబ్రవరి (తెలంగాణా పత్రిక)

విద్యానగర్ కాలనీ లోని టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కార్యాలయంలో సంస్థ 25వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ బిజినెస్ అసోసియేట్ కొచ్చెర్ల కమల రాణి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. సంస్థ 25సంవత్సరాల విజయవంతమైన ప్రస్థానాన్ని స్మరించుకుంటూ సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థులు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. వారి కాలేజ్ ఫెస్ట్ 2026 ఫిబ్రవరి 18, 19, 20 తేదీల్లో జరగనుండగా, ఆ కార్యక్రమానికి ఆర్థిక సహాయంగా రూ. 3,000 చెక్కును టాటా ఏఐఏ టీమ్ అందజేసింది. ఈ సహకారంపై విద్యార్థులు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమల రాణి మాట్లాడుతూ, టాటా సంస్థలో పనిచేయడం గర్వకారణమని, టాటా సేవకు ప్రతిరూపమని పేర్కొన్నారు. “గడప గడపకు భీమా అందించడం మా ప్రధాన లక్ష్యం. టాటా వారసులుగా సమాజానికి భరోసా కల్పించడం మా బాధ్యత” అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వైజర్స్ చందు, జ్యోత్స్న, మనోజ్, భిక్కులాల్, సామ్రాజ్యం, గాయత్రీ సురేఖ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య ముగిసింది.

# నాగంపేట సర్పంచ్ ను సన్మానించిన కొండూరి గాంధీ



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 12

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామ సర్పంచ్ మద్దుల రాజిరెడ్డి. ఉప సర్పంచ్ నవీన్ కుమార్ వార్డు సభ్యులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొండూరి గాంధీ శాలువాలతో సత్కరించారు గాంధీ మాట్లాడుతూ నూతన రెడ్డి సంఘానికి 25 ఫ్యాన్లు అందిస్తానని కొండూరి గాంధీ హామీ ఇస్తున్నట్లు తెలిపారు నూతనంగా గెలిచిన సర్పంచ్ పాలకవర్గానికి రానున్న రోజుల్లో ప్రభుత్వం ద్వారా అన్ని సంక్షేమ అభివృద్ధి పథకాల్లో అండగా ఉంటామని అభివృద్ధి విషయంలో నా వంతు సహకారం అందిస్తానని నాగంపేట గ్రామాన్ని రెవెన్యూ విలేజ్ గా ప్రకటించడానికి రాష్ట్ర రెవెన్యూ మంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్దుల రాజిరెడ్డి. ఉపసర్పంచ్ నవీన్. రంగు దేవయ్య . వార్డు సభ్యులు నాయకులు మాజీ ఎంపీపీ అంజిరెడ్డి విలేజ్ కమిటీ అధ్యక్షులు రాజు రమేష్ శ్రీనివాస్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# లారీ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు



మెదక్ జిల్లా. చిన్న శంకరంపేట ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక)

చిన్న శంకరంపేట మండలం గవ్వలపల్లి చౌరస్తా వద్ద నిలబడ్డ కొరివ్వి పల్లి తండాకు చెందిన పూల్ సింగ్ అనే వ్యక్తిని లారీ ఢీ కొట్టడంతో లారీ వెనుక చక్రాల కింద పడడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. అక్కడే ఉన్న ప్రజలు స్థానిక ఎస్సై నారాయణ గౌడ్‌కు సమాచారం అందించగా సంఘటన స్థలానికి వచ్చి తీవ్రంగా గాయపడ్డ పూల్ సింగ్ ను ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మెదక్ తరలించి లారీని అదుపులో తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## లేబర్ కోడ్స్, వి.బి. జీ రామ్‌జీ చట్టం, జాతీయ విత్తన చట్టం, విద్యుత్ సవరణ బిల్లుల రద్దునకు మద్దతు తెలిపిన డిసిసి అధ్యకులు శ్రీ రాజీవ్ రెడ్డి



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)12/02/26

ఈ రోజు నిర్వహించిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో జిల్లా అధ్యక్షులు శ్రీ రాజీవ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాపాడటంలో పూర్తిగా విఫలమై, కార్మిక వ్యతిరేక విధానాలతో చట్టాలను అమలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. కార్మికుల ఉపాధి, భద్రత, జీవనాధారాలను దెబ్బతీసేలా తీసుకొచ్చిన లేబర్ కోడ్స్, ఉపాధి హామీ కూలీలకు నష్టం కలిగించే వి.బి. రామ్‌జీ చట్టం, రైతు వ్యతిరేక జాతీయ విత్తన చట్టం, విద్యుత్ సవరణ చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, కార్మిక సంఘాలు, నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెకు మద్దతు తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కరీంనగర్ నగరంలో ట్రాఫిక్ దారి మళ్లింపు

– ప్రజలు సహకరించాలని టౌన్ ఏసీపీ వెంకటస్వామి విజ్ఞప్తి

కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి12(తెలంగాణ పత్రిక)



మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపును పురస్కరించుకుని, లెక్కింపు కేంద్రాల వద్ద రద్దీని నివారించేందుకు మరియు సామాన్య ప్రజలకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉండేందుకు నగరంలో ట్రాఫిక్ దారి మళ్లింపు చర్యలు చేపట్టినట్లు టౌన్ ఏసీపీ వెంకటస్వామి తెలిపారు. ఈ ఆంక్షలు ఓట్ల లెక్కింపు ముగిసే వరకు అమలులో ఉంటాయని ఆయన పేర్కొన్నారు.దారి మళ్లింపు వివరాలు ఇలా ఉన్నాయి.జగిత్యాల నుండి కరీంనగర్ వైపు వచ్చే వాహనాలు: జగిత్యాల నుండి కరీంనగర్ వైపు వచ్చే అన్ని రకాల వాహనాలను రేకుర్తి చౌరస్తా వద్ద మళ్లిస్తారు. ఈ వాహనాలు శాతవాహన యూనివర్సిటీ, కొత్తపల్లి పోలీస్ స్టేషన్ రోడ్ మీదుగా చింతకుంట ద్వారా నగరంలోకి చేరుకోవాల్సి ఉంటుంది.కరీంనగర్ నుండి జగిత్యాల వైపు వెళ్లే వాహనాలు: నగరం నుండి జగిత్యాల వైపు వెళ్లే వాహనాలు తెలంగాణ చౌక్, రామ్ నగర్, పద్మనగర్, చింతకుంట మీదుగా కొత్తపల్లి పోలీస్ స్టేషన్ రోడ్, అక్కడి నుండి శాతవాహన యూనివర్సిటీ, రేకుర్తి చౌరస్తా మీదుగా జగిత్యాల వైపు వెళ్లాలని సూచించారు.

ఏసీపీ విజ్ఞప్తి:

ఓట్ల లెక్కింపు సజావుగా సాగేందుకు వాహనదారులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఏసీపీ కోరారు. ఎమర్జెన్సీ వాహనాలు మినహా మిగిలిన అన్ని వాహనాలు పైన పేర్కొన్న ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని ఆయన సూచించారు..

## సంబరాలు నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు

– దుబ్బాక సీఐ రాజేష్

దుబ్బాక, ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక):



దుబ్బాక మున్సిపల్ ఎన్నికలలో విజయం సాధించిన అభ్యర్థులు ఎట్టి పరిస్థితుల్లో ర్యాలీలు తీయడం కానీ, బాణాసంచాలు కాల్చడం, సంబరాలు చేసినట్టయితే ఎన్నికల నియమావళి బి.ఎన్.ఎస్ 163 చట్టం ప్రకారం చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని గురువారం దుబ్బాక సీఐ రాజేష్ తెలిపారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత అభ్యర్థులు ఎలాంటి సంబరాలు నిర్వహిం చవద్దన్నారు.

## చేగుంట-మెదక్ ప్రధాన రహదారి పైన.సిఐటియు ఆధ్వర్యంలో రోడ్డు పై నిరసన ర్యాలీ.



మెదక్ జిల్లా.చిన్న శంకరంపేట ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక)

చిన్నశంకరంపేట: మండల కేంద్రంలో సీఐటీయూఆధ్వర్యంలో గురువారం నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐటీయూ మండల అధ్యక్షుడు బాలయ్య మాట్లాడుతూ, కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, ఉపసంహరించుసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ అధ్యక్షుడు. తిగుళ్ల బాలయ్య, కమిటీ నాయకులు గురుమూర్తి, వెంకటరామిరెడ్డి, నాగేందర్, ఎర్రోళ్ల స్వామి. గణేష్ రెడ్డి, తోపాటు. ఆకారం పవన్ కుమార్ దిడ్డి గణేష్ ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# చండూరులో సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

చండూర్ ఫిబ్రవరి 12 తెలంగాణ పత్రిక




చండూర్ మున్సిపాలిటీలో సారవత్రిక జాతీయ సమ్మెను లో కార్మిక సంఘాలు రైతు సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేయడం జరిగింది సభనుఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు మీటింగ్ ఏర్పాటు చేసినకార్మిక సంఘాలు సభను ఉద్దేశించి మోడీ ప్రభుత్వం కార్మిక రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ నాలుగు లేబర్ కోట్లు తీసుకొచ్చి హక్కులు లేకుండా కార్మిక శ్రమను దోచుకునే విధంగా నాలుగు లేబర్ కోడులు ఉన్నాయని వాటి వల్ల కార్మిక వర్గం శ్రమ దోపిడీ పెట్టుబడిదారి వర్గం కార్పొరేట్లు దోచుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లు ఉన్నాయి సమ్మె చేసే హక్కు రాజ్యాంగం కల్పించిన హక్కులని 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి శ్రమ దోపిడీకి ఫాసిస్టు కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి వ్యతిరేకంగా పనిచేస్తుందని కార్మిక వర్గ ప్రయోజనాలను దెబ్బతీసి దోపిడీ పెట్టుబడిదారీ కార్పొరేట్లు కార్మికుల రక్తాన్ని పీడించే విధంగా నూతన చట్టాలు ఉన్నాయి 8 గంటల పని విధానం రద్దయి 12 గంటల పని విధానం అమల్లోకి వస్తుందని ఈ నాలుగు కోడ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసినారు, కేంద్ర ప్రభుత్వం రైతు లకువ్యతిరేక అమెరికాతో వాణిజ్య ఒప్పందం ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు సిఐటియు అఖిలభారత రైతు సంఘాలు నాయకులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ లో బీజేపీ కి బలం ఉందని విర్రవీగుతే.. ప్రజా పోరాటాలతో విధుల్లో తిప్పికోడతాం...

– సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సంకె రవి

– అంబేద్కర్ విగ్రహం వద్ద కార్మిక సంఘాల నిరసన

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12,(తెలంగాణ పత్రిక)




లేబర్ కోడ్స్,జాతీయ విత్తన మరియు విద్యుత్ సవరణ బిల్లులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఉద్యోగ,కార్మిక,రైతు సంఘాల దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని హనుమాన్ జంక్షన్ అంబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సంకె రవి మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాస్తూ,కార్మిక,ఉద్యోగ,రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని,దేశ ప్రజలకు నష్టం చేసే విధంగా,కార్పొరేట్ సంస్థల యాజమానుల జేబులు నింపడానికి కార్మిక చట్టాలను రద్దు చేసి తీసుకు వచ్చిన లేబర్ కోడ్స్,గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలు, జాతీయ విత్తన బిల్లు,విద్యుత్ సవరణ బిల్లులను వెంటనే రద్దు చేయలని,లేకుంటే బీజేపీ మోడీ ప్రభుత్వానికి పుట్టగతులుండావన్నారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చడం ద్వారా కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం హరించిందని విమర్శించారు. స్వాతంత్ర్యం వచ్చిన 76 సంవత్సరాలు దాటినా కూడా కార్మికులు కనీస వేతనాలకు,ఉద్యోగ భద్రతను నోచుకోకపోవడం లేదన్నారు. వామపక్షాల పోరాట ఫలితంగా 2005లో వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వల్ల గ్రామీణ పేదలు,వ్యవసాయ కార్మికుల జీవితల్లో వెలుగులు వస్థే, ప్రధాని మోడీ నేడు ఉపాధి హామీ పనులను రద్దు చేసి పేదల కడుపులు మద్చే పని చేస్తున్నారన్నారు.కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా జాతీయ విత్తన బిల్లును తీసుకువచ్చి విత్తన రంగాన్ని బహుళజాతి కంపెనీలకు అప్పగించే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. విద్యుత్ సవరణ చట్టం ద్వారా స్మార్ట్ మీటర్లు అమలు చేసి ముందస్తుగా బిల్లులు వసూలు చేయడం, ఉచిత విద్యుత్‌ను భవిష్యత్తులో నిలిపివేసే పరిస్థితులు తీసుకురావడం జరుగుతోందని,విద్యుత్ బిల్లులను తెచ్చి కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో వంద శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించడం, బ్యాంకింగ్ మరియు ఇన్సూరెన్స్ రంగాలను బహుళజాతి కంపెనీలకు అప్పగించడం అన్యాయమని,ఉద్యోగ,కార్మిక హక్కుల పరిరక్షణ కోసం సిఐ టియు నిరంతరం పోరాటం కొనసాగిస్తుందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జి. ప్రకాష్, ఉద్యోగ సంఘాల నాయకులు, రంగు రాజేశం, పెన్షనర్స్ సంఘం జిల్లా అధ్యక్షులు ప్రభాకర్,, నాయకులు కుమారస్వామి,జెల్లలోద్దిన్, కొమ్ముల బాపు,హన్మత రెడ్డి,మెడికల్ రిఫ్స్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు సాగర్ రెడ్డి,నాయకులు సంతోష్,రామకృష్ణ, రైస్ మిల్ యూనియన్ నాయకులు టి.చిన్నయ్య జిల్లా కార్యదర్శి, సురేందర్,మొగిలి,శంకర్,బ్యాంక్ ఉద్యోగుల సంఘం నాయకులు వసంత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, విష్ణు,సురేష్ నాయకులు, అంగన్వాడీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్నం పద్మ వతి, నాయకులు సరిత,విజయ లక్ష్మి,సింగరేణి యూనియన్ నాయకులు కస్తూరి చంద్ర శేఖర్,గూళ్ల బాలాజీ.డి వై ఎఫ్ వై నాయకులు కె. ప్రేమ్ కుమార్,వివిధ సంఘాల నాయకులు రాకేష్, మహేందర్, రమేష్, వెంకటేష్ ,నగేష్, రాజలింగు, చంద్రయ్య,మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## ఎక్లాశ్ఖాన్‌పేట తండా నూతన గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పనుల ప్రారంభం

నడిగూడెం ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక)



ఎక్లాశ్ఖాన్‌పేట తండా నూతన గ్రామ పంచాయతీ పరిధిలో నేడు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టనున్న అభివృద్ధి పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫీఈవో శ్రీ మల్సూర్ నాయక్ గారు, ఇూూూ గారు, ఎక్లాశ్ఖాన్‌పేట తండా నూతన గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీమతి ధారావత్ వరలక్ష్మి వెంకట రమణ గారు, ఉపసర్పంచ్ శ్రీమతి బానోతు ప్రమిల గారు, వార్డు సభ్యుడు శ్రీ ధారావత్ అమ్రు గారు, పంచాయతీ కార్యదర్శి శ్రీ శోభన్ వర్మ గారు, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీ వీరాంజనేయులు గారు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ:

ఎక్లాశ్ఖాన్‌పేట తండా నూతన గ్రామ పంచాయతీ ద్వారా స్థానికంగా పనులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. ప్రతి ఆర్థిక సంవత్సరంలో 100 రోజుల ఉపాధిని 125 రోజులకు పెంపు చేయడం జరిగిందని వెల్లడించారు. మహిళలు మరియు పురుషులకు సమాన వేతనం చెల్లించడం ఈ పథకంలోని ముఖ్య లక్షణమని తెలిపారు. ఉపాధి పొందిన కార్మికులకు వేతనాలు 60 రోజులలోపుగా పారదర్శకంగా నేరుగా బ్యాంక్/పోస్ట్ ఆఫీస్ ఖాతాల్లో జమ చేయబడతాయని పేర్కొన్నారు.పని కోరిన వారికి జాబ్ కార్డు ఆధారంగా ఉపాధి కల్పించబడుతుందని తెలిపారు. పని ఇవ్వలేని పరిస్థితిలో నిరుద్యోగ భృతి చెల్లించే విధానం కూడా అమల్లో ఉందని వివరించారు. పథకం అమలు పారదర్శకంగా కొనసాగేందుకు సోషల్ ఆడిట్ నిర్వహించబడుతుందని తెలిపారు. గ్రామ అభివృద్ధి, నీటి సంరక్షణ, చెరువుల మరమ్మతులు, మట్టి పనులు, వన సంరక్షణ తదితర అభివృద్ధి కార్యక్రమాలు ఈ పథకం కింద చేపట్టబడతాయని అధికారులు పేర్కొన్నారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామాభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

# గ్రామ స్వరాజ్ ఎన్జీవో ఆధ్వర్యంలో మహిళలకు టైలరింగ్ శిక్షణ

తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 12 ఫిబ్రవరి 2026



గ్రామ స్వరాజ్ ఎన్జీవో ఆధ్వర్యంలో మహిళలకు టైలరింగ్ శిక్షణ పదహైదు రోజుల నుండి ఇవ్వడం జరుగుతుందని జిల్లా ఇన్చార్జి శ్రీ విజయలక్ష్మి తెలిపారు. శ్రీరంగాపూర్ మండల్ లో రెండు గ్రామాల్లో శిక్షణ కార్యక్రమం నడుస్తున్నట్లు వారు తెలిపారు. నాగరాల ఫస్ట్ సెంటర్ నందు కంబాల పూర్ లో నేర్పించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈశిక్షణ లో నాగరాల ఫస్ట్ సెంటర్లో 23మంది కంబల్లాపూర్‌లో 17 మంది మహిళలు హాజరవుతున్నారని వారు తెలిపారు. వీరందరికీ కుట్టు మిషన్లు కూడా రావడం జరిగింది అన్నారు. ఇప్పటివరకు టైలరింగ్ పనిలో కటింగ్ నేర్పించడం జరిగింది. బుధవారం నుండి స్టిచ్చింగ్ నేర్పించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం 30 రోజులపాటు నడుస్తుంది అని వారు తెలిపారు. శిక్షణ అనంతరం వీరికి సర్టిఫికెట్ కూడా జారీ చేస్తున్నట్లు వారు తెలిపారు. నైపుణ్యం కనబరిచిన వారికి ఉపాధి కూడా చూయించడం జరుగుతుంది అని తెలిపారు. శిక్షణలో కోచర్ మాధవి తోపాటు రాజేశ్వరి, యశోద కవిత లక్ష్మీ దేవమ్మ జట్టి సుధా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సంగమేశ్వర ఆలయంలో వైభవంగా శివరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**- రుద్రాభిషేకాలు, శివ మహత్యం ప్రవచనాలు, భజన కార్యక్రమాలతో భక్తుల సందడి**

**సదాశివపేట, ఫిబ్రవరి 12, (తెలంగాణ పత్రిక)**




పట్టణ పరిధిలోని స్థానిక శ్రీ సంగమేశ్వర మందిరంలో మహాశివరాత్రి ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ భజన భక్త బృందం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12 (గురువారం) నుంచి 15వ తేదీ మహాశివరాత్రి వరకు ప్రతిరోజూ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ పూజారులు జి. మోహన్ రావు, బి.ఎన్. శంకరరావు, బి.ఎన్. నారాయణరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ రుద్రాభిషేకం, హారతులు నిర్వహించి, పాల్గొనే భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. గురువారం సాయంత్రం 5.30 నుంచి 7.00 గంటల వరకు కీర్తిశేషులు బ్రహ్మశ్రీ పాండురంగారావు రామదాసు ఆశీస్సులతో, బ్రహ్మశ్రీ లక్ష్మీనారాయణ పురాణ పండిత్ (టీటీడీ, సంగారెడ్డి) గారి ద్వారా శివ మహత్యం ప్రవచనం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా రాత్రి 9.00 నుంచి 12.00 గంటల వరకు బ్రహ్మశ్రీ మోహన్ రావు ఆధ్వర్యంలో భజన కార్యక్రమం ఘనంగా జరుగుతుందని తెలిపారు. శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయాన్ని రంగురంగుల అలంకరణలు,విద్యుత్ దీపాలతో సుందరంగా ముస్తాబు చేయడం జరిగిందన్నారు. ఈ పవిత్ర ధార్మికోత్సవాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీ సంగమేశ్వర స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాల పై కన్నెర్ర

**- కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజావ్యతిరేక ప్రభుత్వం.**
**- కార్పొరేట్ సంస్థల బడా పెట్టుబడిదారుల సంక్షేమం కోరే కేంద్ర ప్రభుత్వం.**
**- నేడు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సదాశివపేటలో జయప్రదం.**
**- సదాశివపేట పారిశ్రామిక ప్రాంతంలో వివిధ పరిశ్రమల ముందు కార్మికుల ఆందోళన.**
**- సదాశివపేట పట్టణంలో ర్యాలీ రాస్తారోకో**
**- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్**

**సదాశివపేట, ఫిబ్రవరి 12, (తెలంగాణ పత్రిక)**




ప్రజల కష్టార్జితమైన దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు మేలు చేసేలా మోడీ ప్రభుత్వం ధారాదత్తం చేస్తోంది. అని కార్మిక హక్కులను పెట్టుబడుదారులకు చుట్టాలుగా తయారుచేసి పెట్టుబడుదారుల కార్పొరేట్ సంస్థల సంక్షేమం కోసమే ఈ ప్రభుత్వం పని చేస్తుందని. కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక ప్రభుత్వమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ అన్నారు.. ఈరోజు సార్వత్రిక సమ్మెలో భాగంగా సదాశివపేట పారిశ్రామిక ప్రాంతంలో ఉదయం 5 గంటల నుండి ఎంఆర్ఎఫ్ ,పెబ్ పెన్నారు , బ్లూ క్రాఫ్ట్ ఆగ్రో ప్రైవేట్ పరిశ్రమల ముందు ఆందోళన నిర్వహించడం జరిగింది. సదాశివపేట పట్టణంలో అంబేద్కర్ విగ్రహం నుండి స్థానిక బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి బస్టాండ్ దగ్గర రాస్తారోకో మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేసి, 4 లేబర్ కోడ్ల పేరుతో కార్మికుల మెడకు ఉరితాళ్లు బిగిస్తున్నారు. సామాన్య ప్రజలను విస్మరించి, కేవలం సంపన్నుల ప్రయోజనాల కోసమే కేంద్రం నిర్ణయాలు తీసుకుంటోంది. అని అన్నారుకేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకోవడానికి కార్మికులంతా ఏకం కావాలి.చట్టబద్ధంగా లభించాల్సిన సౌకర్యాలు అందనప్పుడు, శాంతియుత నిరసనలు మరియు సమ్మెలు కార్మికుల ఆయుధాలు. అని హైర్ అండ్ ఫైర్' అంటే"శ్రమ దోపిడీకి చట్టబద్ధత కల్పించడమే" అని ఆయన కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డార రేపు పొద్దున మన ఉద్యోగం ఉంటుందో లేదో తెలియని స్థితిలో కార్మికుడు నిరంతరం భయం భయంగా గడపాల్సి వస్తుంది.రోజుకు కూలి ప్రతి కార్మికుడికి 178 రూపాయలు చాలంటే కార్మికుడు ఎట్లా గౌరవ ప్రదంగా జీవిస్తాడు? ఉద్యోగం పోతుందనో, వేతనం తగ్గుతుందనో భయపడితే యజమాన్యాలు మరింత అణిచివేస్తాయి. మరణానికైనా సిద్ధపడితే పోరాటం విజయవంతం.

"రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది - గిట్టుబాటు ధర రైతు హక్కు!"

అంబానీ, అదానీ వంటి కార్పొరేట్ శక్తులకు వ్యవసాయాన్ని కట్టబెట్టేలా విధానాలు రూపొందిస్తున్నారు. "దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెతోనైనా మోడీ ప్రభుత్వం కళ్ళు తెరిచి కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి. అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఎఫ్ యూనియన్ నాయకులు నర్సింలు రాజు కృష్ణమూర్తి ఎండి హాజీ మనోహర్ వెంకటేష్.జూవవి విన్నర్ పరిశ్రమ యూనియన్ నాయకులు శ్రీనివాస్ మల్లేశం మూర్తి నాగరాజు రవి బ్లూ క్రాఫ్ట్ ఆగ్రో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శ్రీనివాస్ జనార్ధన్. రాష్ట్రవ్యాప్త రంగాల కార్మికులు యాదమ్మ రుక్కమ్మ శశికళ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో విద్య వ్యవస్థను బలోపేతం చెయ్యాలి

**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్**

**సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక):**




ప్రభుత్వ పాఠశాలలో విద్య వ్యవస్థను బలోపేతం చెయ్యాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలుర)లో ప్రభుత్వ పాఠశాలలో విద్య వ్యవస్థను బలోపేతం చేయడానికై అన్ని మండల విద్యాశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ కె హైమావతి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్య వ్యవస్థను బలోపేతం చెయ్యాలని ఈ విద్య సంవత్సరంలో వచ్చే ఫలితాల ఆధారంగానే విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరతారని ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ ఒక ప్రణాళిక రూపొందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి ను ఆదేశించారు. రాబోయే 10 వ తరగతి విద్యార్థులను బాగా చదివించాలని... 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. ప్రత్యేక తరగతులు మరియు స్టడీ హవర్ లో విద్యార్థులకు దగ్గరుండి సబ్జెక్ట్ గూర్చి అవగాహన మరియు సులభంగా ఎలా చదవాలో మెలకువలు నేర్పించాలని తెలిపారు. చదువులో వెనకబడిన విద్యార్థుల పై ఎక్కువ శ్రద్ధ తీసుకుని చదివించాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకం మెనూ తప్పనిసరిగా పాటించాలని విద్యార్థుల హాజరు ప్రకారం అందరికీ సరిపోయే విధంగా వండి రుచికరంగా వండి విద్యార్థులకు భోజనం పెట్టాలని ఆదేశించారు. కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో సైతం మెను పాటించాలని, కొలత ప్రకారం అన్నం, కూరగాయలు చెయ్యాలని ఆదేశించారు. ఫ్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ వేగం పెంచాలని ఆదాయ, కుల జారీలో ఆలస్యం అవుతున్నందున విద్యార్థుల పత్రాలు వెంటనే జారీ చెయ్యాలని తహసిల్దార్ లను ఫోన్ ద్వారా ఆదేశించారు. మీ సేవ సెంటర్ లో కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలకు అదనపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని ఈ డి ఎం ఆనంద్ కి ఫోన్ ద్వారా ఆదేశించారు.

# విద్యుత్ సమస్యలు లేకుండా చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

**- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**
**- -నల్లబెల్లి మండలం కొండాపురం గ్రామంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం**

**నల్లబెల్లి ఫిబ్రవరి 12 తెలంగాణ పత్రిక**



నర్సంపేట నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు లేకుండా చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నల్లబెల్లి మండలం కొండాపురం గ్రామంలో నూతన 33/11 కేవీ సబ్ స్టేషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఈ సందర్భంగా మాట్లాడారు. 2.46కోట్లతో నిర్మించిన ఈ సబ్ స్టేషన్ నేడు ప్రారభించూకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ సబ్ స్టేషన్ ద్వారా కొండాపూర్, అసరవెల్లి, మురళీనగర్, గణేశనగర్ లో విద్యుత్ సరఫరా మరింత మెరుగు పడుతుందని అని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మెన్ పాలాయి శ్రీనివాస్,వైస్ చైర్మన్ హరిబాబు,నర్సంపేట విద్యుత్ డీఈఈ తిరుపతి, కన్స్ట్రక్షన్ డీఈఈ హార్జీ, నల్లబెల్లి తహసిల్దార్ కృష్ణ , కొండాపూర్ సర్పంచ్ లలిత సురేష్,ప్రజా ప్రతినిధులు మండల నాయకులు గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకుదెరువు కోసం వెళ్లి బలైపోయిన మహిళ

**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 12. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):**



మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం ముష్మి గ్రామానికి చెందిన వాంకుడోతు వినోద (భర్త సోమ్లా) దంపతులు కొంతకాలంగా హైదరాబాద్ లో వలస కూలీలుగా పని చేస్తున్నారు. సొంత ఊరిలో సరైన ఉపాధి లేక, వ్యవసాయం ఉన్నా, సాగునీరు, సరైన వనరులు లేక రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితి నెలకొంది. ఆ కుటుంబం పొట్ట చేతపట్టుకుని నగరానికి వలస వెళ్లారు. ఈ క్రమంలో ఒక ఐదు అంతస్తుల భవనంపై వినోద నీళ్లు పడుతుండగా (క్యూరింగ్ చేస్తూ) పైపును గట్టిగా లాగింది. ఆ వేగానికి అదుపు తప్పి ఒక్కసారిగా ఐదో అంతస్తు పైనుంచి కింద పడిపోయింది. తీవ్ర గాయాలు కాడంతో వినోద అక్కడికక్కడే మృతి చెందింది. కళ్ల ముందే భార్య ప్రాణాలు కోల్పోవడంతో భర్త సోమ్లా, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. వారి రోధనలకు చలించి పోయిన ముష్మి గ్రామ, తండవాసులందరూ కన్నీటి పర్యంతమయ్యారు.

## నూతన సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం



**ఇల్లంతకుంట, ఫిబ్రవరి 12 తెలంగాణ పత్రిక**

ఇల్లంతకుంట అనంతారం గ్రామంలో ఇటీవల ఎన్నికైన నూతన సర్పంచ్, వార్డు సభ్యులకు గౌడ సంఘం ఆధ్వర్యంలో గురువారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గౌడ సంఘం అధ్యక్షుడు వొల్లాల అంజయ్య గౌడ్ నేతృత్వంలో సంఘ సభ్యులు సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం గౌడ్, వార్డు సభ్యులు వొల్లాల లక్ష్మీ కృష్ణ కుమార్ గౌడ్, గోనపల్లి లావణ్య వెంకటేశం గౌడ్‌లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. గ్రామ ప్రజల మద్దతుతో బాధ్యతలు చేపట్టిన ప్రజాప్రతినిధులు అభివృద్ధి దిశగా కృషి చేయాలని సంఘ సభ్యులు ఆకాంక్షించారు. అనంతరం సర్పంచ్ రజిత వెంకటేశం మాట్లాడుతూ గ్రామంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన ప్రాధాన్యం ఇస్తూ, మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రాధాన్యతనిస్తామని తెలిపారు. ప్రతి వార్డులో సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తామని, ప్రజల విశ్వాసాన్ని పనితీరుతో నిలబెట్టుకుంటామని చెప్పారు. సన్మానం నిర్వహించిన గౌడ సంఘానికి సర్పంచ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

## కనీస భద్రతా సూచిక బోర్డులు లేని సీతారాం ప్రాజెక్ట్ కాలువ

**- ఊట్లపల్లి మల్కారం రహదారి పై ప్రమాదంగా మారిన కాలువ**



**అశ్వరావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 12, తెలంగాణ పత్రిక.**

అశ్వారావుపేట మండల పరిధిలోని ఉట్లపల్లిమల్కారం గ్రామాల మధ్యగా సాగుతున్న సీతారాం ప్రాజెక్ట్ కాలువ స్థానికులకు ప్రమాదకరంగా మారింది. కాలువ పక్కన కనీస భద్రతా సూచిక బోర్డులు లేకపోవడం, రక్షణ కంచెలు ఏర్పాటు చేయకపోవడంతో వాహనదారులు, పాదచారులు భయాందోళనకు గురవుతున్నారు. గ్రామస్థుల వివరాల ప్రకారం, కాలువ రహదారికి మధ్యలో ఉండటం వల్ల రాత్రివేళల్లో ప్రయాణం చేయడం ప్రమాదకరంగా మారింది. మలుపులు ఉన్న ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో ప్రమాదాలకు ఆస్కారం పెరుగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల విద్యార్థులు, రైతులు, కూలీలు ప్రతిరోజూ ఈ రహదారిని వినియోగిస్తున్నారని, చిన్నపాటి తప్పిదం జరిగినా కాలువలో పడే ప్రమాదం ఉందని చెబుతున్నారు. గతంలో చిన్నపాటి ప్రమాదాలు జరిగినప్పటికీ సంబంధిత అధికారులు శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. గ్రామ ప్రజలు వెంటనే కాలువ పక్కన రక్షణ కంచెలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతిచోటా స్పష్టమైన హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టర్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. రాత్రివేళల్లో వెలుగులు ఏర్పాటు చేస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అభిప్రాయపడుతున్నారు. సంబంధిత ప్రాజెక్ట్ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలనే ఆకాంక్ష వ్యక్తమవుతోంది.

## ప్రభుత్వ పాఠశాలలో ఉచిత కంటి పరీక్ష



భిక్కనూరు ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు పట్టణ కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్ష కేంద్రాన్ని మండల కంటి వైద్యాధికారి రవీందర్ పటేల్ ఆధ్వర్యంలో వైద్య బృందంతో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు,ఈ క్రమంలో డాక్టర్ పటేల్ మాట్లాడుతూ 'కళ్ళకు వెలుగు... జీవితానికి వెలుగు' కంటి దృష్టిని కాపాడే ఉద్దేశంతో ఉచిత శిబిరం అందరికి ఒక వరం లాంటిది,కంప్యూటర్ లేదా ఫోన్ స్క్రీన్ చూసేటప్పుడు ప్రతి 20 నిమిషాలకు కనీసం 20 సెకండ్ల పాటు 20 అడుగుల దూరంలో ఉన్న దేనినైనా చూడండి, ఇది ఎక్కువ సేపు స్క్రీన్ సమయం నుండి మీ కళ్ళపై ఒత్తిడిని తగ్గిస్తుంది అని విద్యార్థులకు తెలిపారు,కంటి వ్యాధుల పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయవద్దని చిన్న వయసులోనే దృష్టిలోపాలు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు, ముఖ్యంగా ఆహారంలో "విటమిన్ ఏ"ఉండే విధంగా ఆకుకూరలు,క్యారెట్ వంటి ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు,ఈ కార్యక్రమంలో డాక్టర్ సాధన,ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటరమణ,సిబ్బంది సతీష్,పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎలుగుబంటి వేషంలో పొన్నాలపల్లె సర్పంచ్ మహేష్

- కోతులను తరిమికొట్టేందుకు వినూత్న ఆలోచన
- కొంత ఉపశమనంలో గ్రామస్తులు

ఫిబ్రవరి 12 తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం పొన్నాల పల్లె గ్రామంలో కోతుల బెడదలతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కోతులు పంటలు ఇళ్లపై దాడులు పెరగడంతో పరిస్థితి ఆందోళనకరం గా మారింది ఈ సమస్యను గమనించిన గ్రామ సర్పంచ్ మహేష్ వినూత్న ఆలోచన చేసి ముందుకు వెళ్లారు స్వయంగా ఎలుగుబంటి వేషం ధరించి గ్రామ వీధుల్లో తిరుగుతూ కోతులను తరిమికొట్టే ప్రయత్నం చేశారు ఈ చర్యతో కోతులు భయపడి గ్రామం నుండి పారిపోవడంతో గ్రామానికి తాత్కాలిక ఉపశమనం లభించింది గత కొంతకాలంగా కోతుల కారణంగా పంటలకు తీవ్ర నష్టం జరుగుతుండడంతో పాటు పిల్లలు వృద్ధులు బయటకు రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొన్నది సర్పంచ్ కోతుల నుండి ఉపశమనం కోసం చూపిన ప్రత్యేక చొరవను స్థానికులు అభినందిస్తూ కోతుల సమస్య శాశ్వత పరిష్కారం కోసం సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు గ్రామ సంక్షేమం కోసం సర్పంచ్ మహేష్ చేసిన వినూత్న ప్రయత్నం మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

## 2 వ డివిజన్ టిడిపి పార్టీ స్థలం ఆక్రమణ కు పెద్ద ఎత్తున గుమ్మిగూడిన టిడిపి శ్రేణులు

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 12 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో



ఖమ్మం నగరం లోని 2వ డివిజన్ (పాండురంగ పురం) వద్ద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1999 సంవత్సరంలో తెలుగుదేశంపార్టీ ప్రభుత్వం హయాంలో 150 ఎకరాల కు ఇండ్లు లేనివారికి ఇండ్ల స్థలాలు ఇవ్వడం జరిగింది, అదే క్రమం లో పార్టీ కార్యాలయానికి 85 గజాల స్థలం అప్పటి ఖమ్మం MRO కేటాయించారు, జిల్లా నాయకులు స్థానిక నాయకులు ఆ స్థలం లో టీడీపీ దిమ్మె కట్టించి జెండా ఎగరవేశారు, అప్పటి నుంచి పార్టీ అధీనంలో ఉన్న స్థలం కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు దొంగ పట్టా సృష్టించి పార్టీ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణం చేయాలని ప్రయత్నించగా స్థానికులు వారితో వాగ్వాదానికి దిగి టిడిపి పార్టీ కార్యాలయానికి తెలియజేశారు, విషయం తెలుసుకున్న వెంటనే జిల్లా నాయకులు కేతినేని హరీష్ చంద్ర, గుత్తా సీతయ్య, వాసిరెడ్డి భాస్కరరావు, వనమా వాసు, వడ్డేం విజయ్, హుటా హుటిన కబ్జా కాబడిన స్థలం వద్దకు చేరుకొని నిరసన తెలియజేసి జెసిబి ద్వారా స్థలాన్ని శుభ్రపరిచి పార్టీ జెండా పాతి స్థలం స్వాధీనపరచుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో 2వ డివిజన్ అధ్యక్ష కార్యదర్శి కృష్ణమాచారి, యల్లంకి నరసింహారావు, పోట్ల నాగేశ్వరావు, మండడపు సుధాకర్, మహిళ నాయకురాలు వేగినాటి ఉమ, తాడిశెట్టి స్వాతి, అనితా,మంగమ్మ, పావని,లావణ్య, ఝాన్సీ, నాయకులు చంద్ర రవి, పెనుగొండ ఉపేందర్, గుండెపిన్ని నాగేశ్వరరావు, కన్నెటి పృధ్వీ, నాగండ్ల లక్ష్మణ్, కొలికొండ మురళి, చింతనిప్పు నాగేశ్వరరావు, గుడిపూడి నాగేశ్వరరావు,ఎర్నం జేమ్స్,చావా నరేందర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నిద్రలో...నిఘానేత్రాలు..

- సంవత్సరాల నుండి సీసీ కెమెరాలను పట్టించుకునే దిక్కులేరు.?
- గతంలో గ్రామస్తులు, కులసంఘాల సహకారంతో ఏర్పాటు.
- నిఘా నేత్రాలను నేటి పాలకవర్గం చొరవతో ఏర్పాటు చేస్తారా...అని ఎదురుచూస్తున్న గ్రామస్థులు.

దుబ్బాక, ఫిబ్రవరి12 (తెలంగాణ పత్రిక):



ఎక్కడ ఏం జరిగినా చీమ చీటుక్కుమన్న...సీసీ కెమెరాలు ఉంటే ఇట్టే తెలిసిపోతుంది కానీ దుబ్బాక మండలం రాజక్కపేట గ్రామంలో ఉన్న సిసి కెమెరాలు మాత్రం దాదాపు మూడు సంవత్సరాల నుండి పనిచేయడం లేదు సీసీ కెమెరాలపై తెలంగాణ పత్రిక ప్రత్యేక కథనం నేటి ఆధునిక కాలంలో గ్రామాలలో, జన సంచారం ఉన్న ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఉంటే "ఒక్క కెమెరా 100 మంది పోలీస్" లతో సమానం అన్నట్టుగా పోలీస్ శాఖ వారు అవగాహన కల్పిస్తుంటారు. రాజక్కపేట, మధిర గ్రామం ఎల్లాపూర్ మొత్తం జనాభా 2312, పది వార్డులు ఉన్న ఈ గ్రామంలో 2018 సంవత్సరంలో కుల సంఘాలు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తుల సహకారంతో 12 సీసీ కెమెరాలను రాజక్కపేట గ్రామంలో అమర్చారు. సంవత్సరాల నుండి నిఘా...నేత్రాలు పూర్తిగా నిద్రలో ఉన్నాయి. నేటి వరకు వాటిని ఎవ్వరుకుడా పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

**అధికారుల నిర్లక్ష్యమా**

దాదాపు మూడు సంవత్సరాల నుండి నిఘా నేత్రాలు పని చెయ్యకపోవడం, అధికారులు చూడకపోవడమే దీనికి కారణమా అని ప్రజలు వాపోతున్నారు.

**ఊరికి దూరంగా ఎల్లాపూర్ మధిర గ్రామం**

ఇక్కడ ఎం జరిగినా ఎవ్వరికీ తెలియదు. ఈ మధిర గ్రామంలో ఒక్క సీసీ కెమెరా అమర్చిన...నాథుడే లేడు ఈ గ్రామం అంటే ఇంత నిర్లక్ష్యమా అంటూ ప్రజలు ఆశ్చర్యపోతున్నారు.

**నిఘా నేత్రాలు లేకపోవడంతోనే దొంగతనాలు**

గతంలో గ్రామానికి చెందిన ఓ రైతు ఎద్దును దొంగలు దొంగిలించారు. నిఘా నేత్రాలు లేకపోవడం వల్ల ఇలాంటీ దొంగతనాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరిగే అవకాశం ఉంది కాబట్టి గ్రామంలో నూతన సీసీ కెమెరాలను ఏర్పాటు చెయ్యాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

**వేచి చూడాలి ఎవరు స్పందిస్తారో**

ఇప్పటికైనా పోలీస్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాలక వర్గం ఎవరైనా స్పందించి ఏర్పాటు చేస్తారా వేచి చూడాలి.

# మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 12




భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన ఈ వివరాలను వెల్లడించారు. కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పాక్షికంగా, ఎన్నికల నియమావళి ప్రకారం నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. రేపు ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, మొత్తం రెండు రౌండ్లలో 60 టేబుళ్లపై ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి టేబుల్‌కు ఒక సూపర్వైజర్, ఒక అసిస్టెంట్, ఒక మైక్రో ఆబ్జర్వర్‌ను నియమించడంతో పాటు అవసరమైన రిజర్వ్ సిబ్బందిని కూడా సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. కౌంటింగ్ సిబ్బందికి ఎన్నికల నియమావళి, ఓట్ల లెక్కింపు విధానం, అనుసరించాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై సమగ్ర శిక్షణ అందించామని వివరించారు. ప్రతి దశలో రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేయాలని సూచించినట్లు తెలిపారు. ఎన్నికల అనంతరం స్ట్రాంగ్ రూమ్‌లను కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీల్ చేసి భద్రపరిచినట్లు తెలిపారు. కౌంటింగ్ ప్రారంభానికి ముందు అభ్యర్థులు లేదా వారి ఎన్నికల ఏజెంట్ల సమక్షంలోనే స్ట్రాంగ్ రూమ్‌లను తెరవనున్నట్లు పేర్కొన్నారు. కౌంటింగ్ ప్రక్రియ మొత్తం సీసీటీవీ పర్యవేక్షణలో నిర్వహించబడుతుందని, ప్రతి టేబుల్ వద్ద పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరా నిరంతరంగా ఉండేందుకు ప్రత్యామ్నాయ జనరేటర్ సౌకర్యం కల్పించామని, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలు, వైద్య సహాయం వంటి మౌలిక సదుపాయాలను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ.**

కౌంటింగ్ కేంద్రం వద్ద మూడు స్థాయిల భద్రతా వలయాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. అనుమతిపత్రాలు కలిగిన సిబ్బంది, అభ్యర్థులు, ఎన్నికల ఏజెంట్లు అధీకృత మీడియా ప్రతినిధులను మాత్రమే కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతిస్తామని స్పష్టం చేశారు. కేంద్ర పరిసర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక నిఘా బృందాలను మోహరించినట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రం పరిధిలో చట్టవ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయుటకు సెక్షన్ 163-బి అమలులో ఉంటుందని తెలిపారు. ఈ నిబంధనల ప్రకారం ఐదుగురికిపైగా వ్యక్తులు గుమికూడరాదని, అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వదంతులు, అసత్య ప్రచారాలు వ్యాప్తి చెందకుండా ప్రత్యేక సైబర్ నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా, నియమావళి ప్రకారం నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజలు సహకరించి ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ పరిశీలనలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, పాల్వంచ డిఎస్పి సతీష్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం

- ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



ముధోల్:12 ఫిబ్రవరి (తెలంగాణ పత్రిక)

ప్రజా సంక్షేమ ధ్యేయంగా మండలంలోని ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ శ్రీకారం చుట్టారు. గురువారం మండలంలోని కోటి 37 లక్షల నిధులతో గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేశారు. మండలంలోని రామ్ టెక్, మచ్కల్, ముద్గల్,సరస్వతి నగర్ బోరిగాం, చింతకుంట తండా గ్రామాల్లో మంజూరైన వివో బిల్డింగ్, అంగన్వాడి భవనాలు, సిసీ రోడ్ల నిర్మాణానికి మంజూరైన నిధులతో పనులను ఎమ్మెల్యే ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. అదేవిధంగా చింతకుంట గ్రామంలో పాఠశాల ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో అన్ని మౌలిక సదుపాయాలు సమకూరేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లవ కుమార్, ఎం పి ఓ చంద్రశేఖర్, సర్పంచ్ లు ఆత్మ స్వరూప్, కల్లెడ కిష్టయ్య, నాయకులు పట్టేపురం మోహన్ రెడ్డి, లక్ష్మీ నర్సగౌడ్, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు అధికారం ఇచ్చినా చేదు జ్ఞాపకాలే మిగిలాయి: కవిత

-మొదటిపేజీ తరువాయి

బాగ్ లింగంపల్లిలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జరిగిన ఉద్యమకారుల ఆత్మగౌరవ సభలో కవిత మాట్లాడుతూ... ఉద్యమ సోయి లేని రేవంత్ రెడ్డి సీఎం కావడం తెలంగాణ చేసుకున్న దౌర్భాగ్యమని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను రాబోయే బడ్జెట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక నెరవేర్చాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చకపోతే ఊరుకోబోమని హెచ్చరించారు. బీఆర్ఎస్‌కు అధికారం ఇచ్చినా చేదు జ్ఞాపకాలే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ కోదండరామ్, ఆకునూరి మురళి వంటివారు రేవంత్‌తో కలవడంతోనే తాము కాంగ్రెస్‌ను నమ్మామని... కానీ రెండున్నరేళ్లుగా ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడటం లేదని కవిత విమర్శించారు. బడ్జెట్ లో హామీలకు సంబంధించిన నిర్ణయాలు లేకపోతే కోదండరామ్ ను ప్రశ్నిస్తామని హెచ్చరించారు. త్వరలోనే కొత్త రాజకీయ పార్టీ పెడతామని కవిత ప్రకటించారు. అది పక్కా రాజకీయ పార్టీ కాదని, తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడే పార్టీ అని స్పష్టం చేశారు. సహనశీలత లేకపోవడం, అహంకారం కారణంగానే బీఆర్ఎస్ అధికారం కోల్పోయిందని, మంచితనం, భోళాతనం తెలంగాణ తత్వమని చెప్పారు. అవి కోల్పోతే మనల్ని మనం కోల్పోయినట్టేనని అన్నారు. ఉద్యమ కారులు, అమరవీరుల కుటుంబాల వైపే ధర్మం ఉందని, వారి కోసం పోరాటం చేస్తామని కవిత ప్రకటించారు. ప్రైవేట్ ఉద్యోగాల్లో తెలంగాణ బిడ్డలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. జయశంకర్ సార్ విగ్రహం కేబీఆర్ పార్క్‌లో లేదా ట్యాంక్ బండ్‌పై పెట్టాలని అప్పట్లో మున్సిపల్ శాఖ మంత్రిని ఎన్నోసార్లు అభ్యర్థించినా సాధ్యం కాలేదని అన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# జిల్లా స్థాయి చీఫ్ మినిస్టర్స్ కప్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి, ఫిబ్రవరి 12, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా స్థాయి చీఫ్ మినిస్టర్స్ కప్2025 టోర్నమెంట్ల 2వ ఎడిషన్ గురువారం ఇందిరాగాంధీ స్టేడియంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ , అదనపు కలెక్టర్ విక్టర్ లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడలు యువతలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. చీఫ్ మినిస్టర్స్ కప్ వంటి పోటీలు గ్రామీణ పట్టణ ప్రాంతాల యువతకు తమ ప్రతిభను చాటుకునే వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతిభావంతులైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించి, జిల్లాకు కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, క్రీడాకారులు అందుబాటులో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ క్రీడా విభాగాల్లో ఈ పోటీలు నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. ఈ సందర్భంగా ఈ క్రీడా పోటీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ మొదటగా కబడ్డీ ఆడుతూ పోటీలను



ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్రీడా అధికారులు వెంకటేశ్వర్లు గౌడ్, ఆర్డీవో వీణ, తహసిల్దార్ జనార్ధన్, పిడిమెప్మ, కోచ్,లు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి ముందు ధర్నా చేసిన ఏఐటియుసి

**కామారెడ్డి ,ఫిబ్రవరి 12, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కామారెడ్డి మున్సిపల్ వాటర్ సెక్షన్ ముందు కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి ముందు అదేవిధంగా కామారెడ్డి జిల్లాలో సివిల్ సప్లై హమాలీలు గోదాముల ముందు సమ్మెలో భాగంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం 29 చట్టాలను యధావిధిగా కొనసాగించాలని కొత్తగా తీసుకొచ్చిన నాలుగు కోడ్లను వెంటనే తొలగించాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అలాగే సుప్రీంకోర్టు జీవో ప్రకారం అనేసేవేతనం అమలు చేయాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాన్ని కార్మికుల కల్పించాలని అట్లాగే బ్యాంకింగ్ రావణ వైద్యము విద్య ఎల్ఐసి రైల్వే విద్యుత్ వాటిని కేంద్ర ప్రభుత్వము ప్రైవేటు కరణను ఆపాలని వారన్నారు పెరిగిన ధరలు అనుగుణంగా కార్మికులకు పని భద్రత కల్పించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులుఎల్ .దశరథ్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బాలరాజ్ ప్రభుత్వ ఆసుపత్రి కార్మిక నాయకులు. శ్రీనివాస్ రఫిక్ సునీత పద్మ




లావణ్య అనిత మమత ప్రవీణ్ రజిత బాల్రాజ్ సంగమేశ్వర్ లక్ష్మి కామారెడ్డి మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం లక్ష్మణ్ పట్టణ ప్రధాన కార్యదర్శి నర్సింగ్ రావు రాజిరెడ్డి రాజు సత్తయ్య మరియు కామారెడ్డి జిల్లా సివిల్ సప్లై హమాలీలు దేశవ్యాప్త సమ్మెలో పాల్గొన్నారు.

# వైభవంగా వశిష్ట విద్యాసంస్థల వార్షికోత్సవ

**కామారెడ్డి, ఫిబ్రవరి 12, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డిజిల్లా కేంద్రంలోని లక్ష్మీదేవి గార్డెన్లో నేడు వశిష్ట విద్యాసంస్థల 23వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ యూనివర్సిటీ పరీక్షల విభాగం అధిపతి ప్రొఫెసర్ సంపత్ కుమార్ పాల్గొని విద్యార్థులు చక్కగా చదువుకొని, కళాశాలలో ఉన్న అన్ని సదుపాయాలను ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కళాశాలల సీ.ఈ.వో ఆర్. హరిస్మరన్ రెడ్డి మాట్లాడుతూ విద్యతోపాటు నైపుణ్యాలు నేర్చుకొని చక్కటి ఉద్యోగాలను సాధించాలని కోరారు. విద్యార్థులు రకరకాల సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని ఆట, పాటలతో అలరించారు. కళాశాల నిర్వహించిన సాంస్కృతిక ఆటలు పోటీలలో విజయాలు సాధించిన విద్యార్థులకు, కళాశాల టాపర్లకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాలల డైరెక్టర్లు ఏ. జనార్దన్ రెడ్డి, బి. బాలాజీ రావు, రాజేశ్వరరావు, శ్రీనివాస్, బి శేషారావు, వశిష్ట డిగ్రీ & పీజీ కళాశాలల ప్రిన్సిపల్ డాక్టర్ అనిల్ రెడ్డి, వశిష్ట




జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.రాజు, ఉపన్యాసకులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# సెక్రటరీలు బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలి: ఎంపీడీవో వెంకటేశ్వరరావు

**తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 12.**

పినపాక మండల పరిధిలో గ్రామపంచాయతీ సెక్రటరీలు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) వెంకటేశ్వర రావు ఆదేశించారు. ఈ మేరకు ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు.సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ, గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు, అభివృద్ధి పనుల పర్యవేక్షణ వంటి అంశాల పై సెక్రటరీలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అమలు కావాలంటే గ్రామ స్థాయిలో సమర్థమైన పర్యవేక్షణ అవసరమని తెలిపారు. గ్రామ సభలను క్రమం తప్పకుండా నిర్వహించి, ప్రజల సమస్యలను నమోదు చేసి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రికార్డుల నిర్వహణ,పన్నుల వసూలు, అభివృద్ధి నిధుల వినియోగం వంటి విషయాల్లో నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించారు. గ్రామాల్లో జరుగుతున్న పనుల పై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, ప్రజలకు ఇబ్బందులు



కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో స్పష్టం చేశారు. సమావేశంలో గ్రామపంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# కష్టపడి ఇష్టంతో చదివితేనే ఉత్తమ ఫలితాలు వస్తాయి





**– నాలాచెరువు రమేష్ గౌడ్**

**వెల్దుర్తి మండల ప్రతినిధి, ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక):**

గురువారం పదవ తరగతి విద్యార్థులకు నాలాచెరువు రమేష్ గౌడ్ రోల్ మోడల్ ప్రేరణ తరగతులు చెప్పించడం జరిగింది. పదవ తరగతి విద్యార్థులకు నాలాచెరువు రమేష్ గౌడ్ యెల్దుర్తి ఒక మంచి రోల్ మోడల్. ఆయన కష్టపడి చదివి, పట్టుదలతో జీవితంలో ఎదిగిన వ్యక్తి. విద్యకు ఇచ్చే ప్రాధాన్యత, క్రమశిక్షణ, మంచి విలువలు ఆయనను ప్రత్యేకంగా నిలబెడతాయి. ఎలాంటి కష్టాలు వచ్చినా వెనుకడుగు వేయకుండా ముందుకు సాగిన తత్వం విద్యార్థులకు ఆదర్శం. అందుకే పదవ తరగతి విద్యార్థులు ఆయనను రోల్ మోడల్‌గా తీసుకుని, కష్టపడి చదివి తమ లక్ష్యాలను సాధించాలి అని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య తెలియజేశారు. రమేష్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నందున ఒత్తిడికి లోను కాకుండా, భయాందోళనలకు గురి కాకుండా పరీక్షలు రాయాలని తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, చార్లెస్, అమూల్య, జయసుధ, పద్మజ, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాలికలకు మార్షల్ ఆర్ట్స్ శిక్షణ

**ఇల్లంతకుంట, ఫిబ్రవరి 12 తెలంగాణ పత్రిక**



ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికల కోసం మార్షల్ ఆర్ట్స్ శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభిం చారు. గర్ల్ చైల్డ్ ఎంపవర్‌మెంట్‌లో భాగంగా చేపట్టిన ఈ శిక్షణ ద్వారా బాలికల్లో ఆత్మవిశ్వాసం, ధైర్యం పెంపొందించడమే లక్ష్యమని ప్రధానోపాధ్యా యురాలు మేకల పావని తెలిపారు.ప్రస్తుత పరిస్థితుల్లో బాలికలు స్వీయ రక్షణలో నైపుణ్యాలు అలవరచుకోవడం అవసరమని, క్రమశిక్షణతో శిక్షణ తీసుకుంటే భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందని ఆమె పేర్కొన్నారు. పాఠశాలలో క్రమం తప్పకుండా శిక్షణ తరగతులు నిర్వహించి విద్యార్థినులకు ప్రాథమిక కరాటే పాఠాలు బోధించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ ఎల్. దేవరాజ్ శిక్షణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు,

# ఈ నెల 18న జాబ్ మేళా నిర్వహణ.

**– జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్**



**పెద్దపల్లి , ప్రతినిధి ఫిబ్రవరి 12 ( తెలంగాణ పత్రిక )**

నెల 18నజాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు టాటా మోటార్స్ & హుండాయ్ కంపెనీల్లో 40 సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, పెద్దపల్లి, రామగుండం, కరీం నగర్ ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, ఈ ఉద్యోగాల కొరకు విద్యార్హతలు ఐటిఐ, డిప్లమా, ఎలక్ట్రికల్, మెకానికల్, ఏదైనా డిగ్రీ అర్హత, వయస్సు 19 సంవత్సరాల నుండి 25 సంవత్సరాలు ఉన్న నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని, ఆసక్తి గలవారు ఫిబ్రవరి 18న బుధవారం రోజు ఉదయం 11 గంటల నుంచి సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థు రూమ్ నెంబర్. 233 వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8985336947, 8121262441 ఫోన్ నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఉపాధికల్పనాధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# వివిధ శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ




**అశ్వారావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 12, తెలంగాణ పత్రిక.**

అశ్వారావుపేట నియోజకవర్గంలో గురువారం నిర్వహించిన పలు శుభకార్యాలలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. మండలంలోని అచ్యుతాపురం గ్రామం పోలమాంబ దేవాలయంలో పాకిరం వారి పుట్టినరోజు వేడుకలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దమ్మపేట మండలం దురదపాడు గ్రామంలో తాటి వారి ఓణీల వేడుకలో పాల్గొని కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు.

# కామారెడ్డి బృందావన కాలనీలో చోరీ

**కామారెడ్డి ,ఫిబ్రవరి 12, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)**



కామారెడ్డి పట్టణంలోని బృందావన కాలనీలో భారీ చోరీఇంటికి వేసిన తాళాలు పగలగొట్టి అందులోకి చొరబడి 16 తులాల బంగారు ఆభరణాలతో పాటు వెండి ఆభరణాలు, నగదును దోచుకెళ్లిన సంఘటన కామారెడ్డి జిల్లా కేంద్రంలోని బృందావన్ కాలనీలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. బాధిత కుటుంబీకులతో పాటు స్థానికులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కామారెడ్డి బృందావన్ కాలనీలో నివాసం ఉండే ప్రభుత్వ ఉపాధ్యాయురాలు శ్రీరేఖ బుధవారం రాత్రి ఇంటికి తాళం వేసి తన తల్లి నివాసముండే దేవునిపల్లికి వెళ్ళింది. గురువారం ఉదయం శ్రీరేఖ ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయి. దీంతో ఇంట్లోకి వెళ్లి చూడగాఇంట్లో సామాన్లు చిందరవందరగా పడి ఉన్నాయి. అలాగే బీరువాను పగులగొట్టి అందులో ఉన్న 16 తులాల బంగారం, 3 తులాల వెండి, 3 వేల రూపాయల నగదును దొంగలు అపహరించుకు వెళ్లారని పోలీసులకు సమాచారం అందజేసింది. దీంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. అలాగే ఇంటి చుట్టు ప్రక్కల అమర్చిన సిసి పుటేజ్లను పోలీసులు పరిశీలిస్తున్నారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్

- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



అబ్దుల్లాపూర్ మెట్ ఫిబ్రవరి 12 ( తెలంగాణ పత్రిక):

ఆడపడుచులకు అండగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ఉన్నదని ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి అన్నారు.గురువారం అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలోని శివ గార్డెన్ లో 225 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఆడపిల్ల పెళ్లిలకు మేమున్నామని భరోసా ఇస్తూ ప్రభుత్వం పేదింటి అడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.అందరికీ సమాన న్యాయం చేయడం, నిరుపేదల కుటుంబాలు వెలుగులు నింపడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ముందుకు పోతున్నదని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం విద్య,వైద్యం,సంక్షేమం అభివృద్ధి పై దృష్టి సారించినట్లు తెలిపారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారు. మహిళలు ఈ డబ్బులను వృథా చేయకుండా అవసరానికి వినియోగించుకోవలన్నారు.ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్,ఎమ్మార్వో సుదర్శన్ రెడ్డి,ఎంపీడీవో శ్రీవాణి,వివిధ గ్రామాల సర్పంచులు,మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కేవైసీ సురక్షితమైన బ్యాంకింగ్ కు మీ మొదటి అడుగు



కామారెడ్డి ,ఫిబ్రవరి 12, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఇండియా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫిబ్రవరి 9 నుండి ఫిబ్రవరి 13 వరకు కేవైసీ - సురక్షితమైన బ్యాంకింగ్‌కు మీ మొదటి అడుగు“ అనే థీమ్‌తో 2026 ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాన్ని నిర్వహిస్తోంది. అందులో భాగంగా గురువారం కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ థీమ్‌కు అనుగుణంగా, ఎఫ్ ఎల్ డబ్ల్యు2026 దృష్టి మీ కస్టమర్‌ను తెలుసుకోండి అవసరాలు, సెంట్రల్ కేవైసీ రిజిస్ట్రీ , నవీకరించబడిన కేవైసీని నిర్వహించడం యొక్క ప్రాముఖ్యత, ఖాతా పరిశుభ్రత మరియు క్రమశిక్షణ కేవై సి-సంబంధిత మోసాలు మరియు ఖాతాల దుర్వినియోగం, డబ్బు మ్యూలింగ్‌తో సహా జాగ్రత్త గురించి ప్రజలకు అవగాహన పెంచడం పై ఉంటుంది. దీనికి సంబంధించి మేము దోమకొండ పట్టణంలో కేవైసీ, ఆర్ ఈ కేవైసీని నవీకరించమని నినాదాలు చేస్తూ వాక్‌టన్ నిర్వహించాము. ఈ వాక్‌టన్‌లో చంద్రశేఖర్ ఎల్ఎండి, దోమకొండ సర్పంచి ఐరేని నర్సయ్య, దోమకొండ ఎంపీ ఓరవికుమార్, దోమకొండ మాజీ జడ్పీటీసీ తీగల తిర్మల్ గౌడ్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మధు, మేనేజర్ ఎన్ డి సి సి బి, మేనేజర్ కెనరా బ్యాంక్ ఇతరులు పాల్గొన్నారు.

## రక్తదానం ఒక నిండు ప్రాణాన్ని కాపాడుతుంది

- మెగా రక్తదాన శిబిరం



ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక)

ఖమ్మం నగరం: డిఆర్ఎస్ డిగ్రీ కళాశాల ఖమ్మం మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ (రక్తదాన శిబిరం) నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ టి. నాగేశ్వరరావు మాట్లాడుతూ రక్తదానశీ ప్రాణదానంతో సమానమని ప్రతి ఒక్కరు కూడా రక్తదానంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఖమ్మం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్, ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జ్ రక్తదానంపై వాలంటీర్లకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో 50 మంది వాలంటరీగా బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది. ఎన్ సిసి సుబేదార్ మేజర్ బహదూర్ పున్ ఈ కార్యక్రమంలో పాల్గొని రక్త దానం చేశారు. జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో పాల్గొని వాలంటీర్లు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్ పర్సన్ వి. శోభా రెడ్డి, కళాశాల కరస్పాండెంట్ వి.మోహన్ రెడ్డి, రెడ్ క్రాస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీ చంద్రమోహన్, ప్రిన్సిపాల్ టి.నాగేశ్వరరావు, ఏ.వో వెంకటకృష్ణ, ఎన్ఎస్ ఎస్ పి.ఓ, లు పి. భాస్కర్ రెడ్డి, ఎం. యాదగిరి, ఎన్ సిసి, సి.టి.ఓ విజయ్ కుమార్ మరియు అధ్యాపక అధ్యాపక ఇతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాళ్ళందరినీ కూడా అభినందించారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వెల్దుర్తి బంద్

- సిఐటియు మండల కార్యదర్శి గౌరీ

వెల్దుర్తిమండల ప్రతినిధి,ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక):

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు నూతన లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉమ్మడి మాసాయిపేట వెల్దుర్తి మండలాల్లో సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిరసన సిఐటి యు మండల కార్యదర్శి గౌరీ ఆధ్వర్యంలో గురువారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అమాలి. గ్రామపంచాయతీ. రెవెన్యూ. కార్మికులు పాల్గొని వ్యాపార వాణిజ్య దుకాణాలు బంద చేయించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తూ అక్కడే బయటనుంచి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గౌరీ మాట్లాడారు. కార్మికుల హక్కులను హరించే విధంగా ఉన్న లేబర్ కోడ్లను అమ్మలోనికి వస్తే ఉద్యోగ భద్రతకు తీవ్రమైన ముప్పు ఏర్పడుతుందని అన్నారు. కార్మిక వర్గం జీవనోపాధి దెబ్బతింటుందని తెలిపారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం సిఐటియు ముందుండి పోరాటాలు చేస్తుందన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాయడమే కాక రాష్ట్రాల హక్కులను హరిస్తూ చట్టాలను చేసిందని అన్నారు. ఒక వైపు ప్రజా సంక్షేమం వల్లిస్తూనే కార్పొరేట్ సంస్థలకు రాయితీలు



అందజేస్తుందని అన్నారు. వికసిత్తు భారత్, జి రామ్ జి చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని వామపక్షా లు పోరాటాలు చేస్తున్నాయని అన్నారు. కార్పొరేట్ అనుకూల జాతీయ విత్తన బిల్లును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను ఎండగడతనికే బంద్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హమాలి కార్మికులు పంచాయతీ కార్మికులు రెవెన్యూ కార్మికులు పాల్గొన్నారు.

## సురభి మెడికల్ కాలేజీ అక్రమ నిర్మాణాల పై హైకోర్టు సీరియస్

- పనులు తక్షణమే నిలిపివేయాలని 'స్టేటస్ కో' ఉత్తర్వులు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక):

సిద్ధిపేట జిల్లా మిట్టపల్లి గ్రామంలోని సురభి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (సురభి హాస్పిటల్) చేపట్టిన భారీ అక్రమ కట్టడాలపై తెలంగాణ హైకోర్టు తీవ్రస్థాయిలో స్పందించింది. మున్సిపాలిటీ మరియు టౌన్ ప్లానింగ్ విభాగాల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా సుమారు 21ఎకరాల విస్తీర్ణంలో చేపట్టిన అనధికార నిర్మాణాల పై న్యాయస్థానం అసహనం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం 'స్టేటస్ కో' ఉత్తర్వులు జారీ చేసిందని సిద్ధిపేట జిల్లాకు చెందిన సామాజిక కార్యకర్త గాదగొని చక్రధర్ గౌడ్ తెలిపారు. పక్కా ఆధారాలతో దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను న్యాయ మూర్తి జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ విచారించారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న ఈ నిర్మాణాల పై వివరణ ఇవ్వాలని ఆదేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత ఉన్నతాధికారులకు కోర్టు షోకాజ్ నోటీసులు జారీ చేసిందని చెప్పారు. పిటిషనర్ తరఫున హైకోర్టులో వాదనలు వినిపించిన న్యాయవాది పల్లె వినోద్ కుమార్ రెడ్డి అనుమతులు లేకుండా ఆసుపత్రి యాజమాన్యం నిబంధనలను ఏ విధంగా ఉల్లంఘించిందో కోర్టుకు వివరించారని అధికారిక నోటీసులు ఉన్నప్పటికీ నిర్మాణాలు కొనసాగిం చడం పై ఆయన అభ్యంతరం వ్యక్తం చేస్తూ, తక్షణమే న్యాయస్థానం జోక్యం చేసుకోవాలని కోరగా వాదనలు విన్న న్యాయమూర్తి, కోర్టు తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు సురభి ఇన్‌స్టిట్యూట్ యాజమాన్యం ఎటువంటి కొత్త నిర్మాణాలు చేపట్టరాదని, ప్రస్తుతం కొనసాగుతున్న పనులను తక్షణమే నిలిపివేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ



చేశారని తెలిపారు. ఈ వ్యవహారం పై సమగ్ర నివేదిక సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ, తదుపరి విచారణను కోర్టు రెండు వారాలకు వాయిదా వేసిందన్నారు.

## నర్మాల కోలమద్ది గ్రామాలలో ఉజ్వల ఉచిత గ్యాస్ పంపిణీ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 12

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల కొలమద్ది గ్రామాలలో గ్రామ సర్పంచ్ తోపాటు పాలకవర్గంతో కలసి ప్రధానమంత్రి ఉజ్వల ఉచిత గ్యాస్ పంపిణీ హెచ్ పి గ్యాస్ శ్రీరామ ఏజెన్సీ ద్వారా గ్యాస్ కనెక్షన్ ,(బుడ్డి స్టవ్ రెగ్యులేటర్ )నీ ఉచితంగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో నర్మాల సర్పంచ్ రాజు బోయిన అర్చన కోలమద్ది సర్పంచ్ ఏడబోయిన దిలీప్ కుమార్ నర్మల ఉప సర్పంచ్ సుదర్శన్ బిజెపి ప్రధాన కార్యదర్శి మలేష్ యాదవ్ మాట్లాడుతూ కట్టెల పొయ్యిలతో కళ్ళలో నుండి నీరు కారడంతో అనేక అనారోగ్యం సమస్యలు వచ్చేవి దీనిని దృష్టిలో పెట్టుకొని ఆడ తల్లులపై దయవుంచి ప్రధానమంత్రి ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్ ఇస్తున్నటువంటి నరేంద్ర మోడీకి గ్రామ మహిళల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో గల ఆడతల్లిన కళ్ళలో వెలుగులు నింపడానికి మరియు ఆరోగ్యాన్ని కాపాడడానికి శివరాత్రి 2.0 కానుకగా 25లక్షల మహిళలకు ఉచిత ఉజ్వల గ్యాస్ కనెక్షన్ ఇవ్వడానికి శ్రీకారం చుట్టారు కావున అర్హులైన వారందరూ సకాలంలో సంబంధిత ధ్రువపత్రాలను శ్రీరామ హెచ్ పి గ్యాస్ ఏజెన్సీ వారికి అందించి బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ఇస్తున్నటువంటి ఉచిత ఉజ్వల గ్యాస్ కనెక్షన్ పొందవలసిందిగా కోరుతూ ప్రతి గ్యాస్ బుడ్డి పై 300 రూపాయల సబ్సిడీనీ



ఇవ్వడంతో పాటు సంవత్సరానికి 12 గ్యాస్ సిలిండర్లను అందిస్తున్న భారతదేశ బిజెపి ప్రధాని శ్రీ నరేంద్ర మోడీకి భారతీయ జనతా పార్టీ నర్మల కోలమద్ది గ్రామ శాఖ తరఫున గ్రామ ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీరామ హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం లబ్ధిదారులు వార్డు సభ్యులు బిజెపి బూత్ అధ్యక్షులు ఎల్లం నాయకులు రాజు దేవా గౌడ్ చాత్ర బోయినరాజు రాజేష్ చారి రాకేష్ రాజేష్ శ్రీనివాస్ నాయిని దేవరాజ్ చిన్నపిడుగు స్వామి అల్లేని ఆంజనేయులు చాత్రబోయిన స్వామి అగ్గితి దేవేందర్ రంజిత్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాలి






- గొడవలు, అల్లర్లు సృష్టించే వారిపై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా
- అనుమతిపత్రాలు ఉన్నవారికే ప్రవేశం కల్పించాలి
- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 12 ఫిబ్రవరి

మెదక్ మున్సిపాలిటీ కౌంటింగ్ ప్రక్రియ శుక్రవారం జరగనున్న నేపథ్యంలో వేస్లీ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బ్రీఫింగ్ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కౌంటింగ్ సెంటర్‌లో చేపట్టిన భద్రతా ఏర్పాట్లను సమీక్షించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. కౌంటింగ్ సెంటర్‌లోకి ప్రవేశించే ప్రతి వ్యక్తిని కచ్చితంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. చెల్లుబాటు అయ్యే అనుమతిపత్రాలు ఉన్నవారికే ప్రవేశం కల్పించాలని, ఇతరులను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని స్పష్టం చేశారు. మహిళా అభ్యర్థులను మహిళా సిబ్బందిచే మాత్రమే తనిఖీ చేయాలని ప్రత్యేకంగా సూచించారు.మొబైల్ ఫోన్లు, ఇతర పరికరాలను కౌంటింగ్ సెంటం ్లోకి అనుమతించబోమని తెలిపారు. భద్రతా పరంగా విధించిన నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. విధుల్లో నిపక్షపాతం గా, నిబద్ధతతో వ్యవహరించాలని, ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని హెచ్చరించారు.అభ్యర్థులు మరియు వారి ఏజెంట్లు పోలీసులచే కేటాయించిన ప్రదేశాల్లో మాత్రమే వాహనాలు పార్క్ చేయాలని సూచించారు. భద్రతా సిబ్బంది సూచనలు తప్పనిసరిగా పాటిస్తూ కౌంటింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ గారు స్పష్టం చేశారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 163 అమలులో ఉంటుందని, నాలుగురికి మించి గుంపుగా చేరడం నిషేధమని తెలిపారు. ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలు, బైక్ ర్యాలీలు, డీజేలు, టపాకాయలు కాల్చడం, ఊరేగింపులు నిర్వహించేందుకు ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు.గొడవలు, అల్లర్లు సృష్టించే వారిపై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే వారి పై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలందరూ శాంతి, సామరస్య వాతావరణాన్ని కాపాడుతూ ఎన్నికల ఫలితాలను పరస్పర గౌరవంతో స్వీకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## మదర్సా 10 సంవత్సరాల చరిత్రలో ప్రధమ మహోన్నత బహిరంగ సభను విజయవంతం చేయాలి

- ఖురాన్ హిఫ్జ్ పూర్తి మరియు బుఖారి షరీఫ్ ముగింపు మహోత్సవం
- సమాజ సంస్కరణ మరియు రంజాన్ మాస స్వాగతం

కోదాడ: ఫిబ్రవరి 12(తెలంగాణ పత్రిక)

మదర్సా దారుజ్జిక్ర్ గుడిబండ వారి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 14వ తారీకు గుడిబండ గ్రామంలో ఉన్న మదర్స 10సంవత్సరాల చరిత్రలో ప్రధమ మహోన్నత బహిరంగ సభను జనాబ్ మహమ్మద్ జాన్ షరీఫ్ సాహెబ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు సభను కోదాడ ప్రాంత ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా గుడిబండ లో జరిగే బహిరంగ సభ మహోత్సవం కరపత్రాన్ని మదర్స దారుజ్జిక్ర్ ఆవరణలో ఆవిష్కరించారు. అనంతరం ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ. గుడిబండ గ్రామములో మహమ్మద్ జాన్ షరీఫ్ సాహెబ్ మరియు మరింత మరిహూమ్ మహమ్మద్ ఉస్మాన్ సహాబ్ ఇద్దరు కలిసి విద్యా వ్యాప్తి కోసం మదర్సా దారుజ్జిక్ర్ ను స్థాపించినట్లు తెలిపారు. ఈ మదర్సా పాఠశాలలో వందమంది బాల బాలికల కు ఆశ్రయం కల్పించి వారికి ఉచిత విద్య ఉచిత వసతి ఎన్నో వసతులు దాతల సహకారంతో కల్పించి విద్యను నేర్పించినట్లు గుర్తు చేశారు మదర్సా స్థాపించిన పది సంవత్సరాలలో 51 మంది విద్యార్థులు విద్యను పూర్తిచేసిన విద్యార్థులకు సన్మానం ధ్రువపత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు హజ్రత్ మౌలానా, మహమ్మద్



అబ్దుల్ ఖాదర్ సాహెబ్ అధ్యక్షతన జరిగే ప్రధమ మహోన్నత బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా హజ్రత్ మౌలానా సయ్యద్ సానుద్దీన్ సాహెబ్ ఖాస్మ సాహెబ్ కర్ణాటక రాష్ట్ర మత పెద్దలు మౌలానా పీఎం ముజమ్మిల్ అహ్మద్ సాహెబ్ పాల్గొంటారని ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మహమ్మద్ అలీ షరీఫ్ మౌలానా రఫీన్ మౌలానా జాన్ షరీఫ్ ఎండి మహబూబ్ అలీ, ఎండి ఎగ్బాల్, ఎండి రహూఫ్ ఎండి బహుదీక్ ఎండి రహిమతుల్లా ఎండి హసన్ అలీ,గౌస్ బాబా ఖాజా మేస్త్రి, ఎండి మహనీఫ్ మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## దేశ సంపద ను పెట్టుబడిదారులకు దోషి పెడుతున్న మోడీ ప్రభుత్వం జూలకంటి

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 12:(తెలంగాణ పత్రిక):-

కేంద్రంలోనున్న మోడీ ప్రభుత్వం దేశ సంపదను పెట్టుబడిదారులైన ప్రధాని ఆధాని, అంబానీలకు అప్పజెప్పలు ఉన్నట్లు సిఐటియు జాతీయ నాయకులు రంగారెడ్డి అన్నారు. గురువారం నాడు సార్వత్రిక సమ్మెలో భాగంగా స్థానిక రైల్వే ఎల్ఐసి బ్యాంక్, సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. దీని మూలంగా లావాదేవీలు పూర్తిగా స్తంభించిపోయాయి. ఈ సందర్భంగా రైల్వే ఎల్ఐసి సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికుల ఉద్దేశించి అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న 8గంటల పని విధానాన్ని రద్దుచేసి 12:00 పని చేసే విధానాలకు మోడీ ప్రభుత్వం చట్టాల అమలు చేస్తుందని ఇది పూర్తిగా కార్మిక వ్యతిరేక విధానమని దీన్ని వెనక్కి కొట్టాలని ఆయన కోరారు. అదే విధంగా కార్మికులను తొలగించే హక్కును కూడా యజమాన్యాలకి కట్టబెట్టారని ఇది దుర్మార్గమైన చర్యని దీన్ని వెనక్కి కొట్టాలని అధి కేవలం పోరాటాల వల్లే సాధ్యమవుతుందని ఆయన పిలుపునిచ్చారు. రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడు తూ నల్ల చట్టాలను పెట్టుబడిదారులకు అనుకూలంగా తయారు చేస్తున్నారని వారన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో



రాంజీ పేరుతో కొత్త చట్టాన్ని తీసుకొస్తున్నారని ఇది సహించారానిది అని అన్నారు. సంపదకు మూలమైన 80% గా ఉన్న కార్మికులు రైతుల పుట్టగొట్టే వి దానాలను ఆలంపిస్తున్నారని అన్నారు.పై కార్యక్రమాలు సిఐటియు నాయకులు గౌతమ్ రెడ్డి రామ్మూర్తి లక్ష్మీనారాయణ రైతు సంగం నాయకులు వెంకటేశ్వర్లు మంగారెడ్డి, రైల్వే హమాలి సంఘం నాయకులు రెడ్యానాయక్, బధ్య నాయక్, ఎల్ఐసి నాయకులు బాలస్వామి, రవీందర్లు, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తల పై జరిగిన దాడి ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు

- కాంగ్రెస్ కార్యకర్తల దాడిలో జమీర్ కు తీవ్ర గాయాలు
- మెరుగైన వైద్య సేవల కోసం నల్లగొండకు తరలింపు
- ఐకాన్ ఆస్పత్రిలో జమీర్ ను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 12:(తెలంగాణ పత్రిక):-

నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడలో పట్టణంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఓటమి భయంతో కాంగ్రెస్ నేతలు బరితెగించారు గూండాగిరికి పాల్పడ్డారు. మిర్యాలగూడ పట్టణంలో 29వ వార్డు బంగారుగడ్డ లోని మ్యాడిసన్ హై స్కూల్ వద్ద ఉన్న పోలింగ్ బూత్ వద్ద జమీర్ అనే బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ గూండాలు దాడికి పాల్పడ్డారు. 29వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి జావిద్, ఆయన అనుచరులు జరిపిన దాడిలో తీవ్రంగా గాయపడిన జమీర్ ను స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్య సేవల కోసం నల్లగొండలోని ఐకాన్ ఆస్పత్రికి తరలించారు. ఐకాన్ ఆస్పత్రిలో వైద్య సేవలను పొందుతున్న జమీర్ ను మాజీ మంత్రివర్యులు గుంతకండ్ల జగదీష్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటి రెడ్డి, మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు, జూలకంటి రంగారెడ్డి, కంచర్ల భూపాల్ రెడ్డి, తిప్పన విజయసింహా రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్దార్థ పరామర్శించారు. మెరుగైన వైద్య సేవలను



అందించాలని వైద్యులను సూచించారు. ఈ సందర్భంగా జగదీష్‌రెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ కార్యకర్త పై జరిగిన దాడి ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదని అన్నారు. రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేక కాంగ్రెస్ నేతలు అరాచకాలకు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి దాడులను ఉపేక్షించబోమని హెచ్చరించారు.

## లేబర్ కోడ్స్ జాతీయ విత్తన మరియు విద్యుత్ సవరణ బిల్లులు రద్దు చేయాలని

మాడ్గులపల్లి/నల్గొండ/ఫిబ్రవరి 12:(తెలంగాణ పత్రిక):-

మాడుగుల పల్లి మండల కేంద్రంలో సిఐటియు ఐ ఎన్ టి సి టీఆర్ఎస్వీ డివైఎఫ్ఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె నిర్వహించడం జరిగింది. గత 11సంవత్సరాలుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాస్తూ కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన లేబర్ కోడ్స్ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే చేతులు విద్యుత్ సవరణ బిల్లులు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. గతంలో 29 కార్మిక చట్టాల స్థానంలో ప్రస్తుతం మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోట్లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను హరించిందని విమర్శించడం జరిగింది. కనీస వేతన చట్టాన్ని కఠినంగా అమలు చేసి నెలకు 26,000 కనీస వేతన ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. వామపక్షాల పోరాటాల ఫలితంగా 2005లో వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వల్ల గ్రామీణ పేదలు వ్యవసాయ కార్మికులు జీవనంలో మార్పులు వచ్చాయని గుర్తు చేశారు. కార్పొరేటర్ షక్తులకు అనుకూలంగా జాతీయ విత్తనా బిల్లును తీసుకువచ్చి వ్యక్తుల రంగాన్ని బహుళ జాతి కంపెనీలకు అప్పగించే ప్రయత్నం జరుగుతుందని వాపోయారు. విద్యుత్ సవరణ చట్టం ద్వారా స్మార్ట్ మీటర్లు అమలు చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందని విమర్శించడం జరిగింది. ప్రభుత్వ రంగ సంస్థల్లో 100%




విదేశీ పెట్టి అనుమతించడం బ్యాంకింగ్ మరియు ఇన్సూరెన్స్ రంగాలను బాలుజాతి కంపెనీలకు అప్పగించడం అన్యాయం అని తెలిపారు. ప్రజల హక్కుల కోసం వారి పరిరక్షణ కోసం సిఐటియు ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు విశాఖ కంపెనీ అధ్యక్షులు బొంగర్ల ఎల్లయ్య మరియు సయ్యద్ డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లెంల శ్రీకర్ శ్రీధర్ సోమయ్య గ్రామపంచాయతీ వర్కర్స్ మండల అధ్యక్షులు నరసింహ మండల కార్యదర్శి మరియు ఆశ వర్కర్లు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

## బూడిదంపాడు వివాహ వేడుకల్లో పాల్గొన్న మాల మహానాడు జిల్లా నాయకులు

ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక)

ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం బూడిదంపాడు గ్రామంలో భారతి రియల్ ఎస్టేట్ అధినేత గుడిబండ్ల దీపక్ బావమరిది అమర్లపూడి వేణు వివాహ వేడుకలో పాల్గొన్న ఖమ్మం జిల్లా మాల మహానాడు నాయకులు తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి ముడుసు జాకబ్ ప్రతాప్, జిల్లా అధ్యక్షులు కొర్లపాటి చిరంజీవి, కామా ప్రభాకర్, కరాటే వేణు, దాసరి శ్రీను, దామల్ల సత్యం, కొట్టే నరేందర్, జమ్మి వీరబాబు, చింతపల్లి వెంకటేశ్వర్లు, బిందె రమేష్ తదితరులు వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.




## మునిసిపల్ ఎన్నికల ఫలితాలకు సిద్ధంగా విజయ్ మేరి పాఠశాలలో ఏర్పాట్లు చేసిన బోధన్ సబ్ కలెక్టర్



తెలంగాణ పత్రిక బోధన్ మండలం. ఫిబ్రవరి 12..

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని విజయ మేరీ పాఠశాలలో ఎన్నికలకు పకడ్బందీ సిబ్బందిని ఏర్పాట్లు చేసినట్లు బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ తెలిపారు. బ్యాలెట్ పేపర్లను రూమ్‌లో భద్రపరిచి తగిన పోలీస్ సిబ్బందిని ఏర్పాటు ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జరగబోయే మున్సిపల్ ఎన్నికలకు ఫర్నెట్లను ఏర్పాటు అలాగే ఓటర్లకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు ఈరోజు ఉదయం నుండి అధికారులు ఎవరి రూములలో వారు ఏర్పాట్లను చేసుకుంటున్నారు రేపు ఉదయం ఎన్నికల గెలుపోటములు తెలుస్తున్న సందర్భంగా పోలీస్ సిబ్బందిని ఎక్కువ మొత్తంలో ముందుగా ఏర్పాటు చేసుకున్నారు అలాగే కొంతమంది ఉద్యోగస్తులకు మరియు పాసులు కేటాయించడం ఏర్పాట్లకు ముఖ్య అతిథిగా బోధన్ సబ్ కలెక్టర్ తాసిల్దార్ విట్టల్ బోధన్. ఏసీపీ శ్రీనివాస్. టౌన్ ఎస్ హెచ్ ఓ వెంకట నారాయణ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## శివ స్వాములు శావా ఊరేగింపు



భిక్కనూరు ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు పట్టణ కేంద్రంలో గల శ్రీ సిద్ధరామేశ్వర స్వామి ఆలయం నుండి శివ స్వాముల ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం శావా ఊరేగింపు మొదలుకొని గ్రామంలోని పలు వీధుల గుండా శివ స్వాముల భక్తి గీతాలు ఆలపిస్తూ స్వామి వేషాధరంలో నృత్యాలు చేస్తూ అంగరంగ వైభవంగా శావా ఊరేగింపును భక్తులు గ్రామ ప్రజలు కనులారా తిలకించారు, ఈ క్రమంలో సదాశివ్ మహంత్ శివమాల స్వాములు అందే దయాకర్ రెడ్డి,శివుని వేషా ధారణలో గజవాడ శ్రీనివాస్,శివ స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వార్షికోత్సవ వేడుకలు.





తెలంగాణ పత్రిక బోధన్ మండలం .ఫిబ్రవరి 12..

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని మినార్ పల్లి ఎక్స్ రోడ్ వద్ద కమ్మ సంఘం భవనంలో కాకతీయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేద సరస్వతి మూడవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ అధ్యక్షుడు శ్రీమన్నారాయణ, గౌరవ అధ్యక్షుడు సుబ్బారావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. డాక్టర్ సునీల్ కుమార్ చౌదరి, కమ్మ సంఘం ఉపాధ్యక్షులు ఈడుగంటి రంగారావు, ట్రస్ట్ వైస్ చైర్మన్, హరినాథ్ బాబు, విద్యాసాగర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. వేడుకల సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ వేద సంస్కృతిని పరిరక్షించడం ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కార్యక్రమం భక్తులతో నిండిపోయి ఘన వైభవంగా సాగింది.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక
నిజం మా నిజాన్



## 44వ జాతీయ రహదారి పై రాంగ్ రూట్‌లో వెళ్తూ ప్రమాదం ద్విచక్ర వాహనదారుడు మృతి



వెల్దుర్తి మండల ప్రతినిధి,ఫిబ్రవరి 12 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా మాసాయిపేట మండల పరిధిలోని 44 జాతీయ రహదారిపై రాంగ్ రూట్‌లో వెళ్తున్న ఓ ద్విచక్ర వాహనం టెంపోను ఢీకొన్న ఘటనలో వాహనదారుడు అక్కడికక్కడే మృతి చెందిన విషాద సంఘటన చోటు చేసుకుంది. ప్రాథమిక సమాచారం ప్రకారం, ద్విచక్ర వాహనదారుడు రాంగ్ సైడ్‌లో ప్రయాణిస్తూ ఎదురుగా వస్తున్న టెంపోను ఢీకొన్నాడు. ఢీకొన్న ప్రభావంతో తీవ్ర గాయాలపాలై ఘటనాస్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన మసాయిపేట్ సమీపంలోని ఎన్‌హెచ్-44 పై చోటుచేసుకుంది. తూప్రాన్ నుండి మెదక్ వైపు ప్రయాణిస్తున్న జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ ప్రమాదాన్ని గమనించి వెంటనే అక్కడికి చేరుకున్నారు. ప్రమాదం కారణంగా జాతీయ రహదారి పై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. అదనపు ఎస్పీ స్వయంగా సహాయక చర్యలను పర్యవేక్షించి, మృతదేహాన్ని అక్కడి నుంచి తరలించేలా ఏర్పాట్లు చేశారు. అనంతరం ట్రాఫిక్‌ను క్లియర్ చేసి వాహన రాకపోకలను పునరుద్ధరించారు.

## గ్రామీణ క్రీడలు మానసిక పునరుత్తేజానికి మూలం

- కీసర సంతోష్ రెడ్డి



మోతె , ఫిబ్రవరి 12 తెలంగాణ పత్రిక

గురువారం మండలం పరిధిలోని మామిళ్ళ గూడెం గ్రామంలో జిల్లా స్థాయి కబడ్డీ క్రీడ పోటీలను ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల మానసిక పునరుత్తేజానికి ఉపయోగ పడతాయని అన్నారు ఆట లు ఆడిన క్రీడాకారులు వ్యక్తిగత దూషణలు కానీ వైరానికి పగలు ప్రతికారాలు కానీ ఉండ వద్దని గెలుపు వాటములు సామానంగా స్వీకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో మామిళ్ళ గూడెం, విభాళ్ళ పురం సర్పంచ్ లు కొరివి నాగమణి వీరస్వామి , గుండ్ల చంద్రకళ, ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి , మాజీ ఎంపిటిసి వెంకన్న , మాజి సర్పంచ్ జాని పాష , విద్యాసంస్థ ల అధినేత జాని భాయ్ , ముఖ్య నాయకులు కోరివి సైదులు , గంగరాజు , చిరంజీవి , గ్రామ వార్డు సభ్యులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు కార్గోలో మిగిలిన వస్తువులకు వేలం

- ఆర్టీసీ డి ఏం శ్రీనివాస్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12,,(తెలంగాణ పత్రిక)

వినియెగదారులు తీసుకెళ్ళని వస్తువులకు మంచిర్యాల కార్గో ఆవరణ లో నేడు వేలం నిర్వహించడం జరుగుతుందని మంచిర్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ టి.శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 3 గంటలకు వస్తువులను వేలం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు తమ పార్శిల్స్‌ను తీసుకోకపోవడం వల్ల వస్తువులు అలాగే మిగిలిపోయి ఉన్నాయన్నారు.అటువంటి వాటిని వేలం వేస్తున్నట్లు ఆయన తెలిపారు. మంచిర్యాలతో పాటు చుట్టు పక్కల ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు చెయ్యాలి...

- అదన పు కలెక్టర్ నగేష్..



పాపన్నపేట, ప్రతినిధి ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)

ఏడుపాయలు మహాశివరాత్రి సందర్భంగా మూడు రోజులపాటు జరిగే మహా జాతర పనులను గురువారం సాయంత్రం మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్. పరిశీలించారు. జాతర పరిసర ప్రాంతాలను వివిధ శాఖల అధికారుల తో కలిసి కాలి నడకన వెళ్లి పరిశీలించారు. పూర్తికాని పనులపై అధికారుల కు ఆరా తీశారు. శుక్రవారం సాయంత్రం లోగా వివిధ శాఖలకు చేపట్టే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. వీరి వెంట ఆలయ ఈవో వీరేశం. కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి.. ప్రశాంత్ రెడ్డి.. మండల అధ్యక్షుడు గోవిందు నాయక్. వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## రుద్రూర్ మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నాయకులు

కోటగిరి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 12.

కోటగిరి మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశం సందర్భంగా ఏఎంసీ చైర్మన్ మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ మాట్లాడుతూ బాన్స్ వాడ నియోజకవర్గంలో 10 సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం లో ఉన్నప్పుడు కాసుల బాలరాజ్ కాంగ్రెస్ జెండా పట్టుకుని పార్టీని నియోజక వర్గంలో నిలబెట్టిన మహా గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆయన సతీమణి మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసి వ్యక్తి పై ఎన్నికలో ప్రచారంలో చంద్రశేఖర్ ఆమెకు వ్యతిరేకంగా పనిచేయడం సిగ్గుచేటు అన్నారు. బాన్సువాడ లోని మునిసిపల్ ఎన్నికల్లో రుద్రూర్ మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీలో ఉంటూ బిఆర్ఎస్ నాయకులకు మద్దతుగా ప్రచారం చేయడం పై రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ సతీమణి కాసుల విజయ పై వ్యతిరేకంగా రుద్రూర్ మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ పనిచేయడం పై కాంగ్రెస్ నాయకులు అగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీలో ఉండి అధిష్టానం సూచన మేరకు బీఫారం ఇచ్చిన అభ్యర్థులకు గెలిపించాలన్నారు. బిఆర్ఎస్ నాయకులతో కుమ్మక్కై చైర్మన్ బరిలో ఉన్న కాసుల విజయకు ఓడించటానికి కంకణం కట్టుకున్న చంద్రశేఖర్ కు తగిన బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అభ్యర్థికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తూ డబ్బులు పంచటంపై కాంగ్రెస్ నాయకులకు పార్టీకి మోసం చేయడం సరికాదన్నారు. ఆయనను కాంగ్రెస్ పార్టీ నుంచి వేంటనే సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్ గైక్వాడ్ హనుమంతు



డిసిసి డెలిగేట్ మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షాహిద్ హుస్సేన్ మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వహీద్ హుస్సేన్ ఉపాధ్యక్షులు అఫ్జల్ ఖాదర్ వివిధ గ్రామాల సర్పంచులు బర్ల మధుకర్ పు ప్పల గంగారం గౌస్ కొర్ర రవి నాయక్ మైనార్టీ నాయకులు జుబేర్ తయ్యబ్ ఖాదర్ సూర్యకాంత్ అర్జున్ మండల కిసాన్ కేత్ అధ్యక్షులు ఆనంద్ గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతాం

- నీరటి మల్లేష్ ముదిరాజ్.

రాజేంద్రనగర్ ప్రతినిధి ఫిబ్రవరి 12 తెలంగాణ పత్రిక.

దేశవ్యాప్త సమ్మెలో భాగంగా శంషాబాద్ కేంద్రంలో కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు సిఐటియు ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు సమ్మె చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకుడు నీరటి మల్లేష్ పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికులందరూ సమ్మెలో పాల్గొని మోడీ చేసిన కార్మిక విధానాలను బయట పెట్టేందుకు అందరూ కేంద్ర ప్రభుత్వం పై పోరాటానికి సిద్ధమయ్యారు ఇప్పుడైనా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఆయన అన్నారు కార్మికులకు ఒరిగింది ఏమీ లేదు వాళ్ళ బ్రతుకులు నిర్వీర్యం చేయడం తప్ప ఇది గొప్ప పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉండేవే తప్ప ఈ ప్రభుత్వాన్ని నమ్ముకున్న పేద ప్రజలు కార్మికులు రోడ్డునపడి లబోదిబో మొత్తుకునే పరిస్థితి ఏర్పడుతుంది అందుకని ఈ నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఇందులో కనీస వేతనం అడిగే హక్కు పోతుంది ఈఎస్ఐ పిఎఫ్ సెలవు దినాలు పనిగంటలు యూనియన్ పెట్టుకునే హక్కు లాంటిది ఇవన్నీ ఈ కోడ్ ల ద్వారా పోతాయి అందుకని ఎవరిని నష్టం చేయకుండా ముందుగా ఉన్న లేబర్ చట్టాలను అలాగే ఉంచి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా



నాయకుడు విక్రమ్ కుమార్ మద్దతు తెలిపారు అలాగే ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కేవై ప్రణయ్ మద్దతునిచ్చారు ఎస్ఎఫ్ఐ మండల నాయకులు చందు మద్దతు నిచ్చారు సిఐటియు మండల నాయకుడు ఎం దర్శన్ సిఐటియు శ్రామిక మహిళ నాయకురాలు లత స్వప్న మధ్యాహ్న భోజనం కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గణేష్ అంగన్వాడి జిల్లా నాయకులు మండల నాయకులు మల్లేశ్వరి నళిని ప్రభావతి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు కొత్తపల్లి మల్లేష్ తదితరులు అంగన్వాడి టీచర్ ఆయాలు మధ్యాహ్న భోజనం కార్మికులు భవన నిర్మాణ కార్మికులు మున్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు పటిష్ఠ బందోబస్తు

- 163 దీఛీూా (సెక్షన్ 144) అమలు
- విజయోత్సవ ర్యాలీలు పూర్తిగా నిషేధం
- మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 12

మున్సిపాలిటీలకు సంబంధించిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ శుక్రవారం తూప్రాన్‌లోని నోబెల్ కాలేజ్ అఫ్ ఫార్మసీ కళాశాలలో నిర్వహించబడనున్న సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ శ్రీ మహేందర్ గారు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు సిబ్బందితో మూడంచెల భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. లెక్కింపు కేంద్రం పరిసర ప్రాంతాల్లో భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 163 (సెక్షన్ 144) ప్రకారం నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయని తెలిపారు.లెక్కింపు కేంద్రానికి హాజరయ్యే అభ్యర్థులు మరియు ఎన్నికల ఏజెంట్లు జిల్లా ఎన్నికల అధికారి జారీ చేసిన గుర్తింపు కార్డులు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. అగ్గిపెట్టెలు, లైటర్లు, ఇంక్ బాటిల్స్, పేలుడు పదార్థాలు లేదా భద్రతకు ముప్పు కలిగించే ఏవైనా వస్తువులు లెక్కింపు కేంద్రంలోకి తీసుకురావడం పూర్తిగా నిషేధమని పేర్కొన్నారు. తనిఖీలు నిర్వహించే భద్రతా సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఫలితాల అనంతరం ఎలాంటి విజయోత్సవ




ర్యాలీలు, ఊరేగింపులు, బైక్ ర్యాలీలు, డీజేలు, టపాకాయలు కాల్చడం వంటి కార్యక్రమాలకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని గెలిచిన మరియు ఓడిన అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపిస్తామని హెచ్చరించారు. లెక్కింపు కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు, క్యూఆర్‌టీల, స్ట్రైకింగ్ ఫోర్సులు సిద్ధంగా ఉంచినట్లు అదనపు ఎస్పీ తెలిపారు.ప్రజలు శాంతియుత వాతావరణాన్ని కాపాడుతూ పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ గారి వెంట డియస్పి రంగా నాయక్, సీఐ రంగా కృష్ణ, ఎసై గంగా రాజు, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## సైబరాబాద్ 24వ ఆవిర్భావ దినోత్సవం

- నార్సింగ్ ట్రాక్ పై హోరెత్తిన సైకిల్ ర్యాలీ

రాజేంద్రనగర్ పోతున్నది ఫిబ్రవరి 12 తెలంగాణ పత్రిక.

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ ఫౌండేషన్ డే వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా నార్సింగ్ సైకిల్ ట్రాక్ వద్ద నిర్వహించిన భారీ సైకిల్ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పర్యావరణ పరిరక్షణ, ఫిట్‌నెస్ మరియు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్య అతిథిగా సీపీ రమేష్ ఈ కార్యక్రమానికి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఆయన స్వయంగా సైకిల్ తొక్కుతూ పోలీసు సిబ్బందిని, విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబరాబాద్ శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు. ఉత్సాహంగా సాగిన ర్యాలీ సుమారు రెండు కిలోమీటర్ల మేర సాగిన ఈ ర్యాలీలో పోలీసు అధికారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న అధికారులు: డీసీపీ రితురాజ్, శేర్లింగంపల్లి డీసీపీ చింతమనేని శ్రీనివాస్, ట్రాఫిక్ మరియు నార్సింగ్ పోలీస్ సిబ్బంది. ప్రధాన నినాదం: “సైబరాబాద్ సురక్షితంగా, శాంతియుతంగా ఉండాలి” అంటూ పాల్గొన్న వారందరూ చేసిన నినాదాలు



మార్మోగాయి. విద్యార్థుల సందడి ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు కేవలం సైకిల్ తొక్కడమే కాకుండా, స్ఫూర్తిదాయకమైన పాటలు పాడుతూ, నినాదాలు చేస్తూ వాతావరణాన్ని ఉల్లాసంగా మార్చేశారు. ఫిట్‌నెస్ ప్రాముఖ్యతను చాటిచెబుతూ సాగిన ఈ ర్యాలీ స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది.

# రాష్ట్రంలో 44వేలకు పైగా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు

- అక్రిడిటేషన్ ప్రక్రియ మరింత పారదర్శకంగా అర్హులందరికీ న్యాయం
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

రాజేంద్రనగర్ ప్రతినిధి ఫిబ్రవరి 12 తెలంగాణ పత్రిక.

రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకూ అక్రిడిటేషన్ కార్డు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిగారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పనిచేస్తోందని పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ విధానం, అక్రిడిటేషన్ కమిటీ ఏర్పాటు తదితర అంశాలపై గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ శ్రీమతి సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి సిపిఆర్వో శ్రీ జి. మల్సూర్‌లతో మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. అక్రిడిటేషన్ కార్డుల జారీకి సంబంధించి ప్రభుత్వం ముందుగా జి.ఓ. 252 జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. అనంతరం జర్నలిస్టు సంఘాలతో సమావేశమై వారి సూచనలు, అభిప్రాయాలను సవివరంగా పరిగణనలోకి తీసుకొని అవసరమైన సవరణలు చేసి జి.ఓ. 103ను జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ సవరణల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా మరియు డిజిటల్ మీడియా విభాగాల్లో మొత్తం 44,706 అక్రిడిటేషన్ కార్డులు పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు. గతంలో సుమారు 23 వేల మందికి మాత్రమే అక్రిడిటేషన్ కార్డులు ఉండగా, తాజా నిర్ణయంతో దాదాపు 21 వేలకు పైగా కార్డుల సంఖ్య పెరుగుతుందని మంత్రి వివరించారు. 2.50 లక్షల పైగా సర్క్యులేషన్ ఉన్న 8 పత్రికలకు 6,256 కార్డులు, 75 వేల నుండి 2.50 లక్షల వరకు సర్క్యులేషన్ ఉన్న24 పత్రికలకు 17,784 కార్డులు , 25001 నుంచి 75 వేల వరకు సర్క్యులేషన్ ఉన్న 30



పత్రికలకు 3,390, అదేవిధంగా 15001 నుంచి 25000 వరకు సర్క్యులేషన్ ఉన్న 169 చిన్న పత్రికలకు 11,661 , 15వేలలోపు సర్క్యులేషన్ ఉన్న 113 చిన్న పత్రికలకు 226, పీరియాడికల్స్‌కు 624, 20 న్యూస్ ఏజన్సీలకు 68 అక్రిడిటేషన్‌లు పొందుతాయని తెలిపారు. అలాగే 21 శాటిలైట్ ఛానళ్లకు 4,431 కార్డులు, 8 జాతీయ ఛానల్స్‌కు 32, వంద లోకల్ కేబుల్ ఛానళ్లకు 200 ,డిజిటల్ మీడియా విభాగానికి 10 కార్డులు మొత్తంగా 44,706 కార్డులు కేటాయించినట్లు తెలిపారు. ఇందులో రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో 16,056, నియోజకవర్గ మరియు మండల స్థాయిలో 28,650 మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, అవసరాన్ని బట్టి మరోసారి సమావేశమై తదుపరి చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా ఉన్న మీడియా ప్రతినిధుల గౌరవం, భద్రత, సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

# మున్సిపల్ కౌంటింగ్ కు అన్ని ఏర్పాటు పూర్తి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 12 ఫిబ్రవరి

మున్సిపల్ ఎన్నికల్ కౌంటింగ్ కు అన్ని ఏర్పాటు పూర్తి అయ్యాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. తూప్రాన్, నర్సాపూర్, రామాయంపేట మున్సిపల్ ఎన్నికల స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను ఆర్డీవో ,మున్సిపల్ కమిషనర్ లతో కలసి పరిశీలించారు. కౌంటింగ్ సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం నియమాలను పాటించి మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ పక్రియ జరగాలన్నారు. కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ పూర్తి చేశామని,రేపు ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం అయితుందన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున శాంతి భద్రతకు భంగం కలుగకుండా చర్యకు చేపడుతున్నామన్నారు. కౌంటింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో



తూప్రాన్ ఆర్డీవో జయా చంద్రారెడ్డి, మెదక్ డైట్ కళాశాల ప్రిన్సిపల్ రాధకిషన్, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్‌లు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా కార్మిక హక్కుల్ని కాపాడుకుందాం : బత్తుల వెంకటేశ్వర్లు

బూర్గంపాడు, తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 12.

సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాలు పిలుపులో భాగంగా బూర్గంపాడు మండల కేంద్రంలో ర్యాలీ, నిరసన కార్యక్రమాన్ని తాసిల్దార్ ఆఫీస్ ముందు నిర్వహించడం జరిగింది. ఈ సమ్మె కార్యక్రమానికి సిఐటియు మండల కన్వీనర్ రామనాథం అధ్యక్షత వహించగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లును రద్దు చేయాలని మహాత్మా గాంధీ పేరుతో ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు రాష్ట్రాలకు ఇవ్వాలని 10 శాతమే రాష్ట్రం భరాంచాలని డిమాండ్ చేశారు. నూతన విద్యుత్తు బిల్లు, నూతన విత్తన చట్టం రద్దు చేయాలని కనీస వేతనం 26000 ఇవ్వాలని స్కిమ్ వర్కర్స్ నీ ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించాలని పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా సమ్మెకు కార్మికుల పిలుపులో భాగంగా బూర్గంపాడు తాసిల్దార్ మెద ప్రసాద్ కు వినతి పత్రం ఇచ్చి కార్మిక హక్కుల్ని కాపాడాలని ప్రభుత్వానికి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ గుంటక కృష్ణ రైతు సంఘం నాయకులు కందుకూరి నాగేశ్వరావు అంగన్వాడి మండల కార్యదర్శి అను సూర్య,



ఆశా వర్కర్ నాగమణి, బుచ్చమ్మ, భారతి ,విజయ, మధ్యాహ్నం భోజనం ఆకుల పద్మ, ధరా వత్ బుజ్జి, పుష్ప ,పంచాయతీ వర్కర్ వెంకన్న, భాస్కర్, అమాలి సాయి వెంకటేశ్వర్లు పాల్గొన్న సంఘాలు అంగన్వాడి ఆశా వర్కర్ పంచాయతీ కార్మికులు మధ్యాహ్నం భోజనం కార్మికులు ఆటో కార్మికులు హమాలీ కార్మికులు బిల్లింగ్ రంగం కార్మికులు పాల్గొన్నారు.

## తిరుమలకుంట పంచాయతీలో డ్రైనేజీ పూడికతీత పనులు ప్రారంభించారు.




అశ్వరావుపేట ఆర్ సి ఫిబ్రవరి 12, తెలంగాణ పత్రిక.

అశ్వరావుపేట మండలం,తిరుమలకుంట గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్యాన్ని మెరుగుపర్చే చర్యల్లో భాగంగా డైనేజీ పూడికతీత పనులు చేపట్టారు. గ్రామంలోని ప్రధాన కాలువలు, అంతర్గత వీధుల డ్రైనేజీలలో పేరుకుపోయిన మురుగు, మట్టిని తొలగిస్తూ పనులు కొనసాగుతున్నాయి. కాలువల్లో పూడిక పేరుకుపోవడం వల్ల వర్షాకాలంలో మురుగు నీరు నిల్వ ఉండి దుర్వాసనలు వ్యాపించడం, దోమలు పెరగడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని గ్రామ స్తులు తెలిపారు. ఈ నేపథ్యం లో పంచాయతీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని శుభ్రత పనులను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. పంచాయతీ సిబ్బంది, కార్మికులు యంత్రాల సహాయం తో పూడికను తొలగించి మురుగునీటి ప్రవాహం సజావుగా సాగేందుకు చర్యలు తీసుకుంటున్నారు. గ్రామంలో ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొల్పడమే లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. గ్రామస్థులు పంచాయతీ చేపట్టిన ఈ చర్యలను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా పారిశుధ్య పనులను నిరంతరం కొనసాగించాలని కోరుతున్నారు.

## పెద్దపల్లి మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా పై ఎగురవేస్తాం...

- పెద్దపల్లి, ఎమ్మెల్యే విజయ రమణారావు

పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 12( తెలంగాణ పత్రిక )



పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సరళి ని ఎమ్మెల్యే విజయ రమణా రావు ఈరోజు పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో పార్టీ అభ్యర్థులు, నాయకులతో కలిసి సమీక్షిం చారు. శుక్రవారం రోజున జరిగే కౌంటింగ్ సందర్భం గా తీసుకునే జాగ్రత్తల గురించి నాయకులు, కార్యకర్తలకు పలు కీలక, సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ మున్సిపల్ లోని 36 వార్డులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తుందని పేర్కొన్నారు. దాదాపు 20రోజులుగా పార్టీ విజయం కోసం అహర్నిశలు కష్టపడి కృషి చేసిన పార్టీ నాయకులకు, కార్యకర్తల కు, ఇన్చార్జులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీని ఆదరించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రానున్న రోజుల్లోనూ పెద్దపల్లి పట్టణ అభివృద్ధి ధ్యేయంగా పనిచేసి మరింతగా ప్రజల మన్నలను పొందుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు మరియు సర్పంచ్ లు,ఎన్నికల ఇంచార్జులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

- రవి చంద్ర




మోతె, ఫిబ్రవరి 12 తెలంగాణ పత్రిక

కార్మికుల హక్కులు కాల రాస్తే సహించేదిలేదని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిట్యాల రవి చంద్ర అన్నారు. మండల కేంద్రంలో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ ఎండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు నవిల నాగరాజు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో రవిచంద్ర సిఐటియు మండల కన్వీనర్ దోసపాటి శ్రీనులు మాట్లాడారు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని ఈ కోడుల వల్ల కార్మికులపై పనిభారం అధికమైతుందని కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కనీసం కార్మికులు ప్రమాదంలో చనిపోతే వారికి ఎటువంటి ప్రమాద బీమా సౌకర్యం కూడా లేదన్నారు కార్మికుడు ప్రమాదవశాత్తు చనిపోతే దహన సంస్కారాలకు 20 వేల రూపాయలు తక్షణ సహాయం కింద ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నవిలే నాగరాజు ఉపాధ్యక్షులు వట్టికూటి అవిలయ్య, గురిజాల స్త్రైలాబ్ మండల ప్రధాన కార్యదర్శి గజ్జి లింగయ్య, సలహాదారులు జలగం తిరుపతయ్య, వీరయ్య, వెంకన్న, నాగమణి , చాంది , ఎల్లమ్మ గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కడుపునొప్పితో విద్యార్థి మృతి.

రాజేంద్రనగర్ ప్రతినిధి ఫిబ్రవరి 12 తెలంగాణ పత్రిక.



కడుపునొప్పితో విద్యార్థి మృతి చెందిన సంఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ కె నరేందర్ రెడ్డి తెలియజేసిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని ముచింతల గ్రామానికి చెందిన మహమ్మద్ సన శంషాబాద్ లోని నారాయణ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యా నభ్యసిస్తున్నట్లు తెలిపారు. కళాశాల ముగించుకొని ఇంటికి వచ్చిన తర్వాత రాత్రి భోజనం చేసిన తర్వాత ఇంట్లో నిద్రిస్తుండగా రాత్రి ఒకటి గంటల సమయంలో సన కు తీవ్ర కడుపునొప్పి రావడంతో తల్లికి తెలియజేయజేసింది తన తల్లి నీరు తాగించి కొంతసేపు మాట్లాడుకుంటూ కూర్చున్నారు కడుపునొప్పి తగ్గిందని సనా తెలపడంతో వెళ్లి పడుకున్నారు. తిరిగి రెండున్నర గంటల సమయంలో సనకు తిరిగి కడుపునొప్పి రావడంతో కుటుంబీకులు శంషాబాద్ లోని లిమ్స్ ఆసుపత్రికి తీసుకువెళ్లగా అక్కడ వైద్యులు వెంటనే ఉస్మానియా ఆసుపత్రికి తీసుకు వెళ్లాలని తెలపగా ఉస్మానియాకు వెళ్లారు అక్కడ వైద్యులు పరీక్షించి సన మృతి చెందినట్లు నిర్ధారించి నట్లు తెలియజేశారు. ఈ విషయమై పోలీసులకు కుటుంబీకులు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## వనపర్తి జిల్లాస్థాయి సీఎం కప్పు కబడ్డీ పోటీల్లో శ్రీరంగాపూర్ మండలం ఘన విజయం



తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 12 ఫిబ్రవరి 2026

వనపర్తి జిల్లాస్థాయిలో సీఎం కప్ నిర్వహించినటువంటి కబడ్డీ పోటీల్లో శ్రీరంగాపూర్ మండలం జట్టు ఘన విజయం సాధిస్తూ ఫైనల్ మ్యాచ్లో అమరచింత పై 25-7 శ్రీరంగాపూర్ మండలం జట్టు ఘనవిజయ సాధించింది. జట్టులో ముఖ్యపాత్రగా పోషించినటువంటి కాల గోపీచంద్ జట్టు సభ్యులు కూడా సంతోషం వ్యక్తం చేశారు. ఒక ట్రోఫీని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల్ల చిన్నారెడ్డి చేతుల మీదుగా కప్పును తీసుకోవడం జరిగిందని తెలిపారు. శ్రీరంగాపూర్ మండలాన్ని ఇదేవిధంగా క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని యువతకు గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.